PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 161 | విజయవాడ, ఆదివారం 12 జనవరి 2025 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 12 January 2025 | Rs

మదురో ప్రమాణస్వీకారం

7

షమీకి చోటు

- 14 నెలలు తర్వాత రీ ఎంట్రీ
- ఇంగ్లండ్‌తో టి20 సిరీస్‌కు జట్టును ప్రకటించిన బిసిసిఐ

8

'మత్తు'లో మోడీ సర్కార్!

గుజరాత్‌లోని ముంద్రా పోర్టు అడ్డాగా డ్రగ్స్ రవాణా

2047కల్లా డ్రగ్స్ రహిత భారత్ : అమిత్ షా

న్యూఢిల్లీ : గత పదేళ్ళలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఏడు రెట్లు పెరిగిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్వయంగా వెల్లడించారు. అంతకు ముందు దశాబ్దంతో పోలిస్తే 2014 నుండి 2024 మధ్య కాలంలో డ్రగ్స్ రవాణా అధికంగా పెరిగిందన్నారు. 'మాదకద్రవ్యాల అక్రమ రవాణా, జాతీయ భద్రత' అనే అంశంపై న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, 2024వ సంవత్సరంలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి), వివిధ రాష్ట్రాల పోలీసులు కలిపి రూ.16,914 కోట్ల విలువ చేసే డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారని వెల్లడించారు. దేశ స్వాతంత్ర్యం తర్వాత ఇంత పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోవడం ఇప్పుడేనని మంత్రి పేర్కొన్నారు. అయితే డ్రగ్స్ సరఫరాను అడ్డుకోవడానికి బ్లాక్ వెబ్, క్రిప్టో కరెన్సీ, డ్రోన్లు పెద్ద ప్రతిబంధకాలుగా మారాయని అమిత్ షా చెప్పారు. కానీ గుజరాత్‌లోని ముంద్రా పోర్టు నుంచి వేలాది టన్నుల మేర డ్రగ్స్ ఇక్కడ నుంచి విదేశాలకు సరఫరా అవుతున్నా.. విదేశాల నుంచి దాదాపు అంతే మొత్తంలో నార్కోటిక్స్ మత్తు పదార్థాలు భారత్‌కు దిగుమతి అవుతున్నా.. కేంద్ర, రాష్ట్రాల్లోని డబుల్ ఇంజిన్ బిజెపి ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కించాయే మినహా పోర్టుపై చర్యలు తీసుకున్నది లేదు. దీనికి ప్రధాన కారణం.. ముంద్రా పోర్టు అనేది ప్రధాని మోడీ, అమిత్ షాకు అత్యంత సన్నిహితుడైన అదానీ గ్రూపు సంస్థల అధినేత గౌతమ్ అదానీకి చెందినది కావడమే. గతేడాది ఇదే పోర్టులో విదేశాల నుంచి వచ్చిన 3300 కిలోల నార్కోటిక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆ కేసు అంతటితోనే అటకెక్కించారు.

గుజరాత్‌లో తీరంలో గతేడాది ఫిబ్రవరిలో నేవి అధికారులు స్వాధీనం చేసుకున్న డ్రగ్స్..

24 లక్షల కిలోల డ్రగ్స్ స్వాధీనం

2004-2014 మధ్య కాలంలో కేవలం 3,63,000కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోగా ప్రస్తుత దశాబ్ద కాలంలో పరిస్థితులు అనూహ్యంగా మారిపోయాయన్నారు. ఏకంగా 24 లక్షల కిలోల మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నామని అమిత్ షా వెల్లడించారు. లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలు డ్రగ్స్ రవాణాపై కఠినమైన పోరాటం చేస్తున్నాయని, అందు వల్లే గతేడాది కాలంలో అన్ని రికార్డులను అధిగమించి డ్రగ్స్‌ను పట్టుకోగలిగామన్నారు. 2004-2014 దశాబ్దంలో రూ.8,150కోట్ల విలువైన డ్రగ్స్‌ను నిర్వీర్యం చేయగా, 2014-2024 మధ్య కాలంలో ఏకంగా రూ.56,851 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలు నిర్వీర్యం చేశాయన్నారు. ఇది, అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే 8రెట్లు ఎక్కువన్నారు. ఉత్తర మిగతా 7లో

ఉక్కులో విఆర్ఎస్

- యాజమాన్యం ప్రకటన
- కార్మికుల ఆగ్రహం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కుపై కుట్రలు కొనసాగుతూనే ఉన్నాయి. ఖాళీలను భర్తీ చేయకుండా ఉన్నవారిని కూడా ఇంటికి పంపించే కుట్రలకు స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం దిగింది. ప్లాంట్‌లో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ (విఆర్ఎస్) స్కీంను ప్రకటిస్తూ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. 1.1.2026 తర్వాత ఉద్యోగంలో ఉన్నవారికి ఇది వర్తించనున్నట్టు తెలిపింది. ఈలోగా రిటైర్ అయ్యేవారికి ఇది వర్తించదని, అర్హత కలిగిన ఉద్యోగుల నుంచి ఈ విఆర్ఎస్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు స్టీల్ మేనేజ్‌మెంట్ పేర్కొంది. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో మాత్రమే అంగీకరిస్తామని తెలిపింది. జనవరి 15 నుంచి 31వ తేదీ వరకు ఈ ప్రక్రియకు గడువు విధించింది.

ప్రైవేటీకరణలో భాగమే

ఉక్కు ప్రయివేటీకరణలో భాగంగానే విఆర్ఎస్ ప్రకటన చేశారని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. వలంటరీ రిటైర్మెంట్ స్కీమ్‌ను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. ఉద్యోగులు ఎవరూ విఆర్ఎస్ తీసుకోవద్దని విజ్ఞప్తి చేసింది. ఉక్కునగరంలోని స్టీల్ సిఐటియు కార్యాలయంలో సంఘం గౌరవ అధ్యక్షులు అయోధ్యరాం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ.. విఆర్ఎస్ పేరుతో ఉద్యోగులను బయటకు పంపించేందుకు కుట్ర జరుగుతోందన్నారు. జీతాలు చెల్లించేందుకే డబ్బులు లేవు అన్న ప్రభుత్వం విఆర్ఎస్‌కు డబ్బులు ఎక్కడి నుంచి తెస్తుందని, ఇది బూటకమని అంతా గ్రహించాలని అన్నారు. పార్లమెంటు సాక్షిగా ఉక్కు మంత్రి ఐదు వేల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని 2023లో ప్రకటించారని, ఆ తర్వాత కాలంలో సుమారు 2000 మంది కార్మికులు మిగతా 7లో

విజయవాడ - హైదరాబాద్ హైవేలో పంతంగి టోల్ ప్లాజా వద్ద బారులుతీరిన వాహనాలు

చలో సంక్రాంతి

- సొంతూళ్లకు జనం బారులు
- టోల్‌గేట్ల వద్ద రద్దీ
- బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిటకిట
- అవసరమైతే ప్రైవేటు స్కూళ్ల బస్సులు : సిఎం ఆదేశం

ప్రజాశక్తి - యంత్రాంగం

సంక్రాంతి పండగకు నగర ప్రజానీకం సొంతూళ్లకు కదులుతోంది. దీంతో నగరాలు, పట్టణాల్లోని రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్‌తో పాటు విజయవాడలోనూ ఇదే పరిస్థితి కనపడుతోంది. అదనంగా ప్రత్యేక రైళ్లు, బస్సులు పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం చెబుతున్నా అవి ఏమాత్రం చాలని పరిస్థితి నెలకొంది. దీంతో శనివారం మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయంపై స్పందించారు. ఆర్‌టిసి బస్సులు చాలకపోతే ఫిట్‌నెస్ బాగా ఉన్న ప్రైవేటు స్కూళ్లు, కళాశాలల బస్సులను కూడా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆర్‌టిసి ఎమ్‌డి కూడా డిపో మేనేజర్లకు ఈ మేరకు ఆదేశాలు జారీచేశారు. మరోవైపు శనివారం ఉదయం నుండే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై రద్దీ పెరగడం ప్రారంభమైంది. టోల్‌గేట్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ పరిస్థితులు ఏర్పడ్డాయి. రాత్రి వరకు కూడా ఇదే పరిస్థితి. ఎన్‌టిఆర్ జిల్లా కీసర, చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద తీవ్రమైన రద్దీ ఏర్పడింది. కీసర టోల్‌ప్లాజా సిబ్బంది మొత్తం 7 లైన్లు ఏర్పాటు చేశారు. ఫాస్ట్‌ట్రాక్‌లు సరిగా పనిచేయకపోవటంతో ఒక్కో వాహనం ముందుకు పోవడానికి 5 నుంచి 10 నిమిషాలు సమయం పడుతోంది. దీంతో కీసర టోల్‌ప్లాజా వద్ద వాహనాలు కిలోమీటరు మేర బారులు తీరాయి. నందిగామ వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వంతెన నిర్మాణం, అనుబంధ సర్వీస్ రోడ్డు నిర్మాణం కారణంగా రద్దీ పెరిగింది. తెలంగాణాలోని అబ్దుల్లాపూర్‌మెట్ ఒఆర్ఆర్ వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. ప్రత్యామ్నాయ మార్గాలను పోలీసులు సూచిస్తున్నారు.

జనాభానుబట్టి సచివాలయాలు

- వివిధ శాఖలకు సిబ్బంది సర్దుబాటు
- పి4పై త్వరలో కాన్సెప్ట్ పేపర్
- మీడియాతో చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయాలను జనాభా ప్రాతిపదికన నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా విలేకరులతో వివిధ అంశాలపై ఆయన మాట్లాడారు. సచివాలయాల పనితీరును మెరుగుపర్చడంతో పాటు, అందరికీ అందుబాటులో ఉంచాలన్న లక్ష్యంతో వాటిని జనాభా ప్రాతిపదికన నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ మార్పునకు అనుగుణంగా సిబ్బందిని కూడా సర్దుబాటు చేస్తామని, మిగులు సిబ్బందిని సంబంధిత శాఖలకు పంపుతామని చెప్పారు. దీనివల్ల సిబ్బంది సేవలను కూడా సమర్ధవంతంగా వినియోగించుకోవడం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజల సమాచారాన్ని రియల్‌టైం మానిటరింగ్, అనాలసిస్ చేయడం ద్వారా మెరుగైన పాలన అందియ్యవచ్చని అన్నారు. ప్రజల డేటా ద్వారా ప్రతి ఇంటినీ యూనిట్‌గా చేసి, అందరికీ నేరుగా సంక్షేమ కార్యక్రమాలు, జీవన ప్రమాణాలు పెంచే కార్యక్రమాలు చేపడతామన్నారు. పి-4 విధానంపై త్వరలో కాన్సెప్ట్ పేపర్ విడుదల చేస్తామని తెలిపారు. వెల్త్, హెల్త్, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ తమ లక్ష్యమని, దీనిలో భాగంగా గతంలో నిర్వహించిన హ్యాపీ సండే వంటి కార్యక్రమాలు మళ్లీ నిర్వహిస్తామన్నారు. ఈ నెలాఖరు నాటికి గుంతలు లేని రహదారుల పనులు పూర్తిచేసి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పిస్తామన్నారు. డ్రోన్, ఎఐ, ఐఒటి, సిసి కెమెరాలు, ఆధార్ వంటి వాటి ద్వారా ప్రభుత్వ సేవల్లో, ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల రాక ఉత్సాహానిస్తోందని, గ్రీన్ ఎనర్జీలో రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం గొప్ప ముందడుగు అని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంపై రాష్ట్రాన్ని మార్కెట్ చేసేందుకు దావోస్ పర్యటన ఉపయోగపడుతుందని వెల్లడించారు. కుప్పంలో ప్రతి ఇంటికి పిఎం సూర్యఘర్ కార్యక్రమం చేపట్టామని, రాష్ట్రమంతటా దీనిని విస్తరిస్తామని తెలిపారు. అనంతరం టిడిపి కార్యకర్తలు, ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచారు. అన్న క్యాంటీన్ నిర్వహణకు మొక్కపాటి శేషగిరిరావు, రాధాకృష్ణ రూ.1 లక్ష చొప్పున విరాళం అందించారు. స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి చంద్రబాబు నివాళులర్పించారు. అనంతరం అందుబాటులో ఉన్న పార్టీ నాయకులతో ప్రజలు ఇచ్చిన వినతిపత్రాలపై సమీక్ష నిర్వహించారు.

ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, రైతులకు రూ.6,700 కోట్ల బకాయిలు విడుదల

- ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

2

గ్రీన్‌కో ఉల్లంఘనలను కేబినెట్ దృష్టికి తీసుకెళ్తాం

- సమస్యలను పరిష్కరించి ప్రాజెక్టు ముందుకు వెళ్లేలా చర్యలు
- డిప్యూటీ సిఎం పవన్

లారీని ఢీకొట్టిన కారు

- ముగ్గురు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు

3

తిరుపతి ఘటనలో రూ.కోటి పరిహారం ఇవ్వాలి

- మోడీ సేవలో రాష్ట్ర ప్రభుత్వం : వి శ్రీనివాసరావు
- సిపిఎం రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- నెల్లూరు

తిరుపతి ఘటనలో మృతి చెందినవారి కుటుంబాలకు ప్రభుత్వం కోటి రూపాయలు పరిహారం అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. వచ్చే నెల 1, 2, 3 తేదీల్లో నెల్లూరులో జరగనున్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభ వాల్‌పోస్టర్‌ను నెల్లూరులోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో శనివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖలో ప్రధాని పర్యటనకు పోలీసు భద్రత కల్పించడంలో బిజిబిజీగా గడిపారన్నారు. తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చిన యాత్రికుల భద్రతను గాలికొదిలేసి విశాఖలో మోడీ స్వామికి సేవలు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం పరుగులు తీసిందన్నారు. తిరుపతిలో యాత్రికుల తొక్కిసలాట జరిగి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం, మరో 40 మంది అస్వస్థతకు గురవ్వడం ప్రభుత్వ అసమర్థత, చేతకానితనం వల్లనే జరిగిందన్నారు. ఒక రోజు ముందుగానే యాత్రికులందరినీ ఒకే చోటుకు చేర్చి, రాత్రి వరకూ నిలబెట్టి తొక్కిసలాటకు ప్రభుత్వం పరోక్షంగా కారణమైందని పేర్కొన్నారు. రోప్ పార్టీ లేదని, యాత్రికులను కట్టడి చేయడంలో పోలీసులు విఫలమయ్యారని, ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటూ గడిపేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో వారిని మభ్యపెట్టేందుకు ఒకరికొకరు క్షమించాలంటూ పోటీలుపడి ప్రాధేయపడుతున్నారన్నారు. క్షమాపణలు చెప్పినంత మాత్రాన మరణించిన వారి కుటుంబ సభ్యులను ఓదార్చగలరా? అని ప్రశ్నించారు. కేవలం పాతిక లక్షల రూపాయలు ఒక్కొక్క మృతుడి కుటుంబానికి అందజేస్తే సరిపోదన్నారు. కోటి రూపాయల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనల నివారించేందుకు టిటిడి బోర్డు చైర్మన్, సభ్యులు ఏమి చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. వేరే ప్రార్థనా మందిరాల వద్ద ఇటువంటి ఘటనలు చోటు చేసుకొని ఉంటే బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ వారు పెద్ద ఎత్తున ఆందోళనలు చేసేవారని, తిరుపతిలో జరిగిన ఘటనపై ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి, విశ్వహిందూ పరిషత్ వారు ఒక్కమాట కూడా మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. మృతి చెందిన వారు, గాయపడిన వారు హిందువులు కాదా? ఈ ప్రభుత్వాలకు ఏ మాత్రమూ బాధ్యత లేదా? అని ప్రశ్నించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా దర్శనానికి యాత్రికులు తిరుపతికి రావాలని పిలుపునిచ్చి వచ్చిన వారికి భద్రత కల్పించకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనని తెలిపారు. గతంలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్న సమయంలో ఆయా శాఖల మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వానికి మిగతా 7లో

మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వి.శ్రీనివాసరావు

'పోలవరం' పనుల పరిశీలన

- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటన
- ప్రాజెక్టు ప్రయోజనాలు, పనుల పురోగతిపై అధికారుల వివరణ

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి, పోలవరం

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను అధ్యయనం చేసేందుకు కేంద్ర జలశక్తి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ శనివారం ఈ ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించింది. ఉదయం 11 గంటలకు ప్రాజెక్టు ప్రాంతానికి చేరుకున్న కమిటీ సాయంత్రం 4.30 గంటలకు పనులపై పరిశీలన చేసింది. కేంద్ర జలశక్తి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రాజీవ్ ప్రతాప్ రూడీ నేతృత్వంలో ప్రాజెక్ట్ ప్రాంతానికి చేరుకున్న బృందానికి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ప్రాజెక్ట్ ఇంజనీర్లు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. బృందం... ప్రాజెక్ట్‌లోని స్పిల్‌వే ప్రాంతాన్ని, ఎగువ, దిగువ కాఫర్ డ్యాం, హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్, డయాఫ్రమ్ వాల్ పనులను పరిశీలించి జలవనరుల శాఖాధికారులు, ప్రాజెక్ట్ ఇంజనీర్లను వివరాలు అడిగి తెలుసుకుంది. ఆయా ప్రదేశాల్లో కాంట్రాక్టు ఏజెన్సీ, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ప్రాజెక్ట్ పనుల ప్రగతిపై ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనలను కమిటీ సభ్యులు పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రాజెక్ట్ పనుల వివరాలను జలవనరుల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ వివరిం చారు. పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌కు జీవ నాడిగా ఉందని, గతంలో తమ ప్రభుత్వ హయాంలో 72 శాతం పనులు పూర్తయ్యాయని మంత్రి రామానాయుడు కమిటీకి తెలిపారు. అంతకుముందు ప్రాజెక్ట్ సమావేశ హాల్లో కమిటీ సభ్యులతో కలిసి పోలవరం ప్రాజెక్ట్ పనుల పురోగతిపై కాంట్రాక్టు ఏజెన్సీ, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, అధికారులతో కమిటీ చైర్మన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ప్రయోజ నాలు, పనుల పురోగతిని జలవనరుల శాఖ అధికారు లు వివరించారు. ప్రాజెక్ట్ నిర్మాణ పనులపై కమిటీ చైర్మన్ లేవనెత్తిన పలు అంశాలను జలవనరుల శాఖాధికారులు నివృత్తి చేశారు. నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో చేపట్టిన గృహనిర్మాణలపై అధికారులను కమిటీ చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఈ కమిటీలో రాజ్యసభ, లోక్‌సభ సభ్యులు ఖీరు మహెూ, ధర్మశీల గుప్తా, రీ షేర్ సింగ్ ఘుబాయా, రోడ్మల్ నగర్, జోయంత బసుమతరీ, నారాయణ్ దాస్ అహిర్వార్, సంజ్ఞ జాతవ్, సాగర్ ఈశ్వర్ ఖండ్రే, విశాల్ (దాదా) ప్రకాష్బాపు పాటిల్, మోహితే-పాటిల్ ధైర్యషీల్ రాజ్‌సిన్హ్ సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ఎస్.రామ్ సుందర్‌రెడ్డి, చీఫ్ ఇంజనీర్లు నరసింహమూర్తి, బి.రాంబాబు, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ మెంబర్ సెక్రటరీ ఎం.రఘురాం, ఎపి జెన్‌కో ఎండి కెవిఎన్. చంద్రశేఖర్, కేంద్ర జలసంఘం మెంబర్ గోపాల్ సింగ్, మెగా ఇంజనీరింగ్ కంపెనీ ఎండి సిహెచ్‌వి. సుబ్బయ్య, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఎం.వెంకటేశ్వర రావు, ఆర్‌డిఒ ఎంవి.రమణ తదితరులు పాల్గొన్నారు.



ప్రాజెక్టు ప్రాజెక్టు ప్రాంతంలో పనులు పరిశీలిస్తున్న కేంద్ర జలశక్తి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ బృందం

కాగ్నిజెంట్‌లో పదవీ విరమణ వయసు పెంపు

బెంగళూరు : దిగ్గజ టెక్ కంపెనీ కాగ్నిజెంట్ తన ఉద్యోగుల పదవీ విరమణ వయసును 58 నుంచి 60కి పెంచాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉద్యోగులకు సమాచారం ఇచ్చింది. ఇది భారత్‌లోని అన్ని కాగ్నిజెంట్ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బందికి వర్తిస్తుందని వెల్లడించింది. అనుభవజ్ఞులైన నిపుణుల సేవలను సద్వినియోగం చేసుకొనేందుకు ఈ మార్పు చేపట్టినట్లు తెలుస్తోంది. దేశంలోని అనేక ఐటి కంపెనీలు ప్రస్తుతం తమ సంస్థలో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయసును 58 ఏళ్లుగా నిర్ణయించాయి. తాజాగా కాగ్నిజెంట్ ఈ వయసును 60కి పెంచడంతో మిగతా కంపెనీలు ఇదే బాటలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. తమ సంస్థకు భారత్‌లో 2.50 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారని కాగ్నిజెంట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) రవి కుమార్ పేర్కొన్నారు. ఇంతక్రితం పెద్ద నగరాల్లోనే తమ కార్యాలయాలు ఉండేవని.. ఇప్పుడు చిన్న నగరాలకూ విస్తరించామన్నారు.

పింఛన్లపై వేటు

ఆరు నెలల్లో 1.60 లక్షల కోత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక పింఛన్లపై ప్రభుత్వం వేటువేస్తోంది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సామాజిక పింఛన్లను పెంచిన సంగతి తెలిసిందే. అయితే, కుడి చేత్తో పెంచి ఎడమ చేత్తో ప్రభుత్వం కోత పెడుతోందన్న ఆరోపణలు వస్తున్నాయి. అనర్హుల ఏరివేత పేరిట ఈ ప్రక్రియ సాగుతోందన్నది ప్రధాన విమర్శ. తాజాగా 'న్యూస్ మినిట్' వెబ్‌సైట్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ఆరు నెలల కాలంలో 1.60 లక్షల పింఛన్లపై వేటు పడినట్లు ఒక కథనాన్ని ప్రచురించింది. దేశ వ్యాప్తంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును (పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ విధానం)ను అధ్యయనం చేసే 'లిబ్‌టెక్ ఇండియా' విడుదల చేసిన గణాంకాల ఆధారంగా ఈ నిర్ధారణకు వచ్చినట్లు ఆ సంస్థ పేర్కొంది. ఇంజినీర్లు, సామాజిక కార్యకర్తలు కలిసి పింఛన్ల డాటాను క్రమం తప్పకుండా ట్రాక్ చేయడం ద్వారా ఈ గణాంకాలను రూపొందించారని తెలిపింది. ఈ కథనం ప్రకారం 2024 జూన్ నెలలో రాష్ట్రంలో 65.5 లక్షల సామాజిక పింఛన్లు పంపిణీ అవుతుండగా, డిసెంబర్ నెలాఖరుకు ఆ సంఖ్య 63,92,702కు తగ్గింది. అంటే దాదాపుగా 1.60 లక్షల మేరకు పింఛన్లపై కోత పడింది. ఆరు నెలల కాలంలోనే ఈ స్థాయిలో కోత పెట్టడం అనూహ్యమన్న వ్యాఖ్యలు వినపడుతున్నాయి. అయితే, పింఛన్ల కోత ఒక క్రమ పద్ధతి ప్రకారం జరుగుతోందని, ప్రతి నెలా లబ్ధిదారుల సంఖ్యలో తగ్గుదల ఉంటోందని 'లిబ్‌టెక్ ఇండియా' పేర్కొంది. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పింఛన్లపై టిడిపి కూటమి నాయకులు మొదటి నుండి అనుమానాలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. దానిలో భాగంగానే డిసెంబరు 9, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకు ఒక సచివాలయాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఈ సర్వేలో 10,958 మంది పింఛన్‌దారులను పరిశీలిస్తే ఐదు శాతం మందిని అనర్హులుగా సర్వే టీమ్‌లు గుర్తించాయి. దీనినే పేర్కొంటూ రాష్ట్రం మొత్తం మీద 3.2లక్షల మంది అనర్హులు పింఛన్ పొందుతున్నారని ప్రభుత్వ వర్గాలు కొద్దిరోజుల క్రితం అంచనా వేశాయి. వీటి కారణంగా ప్రతి నెలా రూ.120 కోట్ల భారం ప్రభుత్వంపై పడుతున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో పింఛన్ల సంఖ్య తగ్గుతుండటం గమనార్హం.

పాఠశాల క్లస్టర్లలో మార్పులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాల కాంప్లెక్స్ (క్లస్టర్) విధానంలో రాష్ట్రప్రభుత్వం మార్పులు చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ శనివారం విడుదల చేశారు. ఇటీవల జిఓ 177ను రద్దు చేసిన నేపథ్యంలో పునర్ వ్యవస్థీకరణ పేరుతో మార్పులు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే కాంప్లెక్స్‌లో కూడా మార్పులు తీసుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 4,034 క్లస్టర్లు ఉంటాయని పేర్కొంది. వీటిల్లో 2,809 ఎ, 1,225 బి క్లస్టర్లు ఉంటాయని వివరించింది. ఉన్నత పాఠశాలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేస్తారు. వీటికి దగ్గరలో ఉన్న పాఠశాలలను అనుసంధానిస్తారు. ప్రతి క్లస్టర్‌లో 40-50 మంది ఉపాధ్యాయులు, 800-1000 వరకు విద్యార్థులు ఉంటారని తెలిపింది. గ్రామీణ ప్రాంతంలో 10-15 పాఠశాలలను 10-15 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేస్తారు. పట్టణ పరిధిలో 10-15 పాఠశాలలను 5-10 కిలోమీటర్ల పరిధికి ఒకటి ఏర్పాటు చేస్తారు. అన్ని ప్రభుత్వ, స్థానిక, రెసిడెన్షియల్ తదితర ప్రభుత్వ పరిధిలోకి వచ్చే పాఠశాలలను ఈ క్లస్టర్లకు అనుసంధానం చేస్తారు.

టిటిడి ఉద్యోగిని గాయపరిచిన చిరుత

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

తిరుపతి ఎస్‌వి జూ పార్క్ రోడ్డులో టిటిడి ఉద్యోగిని చిరుత గాయపరిచింది. ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. కార్మికుల కథనం మేరకు ... తిరుమల అశ్విని ఆస్పత్రిలో పనిచేస్తున్న డి. మునికుమార్ శనివారం మధ్యాహ్నం విధులు ముగించుకొని, ద్విచక్ర వాహనంలో అలిపిరి చెర్లోపల్లి బైపాస్ రోడ్‌లో వెళ్తున్నారు. తిరుపతి జూపార్క్‌లోని సైన్స్ సెంటర్ సమీపంలో ఆయనపై చిరుత దాడి చేసింది. సమీపంలోని వ్యక్తులు గట్టిగా కేకలు వేయడంతో చిరుత అక్కడి నుంచి పారిపోయింది. గాయపడిన మునికుమార్‌ను స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. రెండు రోజుల క్రితం, తిరుపతి తొక్కిసలాటలో గాయపడిన బాధితులను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పరామర్శించిన రోజు ఉదయం ఆ ప్రాంతానికి కేవలం వంద మీటర్ల దూరంలో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల సమీపంలోని క్వార్టర్స్‌లో నివసిస్తున్న సిబ్బంది ఇంటి ముందు ఉన్న కుక్కపిల్లను చిరుత దాడి చేసి నోట కరుచుకుని వెళ్లిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అటవీ శాఖ అధికారులు స్పందించి, చిరుతను బంధించి తమను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

నాంపల్లి కోర్టులో అల్లు అర్జున్‌కు ఊరట

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణాలోని నాంపల్లి కోర్టులో సినీ నటుడు అల్లు అర్జున్‌కు ఊరట లభించింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో బెయిల్‌పై ఉన్న అల్లు అర్జున్‌ను నాంపల్లి కోర్టు ప్రతి ఆదివారమూ చిక్కడపల్లి పోలీసుల ఎదుట హాజరుకావాలని ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా ప్రతి ఆదివారమూ స్టేషన్‌కు హాజరు కావడంపై అల్లు అర్జున్ మినహాయింపు కోరారు. ఈ మేరకు ఈ నిబంధనను కోర్టు మినహాయించింది. అలాగే, విదేశాలకు వెళ్లేందుకు కూడా అల్లు అర్జున్‌కి కోర్టు అనుమతినిచ్చింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

గ్రీన్‌కో ఉల్లంఘనలను కేబినెట్ దృష్టికి తీసుకెళ్తాం

- సమస్యలను పరిష్కరించి ప్రాజెక్టు ముందుకు వెళ్లేలా చర్యలు
- డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

టర్బైన్స్‌ను పరిశీలిస్తున్న పవన్ కల్యాణ్, నంద్యాల, కర్నూలు జిల్లా కలెక్టర్లు జి.రాజకుమారి, పి.రంజిత్‌బాషా తదితరులు

గ్రీన్‌కో ఉల్లంఘనలను కేబినెట్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని, సమస్యలను పరిష్కరించి ప్రాజెక్టు ముందుకు వెళ్లేలా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. శనివారం ఆయన కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలోని గ్రీన్‌కో ప్రాజెక్టును సందర్శించారు. తొలుత విమానంలో ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకుని హెలికాప్టర్ ద్వారా సోలార్, జల విద్యుత్ ప్రాజెక్టులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా గ్రీన్‌కో కార్యాలయం వద్దకు చేరుకుని ప్రాజెక్టు నమూనాను తిలకించారు. ప్రాజెక్టు గురించి సిబ్బంది, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. రాష్ట్రంలో గ్రీన్‌కో ఇప్పటికే రూ.30 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిందని, మరో రూ.20 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుందని తెలిపారు. ఇప్పటి వరకు 12 వేల మందికి ఉపాధి కల్పించారని చెప్పారు. గ్రీన్‌కో ప్రాజెక్టులో అటవీ శాఖ నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపణ రావడంతో పరిశీలించేందుకు వచ్చానన్నారు. పిన్నాపురం ప్లాంటుకు సంబంధించి 2800 ఎకరాల్లో ప్రాజెక్టు ఉందని, 1700 ఎకరాలను కంపెనీ కొన్నందని, 912 ఎకరాల అటవీ భూమిని కేంద్ర ప్రభుత్వ అనుమతితో తీసుకుందని, 112 ఎకరాలకు సంబంధించి రెవెన్యూ, అటవీ శాఖల మధ్య వివాదం ఉందని వివరించారు. ఆ వివాదాలను పరిష్కరించాలని ఉన్నతాధికారులకు చెప్పామన్నారు. భవిష్యత్‌లో గ్రీన్‌కో ప్రాజెక్టు గొప్ప సందర్శన ప్రదేశంగా, ఎడ్యుకేషన్ టూర్ ప్రాంతంగా తయారవుతుందని తెలిపారు. రాష్ట్ర విద్యుత్ అవసరాల్లో మూడో వంతు విద్యుత్‌ను గ్రీన్ కో ప్రాజెక్టు ఉత్పత్తి చేయనుందని చెప్పారు. దేశానికే పేరు తెచ్చే ప్రాజెక్టు అని, ఏదైనా వివాదాలు ఉన్నా పరిష్కరించి సహకరిస్తామని తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటి (సిఎస్‌ఆర్) కింద గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం, పశు సంపద పెంచేందుకు కృషి చేయాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు. కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో వైసిపి నాయకులు ఆక్రమించిన అటవీ భూములను గుర్తించి చర్యలు తీసుకుంటామని విలేకరుల అడిగిన ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు. డిప్యూటీ సిఎంతో పాటు రోడ్లు, భవనాల శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి, గ్రీన్‌కో ఎండి అనిల్ చలమలశెట్టి, కర్నూలు కలెక్టర్ పి.రంజిత్ బాష, నంద్యాల కలెక్టర్ జి.రాజకుమారి, నంద్యాల ఎస్‌పి అదిరాజ్ సింగ్ రాణా, జిల్లా అధికారులు ఉన్నారు.

తిరుపతి క్షతగాత్రులకు పరిహారం పంపిణీ

- ఆస్పత్రిలో టిటిడి చైర్మన్ పరామర్శ

ప్రజాశక్తి - తిరుమల సిటీ

బాధితులకు పరిహారం చెక్కులను అందజేస్తున్న టిటిడి చైర్మన్

వైకుంఠ ఏకాదశి సందర్భంగా సర్వదర్శనం టోకెన్ల కోసం చోటు చేసుకున్న తొక్కిసలాటలో గాయపడిన ఏడుగురికి పరిహారం అందజేశారు. స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులను టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు శనివారం పరామర్శించారు. తీవ్రంగా గాయపడ్డ అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం నరసాపురం గ్రామానికి చెందిన ఎస్.తిమ్మక్క, విశాఖపట్నం జిల్లా గోపాలపట్నంకు చెందిన పి.ఈశ్వరమ్మకు చెరో రూ.ఐదు లక్షలు చొప్పున పరిహారాన్ని అందించారు. గాయాలపాలైన అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం నరసాపురం గ్రామానికి చెందిన సర్వశ్రీ కె. నరసమ్మ, పి.రఘు, కె.గణేష్, పి.వెంకటేష్, చిన్న అప్పయ్యలకు... ఒక్కొక్కరికి రూ. రెండు లక్షలు చొప్పున పరిహారం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మతి చెందిన ఆరుగురు కుటుంబాలకు పరిహారం చెల్లించేందుకు టిటిడి పాలకమండలిలోని కొంత మంది బోర్డు సభ్యులతో రెండు కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ రెండు కమిటీలకు సంబంధించిన రవాణ, తదితర ఖర్చులను తన సొంత నిధులు నుంచి చెల్లించనున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాధితులకు పరిహారం అందజేస్తున్నామని చెప్పారు. స్విమ్స్ డైరెక్టర్ ఛాంబర్‌లో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, టిటిడి జెఇఒ వి. వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీ కుమార్‌ల సమక్షంలో పరిహారం చెక్‌లను పంపిణీ చేశారు.

వైద్య రంగానికి జిడిపిలో 6 శాతం కేటాయించాలి

- ప్రజారోగ్య వేదిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైద్యారోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర జిడిపిలో 6 శాతం మొత్తాన్ని ఈ రంగానికి బడ్జెట్‌లో కేటాయించాలని ప్రజారోగ్య వేదిక పేర్కొంది. వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి కామేశ్వరరావు, ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి విజయ్ ప్రకాష్, నాయకులు పిబి రామావతారం, కెఎస్‌బి ప్రసాద్.. వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, సిఎంఒ అధికారులను సచివాలయంలో కలిసి శనివారం వినతిపత్రం సమర్పించారు. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ (5) నివేదిక ప్రకారం రాష్ట్రంలో 5 ఏళ్లలోపు పిల్లల్లో 31.20 శాతం ఎదుగుదల లోపం, 29.60 శాతం మంది తక్కువ బరువుతో ఉన్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. మహిళలు, పిల్లల్లో రక్తహీనత అధికంగా ఉన్నట్లు పోషణ్ డేటాలో వెల్లడైందన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యానికి చేస్తున్న ఖర్చు సిఫార్సు చేసిన దానికంటే తక్కువగా ఉందన్నారు. జిడిపిలో 0.87 నుంచి 1.24 శాతం మధ్య ఉందన్నారు. ఆరోగ్య శ్రీ పథకం పేద, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చిందని, క్లెయిమ్‌లు అధిక సంఖ్యలో తిరస్కరణ, దీనిలో బీమా విధానాన్ని ప్రవేశపెట్టడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆరోగ్య మౌలిక సదుపాయాలు పేలవమైన స్థితిలో ఉన్నాయని చెప్పారు. కేన్సర్ రోగులు, మహిళలు, పిల్లల కోసం ప్రత్యేక ఆస్పత్రులు లేవన్నారు. పిహెచ్‌సిలు, ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో బీమా విధానానికి స్వస్తి పలికి బలోపేతం చేయాలని కోరారు. వైరాలజీ విభాగంతో పోస్ట్ గ్రాడ్యుయేట్, పరిశోధన కేంద్రంగా విమ్స్‌ను అభివృద్ధి చేయాలన్నారు. కాకానిలో కేన్సర్ డేటా సెంటర్‌ను సూపర్ స్పెషాలిటీ కేన్సర్ ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని వేదిక ప్రతినిధుల బృందం.. మంత్రి సత్యకుమార్, సిఎంఒ ముఖ్యకార్యదర్శి రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

ఆర్థికశాఖపై సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, రైతులకు రూ.6,700 కోట్ల బకాయిలు విడుదల

- ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్రాంతి కానుకగా వివిధ వర్గాలకు రూ.6,700 కోట్ల బకాయిల విడుదలకు ఆమోదం తెలిపారని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. మంత్రి పయ్యావుల, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో కలిసి ఆర్థికశాఖపై ముఖ్యమంత్రి ఉండవల్లిలోని తన నివాసంలో శనివారం సమీక్ష నిర్వహించారు. సమావేశం నిర్ణయాలను అనంతరం పయ్యావుల మీడియాకు వెల్లడించారు. విద్యార్థులు, ఉద్యోగులు, పోలీసులు, చిన్న కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు, అమరావతి రైతులకు కౌలు బకాయిలు మొత్తం రూ.6,700 కోట్లు విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారని వెల్లడించారు. జిపిఎఫ్ బకాయిలు రూ.519 కోట్లు, పోలీస్ సరెండర్ లీవ్ బకాయిలు రూ.214 కోట్లు, సిపిఎస్ బకాయిలు రూ.300 కోట్లు, టిడిఎస్ బకాయిలు రూ.265 కోట్లు విడుదల చేస్తామన్నారు. 6.50 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చేందుకు ఫీజు రీయంబర్స్‌మెంట్, ఎస్‌సి, ఎస్‌టి స్కాలర్‌షిప్ బకాయిలు కలిపి రూ.788 కోట్లు, విద్యుత్‌శాఖ రాయితీలు రూ.500 కోట్లు, ఎన్‌టిఆర్ వైద్యసేవ ట్రస్ట్ బకాయిలు రూ.400 కోట్లు, డ్రగ్స్, మెడిసిన్స్ బకాయిలు రూ.100 కోట్లు విడుదల చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల చిన్న చిన్న కాంట్రాక్టర్లకు కనీసం రూ.5-10 లక్షలు లోపు బిల్లులు కూడా అందక పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. 26 వేల మందికి లబ్ధి చేకూర్చే విధంగా రూ.586 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. 651 ఎంఎస్‌ఎంఇలకు, మరో ఆరు వేలమంది మైక్రో ఎంటర్ ప్రెన్యూర్లకు లబ్ధి చేకూర్చే విధంగా రూ.90 కోట్ల పెండింగ్ బకాయిలను విడుదల చేస్తున్నామని చెప్పారు. రాజధాని, గన్నవరం విమానాశ్రయానికి భూములిచ్చిన రైతులకు కౌలు బకాయిల కింద రూ.241 కోట్లు విడుదల చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం 60:40 వాటాతో అమలు చేయాల్సిన 94 కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్ర వాటాను చెల్లించకపోవడంతో నిలిచిపోయాయని చెప్పారు. రూ.6 వేలకోట్లు కేంద్రానికి జమచేసి 73 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించామన్నారు.

నేడు తిరుపతికి సిఎం

ప్రజాశక్తి - రేణిగుంట

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదివారం తిరుపతికి రానున్నారు. తిరుచానూరు సమీపంలో ఎజిఅండ్‌పి సంస్థ వారు వినియోగదారులకు ఏర్పాటు చేసిన పిఎన్‌జి గృహ గ్యాస్ కనెక్షన్లను ప్రారంభించే కార్యక్రమంలోనూ, తాజ్ హోటల్లో సిఎన్‌జి ఆటో, ఎల్‌సివి వాహనాలకు జెండా ఊపి ప్రారంభించనున్నారు. సిఎం పర్యటన ఏర్పాట్లపై శనివారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయంలో అధికారులతో ఇన్‌ఛార్జి జిల్లా ఎస్‌పి మణికంఠ చందులు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు సిఎం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడినుంచి రోడ్డు మార్గాన తిరుచానూరుకు వెళ్తారు. సాయంత్రం 4.25 గంటలకు తాజ్ హోటల్ చేరుకుని సిఎన్‌జి ఆటో, ఎల్‌సివి వాహనాలను ప్రారంభించనున్నారు. సాయంత్రం 5.55 గంటలకు నారావారిపల్లికి వెళ్లనున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పిలు రవి మనోహర్ ఆచారి, వెంకటరావు, శ్రీనివాసరావు, ఆర్‌డిఒ కిరణ్మయి పాల్గొన్నారు.

అభిషేక్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న జగన్ దంపతులు

వైఎస్ అభిషేక్‌రెడ్డికి కన్నీటి వీడ్కోలు

- నివాళులర్పించిన జగన్

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీప బంధువు, వైసిపి నాయకులు డాక్టర్ వైఎస్ అభిషేక్‌రెడ్డి శుక్రవారం హైదరాబాదులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని అదేరోజు రాత్రి పులివెందులలోని ఆయన నివాసానికి తరలించారు. బెంగళూరు నుంచి జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి భారతి శనివారం హెలికాప్టర్‌లో పులివెందులకు చేరుకుని అభిషేక్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అభిషేక్‌రెడ్డి భౌతికకాయాన్ని చూసి జగన్ భావోద్వేగానికి లోనయ్యారు. పులివెందులలో నిర్వహించిన అంత్యక్రియల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు. అభిషేక్‌రెడ్డికి కడప ఎంపి వైఎస్.అవినాష్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, శాసనమండలి మాజీ చైర్మన్ సతీష్ కుమార్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వైఎస్.ప్రమీలమ్మ, వైఎస్.ప్రతాప్ రెడ్డి, పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి బీటెక్ రవి నివాళులర్పించారు.

రాజ్యాంగం పరిపుష్టతపై చర్చ అవసరం

- జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ అర్బన్)

'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఎం.గేయానంద్
చిత్రంలో రచయిత, ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, రామారావు తదితరులు

మన దేశాన్ని మరింత ఆధునిక దేశంగా మార్చేందుకు రాజ్యాంగాన్ని మరింత పరిపుష్టం చేసేలా చర్చ జరగాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ అన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 35వ పుస్తక మహోత్సవంలో శనివారం రామోజీరావు సాహిత్యవేదికపై రెండో కార్యక్రమంగా ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు రచించిన 'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని, రాం ప్రదీప్ రాసిన 'విస్మత మహనీయులు' పుస్తకాన్ని గేయానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అన్ని గొంతుకలూ వినబడాలని, అందరి అభిప్రాయాలు వెల్లడించేందుకు, చర్చలు జరిగేందుకు తగిన వాతావరణాన్ని నెలకొల్పాలని ఆకాంక్షించారు. రాజ్యాంగం ప్రజలకే సర్వాధికారాలు ఇచ్చిందని, వారి హక్కులు, బాధ్యతలు వారికి అర్థమయ్యేందుకు లక్ష్మణరావు చేసిన రచన ఉపయోగపడుతుందని తెలిపారు. రచయిత, ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ.. ప్రస్తుతం రాజ్యాంగంలో ప్రతిపాదించిన మౌలిక విలువలు, సూత్రాలు తెలుసుకోవాలన్నారు. రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. మరో రచయిత రాం ప్రదీప్ మాట్లాడుతూ.. చరిత్రలో కీలకపాత్ర పోషించిన మహనీయులు అనేక కారణాల వల్ల మరుగునపడడం విషాదకరమన్నారు. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగ లక్ష్యాలు క్షేత్రస్థాయికి చేరుతున్నాయా? లేదా? అనేది బాధ్యులందరూ సమీక్షించుకోవాలని సూచించారు. పుస్తకాలను ప్రచురించిన విజిఎస్ పబ్లిషర్స్ బాధ్యులు రామారావు సభలో పాల్గొన్నారు.

పలు పుస్తకాలు కొనుగోలు చేసిన పవన్ కల్యాణ్

విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 35వ పుస్తక మహోత్సవాన్ని శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందర్శించారు. పుస్తక మహోత్సవంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి పలు పుస్తకాలను కొనుగోలుచేశారు. లిటిల్ బ్రైన్స్ పాఠశాల స్టాల్‌లో విద్యార్థులకు అందిస్తున్న పుస్తకాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు సజనాత్మక విద్య అందిస్తున్న విధానం గురించి లిటిల్ బ్రైన్స్ పాఠశాల డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి ఆయనకు వివరించారు. అలాగే స్పీకింగ్ ట్రీ గ్రామర్ పుస్తకాల గురించి పాఠశాల యాజమాన్యం వివరించింది.

బుక్‌స్టాల్‌ను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

నెల్లూరులో బండలాగుడు ఎడ్ల పోటీలు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కోడూరుపాడు గ్రామంలో ఊళ్ళమ్మ తల్లి కుంభాభిషేక మహోత్సవం సందర్భంగా ఎడ్ల బండలాగుడు పందేలను శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో కడప, గుంటూరు, కృష్ణా, తెలంగాణ జిల్లాల నుంచి ఎడ్లు పోటీ పడ్డాయి. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు గిరిధర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి సందర్భంగా సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా ఈ ఎడ్ల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉళ్లమ్మ కుంభాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకొని ఏటా ఎడ్ల పందేలను నిర్వహిస్తున్నామన్నారు. బోరెడ్డి కేశవరెడ్డి పెద్దకోటాల, సుంకి సురేందర్ రెడ్డి హుజుర్ నగర్ (సూర్యాపేట) ఎడ్లు మొదటి స్థానం సాధించి లక్ష రూపాయల బహుమతిని కైవసం చేసుకున్నాయి. రెండవ బహుమతి కుర్ర వెంకటేష్ యాదవ్ (మైదుకూరు)కు చెందిన ఎడ్లు సాధించాయి. వీరికి రూ.80 వేల నగదు బహుమతిని అందజేశారు. పిఆర్ పులగం తిషగ్నరెడ్డి జస్వితరెడ్డి (కుంచనపల్లి, గుంటూరు) ఎడ్లు మూడవ స్థానం సాధించి రూ.60,000 బహుమతిని గెలుపొందాయి.

అమిత్ షా రాజీనామా చేయాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షాల తీర్మానం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో శనివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షాలు, వివిధ ప్రజా సంఘాలు తీర్మానించాయి. రాజీనామా చేయని పక్షంలో కేంద్ర మంత్రివర్గం నుంచి అమిత్ షాను ప్రధాని మోడీ బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశాయి. దళితులు, మైనార్టీ వర్గాలపై బిజెపి కపట ప్రేమ చూపిస్తోందని రౌండ్ టేబుల్‌కు అధ్యక్షత వహించిన పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. అంబేద్కర్‌పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. ఈ విషయంలో బిజెపి ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. మరోవైపు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నిస్తోందన్నారు. చంద్రబాబు, పవన్, జగన్ వీరందరిలో బిజెపినే ఉందన్నారు. అందుకే అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినా మౌనం దాల్చారని పేర్కొన్నారు. ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎఐసిసి పిలుపు మేరకు 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' నిరసన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. రాజ్యాంగం అంటే బిజెపికి గౌరవం లేదన్నారు. బిజెపికి కావాల్సింది మనుస్మృతి అని, అందుకే అంబేద్కర్‌ను అవమానిస్తున్నారని చెప్పారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌కు అవమానం జరిగిందని, దీనికి కారణమైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని అన్నారు.

రాష్ట్రంలో ప్రశాంతతను దెబ్బతీసి, చిచ్చు పెట్టడానికి బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ప్రయత్నిస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు విమర్శించారు. అందుకే పవన్‌కల్యాణ్‌ను అడ్డుపెట్టుకుని సనాతన ధర్మం పేరుతో విభజన తీసుకురావాలని చూస్తున్నాయన్నారు. ఆలయాల్లో ప్రభుత్వ అజమాయిషీ వద్దని చెబుతూ... వాళ్ల ఆధీనంలోకి తీసుకునేందుకు విహెచ్‌పి, ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి ప్రయత్నిస్తున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగం విషయంలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ మనసులో ఉన్నమాట, అమిత్ షా నోటి నుంచి బయటకు వచ్చిందన్నారు. అంబేద్కర్‌పై అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 'గడప లోపల కులం - గడప దాటితే హిందువులం' నినాదంతో కుల వివక్ష, సామాజిక న్యాయాన్ని ప్రశ్నించే అవకాశం లేకుండా చేస్తున్నారని తెలిపారు. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే పార్టీ, ఒకే నాయకుడు, ఒకే మతం, ఒకే జాతి, ఒకే ఆహారం' విధానాలు అమలు చేయాలని చూస్తుందన్నారు. ఇది రాజ్యాంగ మౌలిక స్వభావానికే వ్యతిరేకమని చెప్పారు.

లౌకిక వాదానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తూ.. లౌకిక, సామ్యవాద పదాలు రాజ్యాంగం నుంచి తీసేయాలని ప్రయతిస్తుందని, న్యాయస్థానాలు ఇందుకు అంగీకరించలేదని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. బిజెపి పార్టీ, వాళ్లను బలపరిచే పార్టీలు మాత్రమే అధికారంలో ఉండాలనే లక్ష్యంతో పని చేస్తుందన్నారు. అందుకే రాష్ట్రాల్లో బిజెపియేతర పార్టీలు, నాయకులపై దాడులు జరుగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్, సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, వివిధ ప్రజా, మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి

- ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అంగన్‌వాడీలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్లు యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక గణేనాయక్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... అంగన్‌వాడీలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ అమలు చేయాల్సి ఉన్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. అంగన్‌వాడీల ఐక్య పోరాటాల ఫలితంగా వర్కర్లకు కనీస వేతనం రూ.11,500, హెల్పర్లకు రూ.ఏడు వేలు, మినీ వర్కర్లకు రూ.ఏడు వేలు సాధించుకున్నామని తెలిపారు. సెంటర్ల అద్దెలు, ప్రసూతి సెలవులు, వర్కర్లకు సూపర్‌వైజర్ల పోస్టుల్లో 50 శాతం ఉద్యోగోన్నతులు, ఉద్యోగ విరమణ వయోపరిమితి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర వాటిని సాధించుకున్నామని వివరించారు. అంగన్‌వాడీ వర్కర్లను మూడో తరగతి, హెల్పర్లను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని, పింఛను, పిఎఫ్, ఇఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. రాబోయే కాలంలో ఈ సమస్యలన్నింటిపై పోరాటం కొనసాగుతుందన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీల బిల్లులను భోగి మంటల్లో వేసి నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్రకుమార్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శకుంతల, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

తొక్కిసలాట బాధిత కుటుంబాలకు నేడు చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి -తిరుమల

తిరుపతి తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన ఆరుగురి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పంపిణీ చేయాలని బోర్డు నిర్ణయించిన మేరకు జనవరి 12 నుంచి చెక్కుల పంపిణీ ప్రారంభం కానుంది. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం తిరుమలలోని తన క్యాంపు కార్యాలయంలో టిటిడి చైర్మన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ..ఆరుగురు మృతులకు సంబంధించిన కుటుంబ సభ్యులను స్వయంగా సందర్శించి ఎక్స్‌గ్రేషియా చెక్కులను పంపిణీ చేసేందుకు కొంతమంది బోర్డు సభ్యులతో రెండు కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. వైజాగ్, నర్సీపట్నం సందర్శించే బృందంలో బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, జంగా కృష్ణమూర్తి, పనబాక లక్ష్మి, జానకీ దేవి, మహేందర్ రెడ్డి, ఎంఎస్ రాజు, భాను ప్రకాష్ రెడ్డి ఉన్నారని, తమిళనాడు, కేరళను సందర్శించే బోర్డు సభ్యుల కమిటీలో రామమూర్తి, కృష్ణమూర్తి వైద్యనాథన్, నరేష్ కుమార్, శాంత రాం, సుచిత్ర ఎల్లా ఉన్నారని తెలిపారు. వీరు ఆయా ప్రాంతాల్లోని మృతుల కుటుంబాల ఇళ్లను సందర్శించి, స్థానిక శాసనసభ్యులతో కలిసి ఒక్కొక్కరికి రూ.25 లక్షల చెక్కులను అందించనున్నారని తెలిపారు. ఈ కమిటీలు ప్రతి కుటుంబంలో ఒకరికి ఒక కాంట్రాక్టు ఉద్యోగంతో పాటు టిటిడి సంస్థల్లో ఉచిత విద్యను అందించడానికి సంబంధిత కుటుంబాల ఉద్యోగ, విద్య వివరాలను కూడా ధ్రువీకరించి సేకరిస్తాయని చెప్పారు. తీవ్రంగా గాయపడిన యాత్రికులకు రూ. ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కులను, పాక్షికంగా గాయపడిన వారికి రూ.రెండు లక్షల చెక్కులను కూడా పంపిణీ చేయనున్నారని తెలిపారు.

తెలుగు మాధ్యమం కొనసాగించాలని ఎస్‌టియు డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాల విద్యలో ఒకటి నుంచి పదోతరగతి వరకు ఆంగ్ల మాధ్యమంతోపాటు తెలుగు మాధ్యమాన్ని సమాంతరంగా కొనసాగించాలని ఎపి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) కార్యవర్గం తీర్మానించినట్లు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్ సాయిశ్రీనివాస్, మల్లు రఘునాథరెడ్డి వెల్లడించారు. విజయవాడలో జరిగిన ఆ సంఘం కార్యవర్గ సమావేశ నిర్ణయాలను శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన రాష్ట్రంలో తెలుగు మాధ్యమం లేకపోవడం అన్యాయమని చెప్పారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో సైతం తెలుగులో బోధన ఉండాలని మేధావులు తీర్మానించారని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులను తెలుగులోనూ విడుదల చేస్తూ జారీ చేసిన కూటమి ప్రభుత్వం తెలుగు మాధ్యమంలో బోధనపై మీనమేషాలు లెక్కించడం అన్యాయమని విమర్శించారు. జిఓ 223 రద్దు చేసి జూనియర్ లెక్చరర్, డివైఇఒ పదోన్నతులు నిర్వహించడానికి ఆటంకాలను తొలగించి జెడ్‌పి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని చెప్పారు. ప్లస్ టు పాఠశాలలు కొనసాగించి పిజి టీచర్లను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలని కోరారు.

ధర్నా చేస్తున్న ఉక్కు కార్మికులు

స్టీల్ పళ్లాలు మోగిస్తూ నిరసన తెలుపుతున్న కార్మికులు

బకాయిల కోసం ఉక్కు కార్మికుల ధర్నా

- పళ్లాలు మోగిస్తూ నిరసన

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు యాజమాన్యం కార్మికులకు బకాయిపడ్డ నాలుగు నెలల జీతాలను తక్షణమే చెల్లించాలంటూ స్టీల్‌ప్లాంట్ ప్రధాన పరిపాలనా భవనం ఎదుట స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన శనివారం ధర్నా చేపట్టారు. ఉక్కు కార్మికులు స్టీల్ పళ్లాలు మోగిస్తూ తమ నిరసన తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ ప్రజల ఆస్తి ప్రజలకే చెందాలని, ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటుపరం చేయొద్దని 1429 రోజులుగా స్టీల్ కార్మికులు పోరాడుతున్నారని, వారికి జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఉక్కు యాజమాన్యం కార్మికులకు చెల్లించాల్సిన పిఎఫ్ మొత్తం రూ.500 కోట్లు, త్రిఫ్ట్ మొత్తం రూ.80 కోట్లు, పెన్షన్ రూ.100 కోట్లు చెల్లించకుండా నిరాశకు గురిచేస్తుందని తెలిపారు. ఈ విషయాలను కార్మికులకు వివరించి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ కార్మికులకు జీతాలు చెల్లించకుండా యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. కార్మికుల శ్రమను, వారి బాధలను గుర్తించి తక్షణమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్షులు వైటి.దాస్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు లేవని, కానీ.. అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తామంటున్న ఆర్సిలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు మాత్రం గనులు కేటాయించాలంటూ రాష్ట్ర పాలకులు కేంద్రాన్ని అడగటం దారుణమన్నారు. ప్రయివేట్ ప్లాంట్‌పై ఎందుకింత ప్రేమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పి.శ్రీనివాసరాజు, కె.గంగాధర్, టివికె.రాజు, మరిడయ్య, వి.ప్రసాద్, పుల్లారావు, నీలకంఠం, కెవి.సత్యనారాయణ, డిసిహెచ్.వెంకటేశ్వరరావు, పి.రమేష్, రాజేశ్వరరావు, రమణమూర్తి, డిఎస్ఆర్‌సి.మూర్తి, కె.సత్యనారాయణ, బిఎన్.మధుసూదన్ పాల్గొన్నారు.

లారీని ఢీకొట్టిన కారు

- ముగ్గురు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-శంఖవరం (కాకినాడ జిల్లా)

శంఖవరం మండలం కత్తిపూడి 16వ జాతీయ రహదారిపై శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్‌తో సహా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్ఐ హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయానికి కారులో బయలుదేరారు. కత్తిపూడి జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న లారీని అతివేగంగా వచ్చి కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో చావాకుల శ్యామ్‌ప్రసాద్ (49), కరింశెట్టి శివన్నారాయణ (38), ఆయన భార్య దివ్య తేజస్వి (30) అక్కడికక్కడే మరణించారు. కరింశెట్టి సత్యనారాయణ, చావాకుల అనంతలక్ష్మి లక్ష్మీప్రసన్న, లక్ష్మీకాంతంతోపాటు, కారు డ్రైవర్ నిమ్మగడ్డ రమేష్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. డ్రైవర్ అతివేగంతో పాటు, నిలిచిన లారీ నిషేధిత స్థలంలో ఉండటంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ మార్పులపై జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చర్చించి నిర్ణయం

- గ్రామ, వార్డు ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో మార్పులకు సంబంధించి ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకునే ముందు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చర్చించాలని గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ అధ్యక్షులు ఎమ్‌డి జానిపాషా, ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జాబ్‌చార్టు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తారని గుర్తు చేశారు. సచివాలయ ఉద్యోగులు మాత్రం అందుకు విరుద్ధంగా రోజు కూలీల మాదిరి ఏ పని పడితే ఆ పని చేస్తూ క్షేత్రస్థాయి అధికారుల వేధింపులు, అవమానాలు, ఈసడింపులు భరిస్తూ ఆదివారాలు, పండగ సెలవుల్లో సైతం మానసిక ప్రశాంతత లేకుండా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.

ఆస్పత్రిలో వైద్య పరికరాలను ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం : మంత్రి రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా)

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో అధునాతన వైద్య పరికరాలను సమకూరుస్తూ నాణ్యమైన వైద్య సేవలందిస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మచిలీపట్నంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రూ.2 కోట్ల విలువైన అధునాతన అల్ట్రాసౌండ్, సిఆర్ఎమ్ ఆంత్రోస్కోపిక్ యూనిట్‌లను ఎపిఎస్ ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణతో కలిసి ఆయన శనివారం ప్రారంభించారు. వైద్య పరికరాల పనితీరును పరిశీలించి వైద్యాధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొల్లు ఫౌండేషన్ ద్వారా ఆస్పత్రికి స్ట్రెచర్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు మీడియాతో మాట్లాడుతూ.. సకల సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో యూరాలజీ, న్యూరాలజీ, యూరో సర్జరీ వంటి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కీళ్ల మార్పిడి, కార్డియాలజీ వైద్య సేవలు సైతం అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. గతంలో చిన్నాపురం, తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశామని, వీటికి అదనంగా మరో రెండు నూతన పిహెచ్‌సిలను త్వరలోనే ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలత, డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ భానుమూర్తి, ఆర్ఎంఒ డాక్టర్ నిరంజన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద తేది: **22-01-2025**, మ॥ గం॥ **03:30** ని॥ల నుండి వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం
1	74651534	హరేష్ బొర్రా	25000	HDFC బ్యాంక్ LTD రాజమండ్రి బ్రాంచ్ (0215) - H.No 46-17-20 మెయిన్ రోడ్, దానవయపేట, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్, 533103
2	75494779	కాకర్ల వెంగళరావు	110000	HDFC బ్యాంక్ LTD నెల్లూరు బ్రాంచ్ (0473) D.No. 16-3-207 & 208, రామలింగాపురం మెయిన్ రోడ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524003
3	74625870	లేబురు సునీల్	38000	
4	74415753	ముబారక్ బాషా షేక్	162800	HDFC బ్యాంక్ LTD, కడప బ్రాంచ్ (0704)-D నెం: 1/725, మానస ఇన్ ఎదురుగా, ఆర్ ఎస్ రోడ్, ద్వారకా నగర్, కడప, ఆంధ్రప్రదేశ్ 516001
5	75269486	దేవునివాండ్ల సుధీర్ బాబు	31000	
6	74650312	బండి వీరాంజనేయులు	25000	
7	74576953	ఆకుల బాలరాజు	35000	HDFC బ్యాంక్ LTD అనంతపురం బ్రాంచ్ (0705)-11/165-1, M S మాన్షన్, సుభాష్ రోడ్, మేడా పెట్రోల్ బంక్ ప్రక్కన, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ 515001
8	75160372	కళ్యాణ్‌కుమార్ రెడ్డి దగడ	164000	HDFC బ్యాంక్ LTD కర్నూలు బ్రాంచ్ (0742) D.No. 40/304, కృష్ణ జ్యోత్స్నా కాంప్లెక్స్, భాగ్యనగర్, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ 518002
9	75050153	బోరెల్లి సుమలత	126000	
10	74603523	రోడ్రాస్ లక్ష్మీ నారాయణ	79000	
11	74724863	తంబళ్ల నవీన్ కుమార్	53000	
12	75529817	ఆర్ నవీన్‌కుమార్ నాయక్	439000	HDFC బ్యాంక్ LTD హిందూపూర్ బ్రాంచ్ (0993)-7-7-71, S.V.D.రోడ్, జిల్లా-అనంతపురం, హిందూపూర్, ఆంధ్రప్రదేశ్ 551201
13	74595932	థాటి అనంతమ్మ	47000	HDFC బ్యాంక్ LTD ప్రొద్దుటూరు బ్రాంచ్ (1013) - కృష్ణ ఆర్కేడ్, గాంధీ రోడ్, సుందరాచర్లు క్లబ్ ఎదురుగా, ప్రొద్దుటూరు, ప్రొద్దుటూరు, ఆంధ్రప్రదేశ్, 516360
14	74756882	గుట్ట వెంకట బాలకృష్ణ	326000	HDFC బ్యాంక్ LTD అనకాపల్లి బ్రాంచ్ (1032) - 14-8-14, సత్యనారాయణ థియేటర్ ఎదురుగా, మెయిన్ రోడ్, విశాఖపట్నం, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్, 531002
15	75003493	ఉన్నవ డేవిడ్ రాజు	69700	HDFC బ్యాంక్ LTD నరసరావుపేట బ్రాంచ్ (1034) - విద్యా టవర్స్, అంజలి టాకీస్ ఎదురుగా, అరండేల్‌పేట, నర్సరావుపేట, ఆంధ్రప్రదేశ్, 522601
16	73936856	షేక్ జానీ బాషా	60000	
17	75238030	మద్ది రాజేష్	100000	HDFC బ్యాంక్ LTD పిడుగురాళ్ల శాఖ (1624) - D.No. 1-118, పద్మావతి ప్లాజా, బ్రహ్మంగారి ఆలయం ఎదురుగా, మాచెర్ల రోడ్, పిడుగురాళ్ల, ఆంధ్రప్రదేశ్, 522413
18	74589012	భుక్యా హనీమీబాయి	25000	
19	74504496	నస్రీన్ ముంతాజ్ బేగం	108000	HDFC బ్యాంక్ LTD మచిలీపట్నం బ్రాంచ్ (1632)-7-169, రాబర్ట్‌సన్‌పేట్, జిల్లా-కృష్ణా, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్ 521001
20	74581673	పెనుమాక శశి ప్రవీణ్	76400	HDFC బ్యాంక్ LTD ఏలూరు బ్రాంచ్ (1641) - నం.25-11-1, మండల కార్యాలయం ఎదురుగా, ఇండియన్ బ్యాంక్ పక్కన, ఏలూరు, ఆంధ్రప్రదేశ్, 534006
21	75195399	గొడ్డలి జయలక్ష్మి	226900	HDFC బ్యాంక్ LTD రాయదుర్గ్ బ్రాంచ్ (2025) - నెం.10-1-136/3, గ్రౌండ్ ఫ్లోర్, లక్ష్మీ ప్లాజా, కనేకర్ రోడ్, రాయదుర్గ్, ఆంధ్రప్రదేశ్ , 515865
22	75310272	శక్ష వలి	150956	
23	75213853	మిల్లె సంధ్య	115000	
24	74598472	కురుబ రంగ రెడ్డి	67800	
25	74630042	డి లేపాక్షి	30000	
26	74594554	వడ్డె మిద్దె గోపాల్	26200	
27	75190444	దేవి సెట్టి పార్వతి	942000	HDFC బ్యాంక్ LTD రాజంపేట బ్రాంచ్ (2057) - నం. 4 / 95, మెయిన్ రోడ్, రాజంపేట, ఆంధ్ర ప్రదేశ్, 516115
28	74586655	కామిరెడ్డి మహేంద్ర రెడ్డి	46000	HDFC బ్యాంక్ LTD మాచెర్ల బ్రాంచ్ (2259) - నెం.12-1-629/1, ఆది శక్తి కాంప్లెక్స్, శ్రీశైలం రోడ్, మాచెర్ల, ఆంధ్రప్రదేశ్ , 522426
29	74628353	ముక్కాల అంజమ్మ	25000	
30	75435615	జాజం చిన్న సుబ్బారావు	326100	HDFC బ్యాంక్ LTD బద్వేల్ బ్రాంచ్ (2275) - D.No.8-3-34, మైదుకూరు రోడ్, M.V.పల్లి, గోపవరం మండలం, బద్వేల్, ఆంధ్రప్రదేశ్ 516227
31	75263612	మచ్చునూరు మహేశ్	153000	
32	74088877	సంసాని ఓబులేసు	117000	
33	74605354	కుడమల సరస్వతి	25000	
34	74618304	వంకరాజు నారాయణ	24900	
35	74553327	యెల్లికేరి తిప్పేస్వామి	27000	HDFC బ్యాంక్ LTD కళ్యాణదుర్గ్ బ్రాంచ్ (2280)-8-231-6, S.No.443/2, S.V.S రెసిడెన్సీ, అనంతపురం రోడ్, కళ్యాణదుర్గ్, ఆంధ్రప్రదేశ్ 515761
36	75291093	దేరంగుల రాజు	143000	HDFC బ్యాంక్ LTD జగ్గయ్యపేట బ్రాంచ్ (2367) - D.No. 6-836/4, రిలయన్స్ ట్రెండ్స్ ఎదురుగా, శ్రీ చైతన్య స్కూల్ క్రింద, కోదాడ్ రోడ్, జగ్గయ్యపేట, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, 521175
37	74588398	చింతల సాయి కుమార్	25000	HDFC బ్యాంక్ LTD తుని బ్రాంచ్ (2389) -నెం 8-11-7, బెల్లపు స్ట్రీట్, జిల్లా తూర్పు గోదావరి, తుని, ఆంధ్రప్రదేశ్, 533401
38	74629731	ఎ సాంబశివారెడ్డి	38000	HDFC బ్యాంక్ LTD శ్రీకాళహస్తి బ్రాంచ్ (2436) - D నెం-7/653 మరియు 7/648, RTC బస్ స్టాండ్ రోడ్, శ్రీకాళహస్తి, ఆంధ్రప్రదేశ్, 517644
39	74646989	వెంకట మనీంద్ర ఈమని	116500	HDFC బ్యాంక్ LTD తెనాలి బ్రాంచ్ (2477)-2-20-21, నెహ్రూ రోడ్, గాంధీ చౌక్, తెనాలి, ఆంధ్రప్రదేశ్ 522201
40	74642632	పులి శ్రీహరి	236000	HDFC బ్యాంక్ LTD కావలి బ్రాంచ్ (2513) - D. No .8-1-14, + గ్రౌండ్ ఫ్లోర్, ట్రంక్ రోడ్, రెవెన్యూ వార్డ్ నం.09, కావలి, శ్రీ పొట్టి శ్రీరాములు, జిల్లా, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ , 524201
41	73771712	అరుణ్ బాషా వై	81000	HDFC బ్యాంక్ LTD K T రోడ్-తిరుపతి బ్రాంచ్ (2703)-6-1-69 C, K T రోడ్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్ 517501
42	75149975	సి వెంకటరమణ	150300	HDFC బ్యాంక్ LTD పీలేరు బ్రాంచ్ (2963) -నెం. 1-7-48, తిరుపతి రోడ్, సబ్-ట్రెజరీ ఆఫీస్ దగ్గర, పీలేరు, ఆంధ్రప్రదేశ్, 517214
43	73942771	జంపన జయ ప్రసాద్	51000	HDFC బ్యాంక్ LTD వుయ్యూరు బ్రాంచ్ (2971) - గ్రౌండ్ ఫ్లోర్, #10-157,158, మస్జిద్ సెంటర్ దగ్గర, వుయ్యూరు, ఆంధ్రప్రదేశ్, 521165
44	75467066	వెగుల్ల దేవి	148000	HDFC బ్యాంక్ LTD రామచంద్రపురం-తూ.గోదావరి బ్రాంచ్ (2975) - నం 13-1-14, గ్రౌండ్ ఫ్లోర్, మెయిన్ రోడ్, రామచంద్రపురం మున్సిపల్ ఆఫ్ ఎదురుగా, రామచంద్రపురం, ఆంధ్రప్రదేశ్, 533255
45	75169998	సంద్రపాటి సూర్యరాజు	258000	HDFC బ్యాంక్ LTD గిద్దలూరు బ్రాంచ్ (2993)-గ్రౌండ్ ఫ్లోర్, ముబారక్ కాంప్లెక్స్, రాచెర్ల రోడ్, గిద్దలూరు, ఆంధ్రప్రదేశ్ 523357
46	74609429	గంగుల శ్రీనివాసులు	200500	
47	74623032	గలిజేరుగుల్ల తిరుమలయ్య	61500	
48	75493495	కొండపాకు లక్ష్మీనారాయణ	50000	HDFC బ్యాంక్ LTD కదిరి బ్రాంచ్ (3035) - డి నెం: 1/649, 1వ అంతస్తు, నామా లాడ్జ్, కాలేజ్ రోడ్, కదిరి, ఆంధ్రప్రదేశ్, 515591
49	75364066	షేక్ కరీం బాషా	65000	HDFC బ్యాంక్ LTD కందుకూరు బ్రాంచ్ (3119) - నెం. 19-1-94, ప్రభుత్వ హాస్పిటల్ రోడ్, జిల్లా-ప్రకాశం, కందుకూరు, ఆంధ్రప్రదేశ్ , 523105
50	74621701	మచ్చపల్లె రామ సుబ్బారెడ్డి	565000	HDFC బ్యాంక్ LTD పులివెందుల బ్రాంచ్ (3244)-4-11-94-1, అంబక్‌పల్లి రోడ్, గౌతం మోడల్ స్కూల్ పక్కన, పులివెందుల, ఆంధ్రప్రదేశ్ 516390
51	74622420	పిచ్చపాటి లక్ష్మీ దేవి	108000	
52	74646943	ఎస్ అమ్ము	127000	HDFC బ్యాంక్ LTD పలమనేర్ బ్రాంచ్ (3347) - 13-208, SRB కాంప్లెక్స్, లింగాయత్ స్ట్రీట్, జిల్లా-చిత్తూరు, పలమనేర్, ఆంధ్రప్రదేశ్, 517408
53	75134436	వి బుజ్జమ్మ	83900	
54	75306458	ఆర్ సిలంబరసన్	154000	HDFC బ్యాంక్ LTD తడ బ్రాంచ్ (3955)-డోర్ నెం. 12-45 (పాతది), డోర్ నెం. 12-54 (న్యూ), జిఎన్‌టి రోడ్ (హైవే), తడ, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్, 524401
55	75126138	జగ్గురోతు రాజేష్	71000	HDFC బ్యాంక్ LTD రణస్తలం బ్రాంచ్ (4002) - గ్రౌండ్ ఫ్లోర్, ఎలక్ట్రికల్ ఆఫీస్ ఎదురుగా, Nh-16, మెయిన్ రోడ్, JR పురం (గ్రామం), రణస్థలం (మండల్), జిల్లా. శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్, 532407
56	74642718	పాలెం భార్గవి	25000	HDFC బ్యాంక్ LTD DC రోడ్ కడప బ్రాంచ్ (4009) - D నం: 18/360, గ్రౌండ్ ఫ్లోర్, DC రోడ్, మాచుపల్లి బస్ స్టాండ్ దగ్గర, కడప, ఆంధ్రప్రదేశ్, కడప, ఆంధ్రప్రదేశ్ , 516001
57	73280098	కోట రామమోహనరావు	63000	HDFC బ్యాంక్ LTD హనుమాన్ జంక్షన్ బ్రాంచ్ (4015) - శుభ కృష్ణ ఎన్‌క్లేవ్, IOC పెట్రోల్ బంక్ ఎదురుగా, విజయవాడ రోడ్, బాపులపాడు, హనుమాన్ జంక్షన్, ఆంధ్రప్రదేశ్ , 521105
58	73879480	ఇరగరాజు చెంచు కృష్ణయ్య	35000	HDFC బ్యాంక్ LTD రామ్ నగర్ అనంతపురం బ్రాంచ్ (4246)-ప్లాట్ నెం 7, LP No 592/83-B, S.No 61, మారుతీ నగర్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ 515001
59	74569614	సద్దికూటి శ్రీనివాసరెడ్డి	30000	
60	74603390	జొన్నాదుల బాజ్జీ	29000	HDFC బ్యాంక్ LTD వెంకటగిరి బ్రాంచ్ (4284) డోర్ నెం-5-157 & 5-158 /1, మరియు 5-158, అమ్మవారిపేట, రిలయన్స్ స్మార్ట్ బజార్ దగ్గర, రైల్వే స్టేషన్ రోడ్, వెంకటగిరి టౌన్, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524132.
61	75397618	గణపవరపు శ్రీను	72000	HDFC బ్యాంక్ LTD కామవరపుకోట బ్రాంచ్ (4518) - గ్రౌండ్ ఫ్లోర్, చెక్ పోస్ట్ దగ్గర, IOC పెట్రోల్ బంక్ ఎదురుగా, కామవరపుకోట, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, 534449
62	74482827	జిత్తుగా వెంకటేశ్వరరావు	52500	
63	74601384	బోరంచు ప్రదీప్ శేఖర్	19000	
64	74559076	యనమల శారద	39000	HDFC బ్యాంక్ LTD బళ్లారి రోడ్, అనంతపురం బ్రాంచ్ (4519)-గ్రౌండ్ ఫ్లోర్, 6-375, జోజోడే గంగా ప్లాజా, ఆజాద్ నగర్, బళ్లారి రోడ్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ 515004
65	74625188	కల్లూరి రమణ రెడ్డి	160000	HDFC బ్యాంక్ LTD పోరుమామిళ్ల బ్రాంచ్ (4988) - గ్రౌండ్ ఫ్లోర్, H. నం. 11-297, రంగ సముద్రం, పోరుమామిళ్ల, జిల్లా. వైయస్ఆర్ కడప, ఆంధ్రప్రదేశ్, 516193
66	74647865	మహమ్మద్ ముస్తఫా	75000	HDFC బ్యాంక్ LTD గుంతకల్ బ్రాంచ్ (5451) - గ్రౌండ్ ఫ్లోర్, #146-B, 9/246, DMM గేట్ రోడ్, గుంతకల్, జిల్లా. అనంతపురం, ఆంధ్రప్రదేశ్, 515801
67	74620851	రుద్రబోయిన సుబ్బ లక్ష్మి	90000	HDFC బ్యాంక్ LTD నల్లజెర్ల బ్రాంచ్ (5553) - గ్రౌండ్ ఫ్లోర్, 4-17, గ్రాండ్ ట్రంక్ రోడ్, నల్లజెర్ల, పశ్చిమ గోదావరి జిల్లా. ఆంధ్రప్రదేశ్, 534112
68	74599309	కర్లపూడి గంగా భవాని	34000	
69	464079386	సూర్య జి	203000	HDFC బ్యాంక్ LTD అన్నమయ్య సర్కిల్ బ్రాంచ్ (5869) - గ్రౌండ్ ఫ్లోర్, DNo 26-15-27, యూనిట్ నెం.3, శ్రీధర్స్ కృష్ణ టవర్, అన్నమయ్య సర్కిల్, మినీ బైపాస్ రోడ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524003
70	74620997	బాలం చంద్రకళ	495000	HDFC బ్యాంక్ LTD ధర్మవరం బ్రాంచ్ (5886)-గ్రౌండ్ ఫ్లోర్, D.No. 423-6, 423-7 & 9/173, తొగట వీధి, ధర్మవరం, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ 515671
71	74594987	మన్నీరు హరినాథ్	62400	
72	75462451	D MD సబీహా	510000	HDFC బ్యాంక్ LTD గుత్తి బ్రాంచ్ (6292) - గ్రౌండ్ ఫ్లోర్, రెవెన్యూ వార్డ్ :07, 7/ 992, సాయిబాబా టాకీస్ ఏరియా, తాడిపత్రి రోడ్, గుత్తి, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ , 515401
73	75538548	చింత ఉదయ్	112000	HDFC బ్యాంక్ LTD, నందికోట్కూర్ బ్రాంచ్ (6506) - గ్రౌండ్ ఫ్లోర్, సర్వే నం. 370/A,కర్నూలు - గుంటూరు రోడ్, నందికోట్కూర్, జిల్లా. కర్నూలు, ఆంధ్రప్రదేశ్, 518401
74	74587706	ఉతకల్ల విష్ణు తేజ	48500	HDFC బ్యాంక్ LTD జమ్మలమడుగు బ్రాంచ్ (6507) - గ్రౌండ్ ఫ్లోర్, H. నం. 11/29, మెయిన్ బజార్, ముద్దనూర్ రోడ్, TNR పెట్రోల్ బంక్ పక్కన, జమ్మలమడుగు, జిల్లా. వైయస్ఆర్ కడప, ఆంధ్రప్రదేశ్, 516434
75	74608738	మునగాల శాంతి	50000	HDFC బ్యాంక్ LTD, ప్రొద్దుటూరు 2 బ్రాంచ్ (6514) - గ్రౌండ్ ఫ్లోర్, అరవేటి కాంప్లెక్స్, D. నం. 9/624, మైదుకూరు రోడ్, ప్రొద్దుటూరు, జిల్లా. వైయస్ఆర్ కడప, ఆంధ్రప్రదేశ్, 516360
76	74591197	కొండా మానేయ్య	21400	HDFC బ్యాంక్ LTD, సూళ్లూరుపేట బ్రాంచ్ (6947) - గ్రౌండ్ ఫ్లోర్, 8-3-281/2, V G S బిల్డింగ్, పరమేశ్వరినగర్, సూళ్లూరుపేట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ , 524121
77	74582394	పిసిని సూరి బాబు	25000	HDFC బ్యాంక్ LTD, చీపురుపల్లి బ్రాంచ్ (7051) - గ్రౌండ్ ఫ్లోర్, D.No. 5-57, కెనరా బ్యాంక్ ప్రక్కన, ఆంజనేయపురం, చీపురుపల్లి, ఆంధ్రప్రదేశ్, 535218
78	75279548	మైలపల్లి చిన్న	108000	HDFC బ్యాంక్ LTD, అర్సవల్లి టెంపుల్ రోడ్ బ్రాంచ్ (7094) - గ్రౌండ్ ఫ్లోర్, D.No. 15-5-50, అరసవిల్లి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్, 532001
79	75297771	యర్రం గురుప్రసన వెంకటరెడ్డి	19000	HDFC బ్యాంక్ LTD, పర్చూరు బ్రాంచ్ (7514) - D.No. 9-131/2, గ్రౌండ్ ఫ్లోర్, పర్చూర్, జిల్లా. బాపట్ల, ఆంధ్రప్రదేశ్, 523169
80	74608124	సుజిత్ కుమార్	96400	HDFC బ్యాంక్ LTD, తాటిపాక బ్రాంచ్ (7958) - గ్రౌండ్ ఫ్లోర్, H.No: 7-207, ఎదురుగా. అన్నపూర్ణ థియేటర్, తాటిపాక, రాజోల్ మండలం, ఆంధ్రప్రదేశ్, 533249
81	74606098	మేడిచర్ల శివతాతరావు నాయుడు	30000	
82	74581752	బి అమరనాథ రెడ్డి	883000	HDFC బ్యాంక్ LTD, NGO కాలనీ కడప, బ్రాంచ్ (8162) - గ్రౌండ్ ఫ్లోర్, D.No. 42/109- 6 నుండి 10 వరకు, సై నెం: 91/1 & 752/2, ప్లాట్ నెం. 14, RTC బస్టాండ్ రోడ్, ఎన్‌గో కాలనీ, చిన్న చౌక్, కడప, ఆంధ్రప్రదేశ్ , 516002
83	74657225	ఎస్ మహ్మద్ అఖిల్	75000	HDFC బ్యాంక్ LTD, చిత్తూరు టౌన్ బ్రాంచ్ (8282) - గ్రౌండ్ ఫ్లోర్, హెచ్.నెం: 8-341/3, వార్డ్ నెం:08, గాంధీ రోడ్, చిత్తూరు టౌన్, జిల్లా. చిత్తూరు, ఆంధ్రప్రదేశ్, 517001
84	74632068	ముచ్చర్ల అంజినప్ప	78000	HDFC బ్యాంక్ LTD, ఉరవకొండ బ్రాంచ్ (8380) - గ్రౌండ్ ఫ్లోర్, బళ్లారి రోడ్, బజాజ్ షోరూమ్ ప్రక్కన, ఉరవకొండ, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ , 515812
85	74652441	బండారు మల్లికార్జున	80000	HDFC బ్యాంక్ LTD, శ్రీశైలం బ్రాంచ్ (8689) - షాప్ నెం: 44 నుండి 49, 1వ అంతస్తు, శ్రీ సిద్ధ రామప్ప షాపింగ్ కాంప్లెక్స్, శ్రీశైలం, జిల్లా కర్నూలు, ఆంధ్రప్రదేశ్ , 518101
86	75388407	గోవాడ సీతారామ లక్ష్మి	229000	HDFC బ్యాంక్ LTD, తగరపువలస బ్రాంచ్ (8714) - గ్రౌండ్ ఫ్లోర్, 6-55-43, భీమ్లీ రోడ్, తగరపువలస, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ , 531162
87	75303410	మణికాల సత్యం	112000	HDFC బ్యాంక్ LTD, చింతలపూడి బ్రాంచ్ (9146) - గ్రౌండ్ ఫ్లోర్, రత్న షాపింగ్ మాల్, మెయిన్ రోడ్, చింతలపూడి, ఆంధ్రప్రదేశ్ , 534460

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. వేలం విలువ మునుపటి రోజు **IBJA** (ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్) ప్రకారం బంగారం ముగింపు ధరపై ఆధారపడి ఉంటుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 12-01-2025

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

సంపాదకీయం

మత విద్వేషం

పావురాలు స్వేచ్ఛగా ఎగురుతుంటాయి. 'మనం గుడి, మసీదు, చర్చి, గురుద్వారాలన్నిటి మీదా వాలుతాం. అక్కడ కనిపించిన గింజలు ఏరుకుని తింటాం. మనలాగే మనుషులు కూడా వాటిలో తిరుగుతూ...ప్రార్థనలు చేస్తుంటారు కానీ, వాళ్లలో వాళ్లు తన్నుకుంటారెందుకు? మన పావురాల్లో అలాంటి కొట్లాటలు, రాళ్ళు విసరడాలు, నరికి చంపడాలు ఉండవు కదమ్మా?' అని ఓ బుల్లి పావురం తల్లి పావురాన్ని అడిగిందట. 'మనం మనుషుల కన్నా ఎంతో ఎత్తుకు ఎదిగిన వాళ్ళం. పైపైకి ఎగిరినకొద్దీ అందమైన, అద్భుతమైన దృశ్యాల్ని చూస్తాం! మనది స్వేచ్ఛా ప్రపంచం. జీవరాశులన్నింటిలోనూ మనుషులు వివేకం, విజ్ఞానం కలిగినవాళ్లే గానీ...వాళ్ల చుట్టూ కుల, మత, జాతి, లింగ, వర్గ, వర్ణ, ప్రాంతాల వంటి ఎత్తైన అడ్డు గోడలు కట్టుకుని, తమ వివేకానికి, విజ్ఞానానికి మకిలి పట్టించుకుంటున్నారు' అని చెప్పింది తల్లి పావురం. 'మతము మత్తుగూర్చు మార్గమ్ము కారాదు/ హితముగూర్చవలయు నెల్లరకును/ హితము గూర్చలేని మతము మానగవలె' అంటారు పోతులూరి వీరబ్రహ్మం. మతం మనుషుల్ని కలపాలేగాని, ద్వేషం పెంచేదిగా వుండరాదు. మతం మనుషుల మధ్య వుండే అడ్డుగోడల్ని పగులగొట్టాలి.

అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో గత దశాబ్ద కాలంగా మనుషుల్ని విభజించే, భయాన్ని సృష్టించే, మన సమాజంలోని పెద్ద సెక్షన్ ను వేరు చేసే విద్వేష రాజకీయాలను చూస్తున్నాం. 'రామరాజ్యమంటే నా దేశం హిందూ రాజ్యం కాదు. రామరాజ్యమంటే దైవ పాలన. భూమిపై దేవుని రాజ్యం' అంటారు గాంధీజీ. కానీ, భారత దేశాన్ని విద్వేష సునామీ ముంచెత్తుతోంది. సామాజిక జీవనంలో మత విద్వేషం బుసలు కొడుతున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని 'ప్యూ రీసెర్చ్ సెంటర్' తాజా నివేదిక వెల్లడించింది. 198 దేశాల్లో 'సామాజిక వర్గాల మధ్య శత్రుత్వ భావన (ఎస్‌హెచ్‌ఐ)' అన్న అంశంపై అధ్యయనం చేసిన 'ప్యూ' సంస్థ తాజా ఇండెక్స్ ప్రకారం భారత్ 9.3 పాయింట్లతో తొలి స్థానంలో ఉండటం అత్యంత విషాదం. 2024కి సంబంధించి దేశంలోని ప్రముఖ ఆంగ్లపత్రికల క్లిప్పింగ్‌లను పరిశీలిస్తే.. దేశవ్యాప్తంగా మతపరమైన హింసాకాండ 84 శాతం పెరిగిందని 'సెంటర్ స్టడీ ఆఫ్ సొసైటీ అండ్ సెక్యులరిజం' నివేదిక తెలిపింది. 2024 లోనే భారత్‌లో క్రైస్తవులపై 834 దాడులు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని యూసీఎఫ్ విడుదల చేసిన సమాచారం బట్టి తెలుస్తోంది. ఈ మధ్యనే కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై విషం చిమ్మిన సంగతి తెలిసిందే. ఇక ప్రధాని మోడీ.. దేశంలోని ముస్లింలు, మైనారిటీలకు వ్యతిరేకంగా చేసిన విద్వేష ప్రసంగాలు కోకొల్లలు. మతోన్మాద ఘటనలు నానాటికీ పెరుగుతున్నాయన్నది మన జీవితానుభవం. ఇది మెజార్టీ లేదా మైనార్టీ మతోన్మాదం ఏదైనా ప్రమాదకరమే!

సమాజంలోని మనమంతా ఒక్కటే. మనకు కావాల్సింది సమతా ధర్మం. ఏ మతాన్ని విశ్వసిస్తారు, ఏ దేవుడ్ని పూజిస్తారన్నది వ్యక్తిగతం. అది ఇంటి లోపలే వుండాలి. గడప దాటితే మనమంతా భారతీయులం. ఎవరి స్వేచ్ఛ వారిది. కాదనే హక్కు ఎవరికీ లేదు. 'మతమన్నది నా కంటికి మసకైతే/ మతమన్నది నా మనసుకు మబ్బయితే/ మతం వద్దు గితం వద్దు-మాయా మర్మం వద్దు' అన్న దేవులపల్లి కృష్ణశాస్త్రి మానవత్వంపై నమ్మకమున్న కవి. కనుకనే మతాన్ని తీవ్రంగా నిరసించాడు. అసలైన దేశభక్తి మనుషులను ప్రేమించడంలో ఉందని-'అన్నదమ్ముల వలెను జాతులు/ మతములన్నీ మెలగవలెనోయి/మతం వెర్రైతేను యేమోయి/ మనసులొకటై మనుషులుంటే' అని వందేళ్ల కిందటే మహాకవి గురజాడ చెప్పిన మాటలు ఇంకా మతోన్మాదుల బుర్రకెక్కలేదు. 'బతకడమే సమస్యగా/ పరిణమింప జేసినట్టి/ అన్యాయాలన్నిటినీ/ హతమార్చాలంటాడు' మహాకవి శ్రీశ్రీ. మత విశ్వాసాన్ని, మత విద్వేషాన్ని వేర్వేరుగా చూడాలి. 'గడప లోపలే మతం, కులం. గడప దాటితే మనమంతా హిందువులం' అని చెప్పడంలోనే బిజెపి ద్వంద్వనీతి వుంది. ఇలా చెప్పడమంటే...కుల, మత విద్వేషాన్ని చిమ్మడమే.

మహనీయుల మాట

కూలి పని వల్ల కార్మికుడికి ఆస్తి ఏమైనా పోగు పడుతోందా? వీసమంత కూడా లేదు. కూలి పని పెట్టుబడిని సృష్టిస్తుంది. అంటే కూలి పని దోచుకునే ఆస్తిని పుట్టిస్తుంది. మళ్లీ తాజాగా దోచుకోడానికి కూలీలను పుట్టిస్తే తప్ప పెరగలేని ఆస్తిని సృష్టిస్తుంది.

- కారల్ మార్క్స్, ఏంగెల్స్,
కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక .

బిజెపి హఠావో.. ఢిల్లీ బచావో.. తీర్పు ఎటు?

దేశ రాజధాని మాత్రమేగాక బిజెపి భవిష్యత్తు అంచనాలపై తీవ్ర ప్రభావం చూపే ఢిల్లీ శాసనసభ ఎన్నికలు రానే వచ్చాయి. ఫిబ్రవరి 5న ఎన్నికలు, 8న ఫలితాల ప్రకటన ఎలా వుంటుందనే దానిపై దేశమంతా ప్రత్యేకాసక్తిగా ఎదురు చూస్తుంది. ఢిల్లీ రాజధాని మాత్రమే గాక వివిధ రాజకీయ శక్తుల మధ్య పోరాటంలో ఒక కీలక పాత్ర వహిస్తుంది. దీర్ఘకాలం పాటు బిజెపి పట్టులో వుండి తర్వాత కాంగ్రెస్ హ్యాట్రిక్‌లు చూసి ఆ పైన శాసనసభ వరకూ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కంచుకోటగా కనిపించిన ఢిల్లీ పయనం ఎటు? స్థానికంగానేగాక దేశ రాజకీయాల్లోనే కొత్త మలుపుగా ఏర్పడిన కొద్ది కాలంలోనే అధికార పార్టీగా మారి ఆ పైన పంజాబ్‌కూ విస్తరించిన తొలి ప్రాంతీయ పార్టీగా ఆప్ ఇక్కడ తన పట్టు నిలబెట్టుకుంటుందా? ఒక దశలో జాతీయ ప్రత్యామ్నాయంగా ప్రచారమై తర్వాత సిబిఐ, ఇ.డి కేసులలో వరుసగా సవాళ్లనెదుర్కొని పదవిని కూడా వదులుకున్న అరవింద్ కేజ్రీవాల్ ఇతర నాయకుల ప్రభావం ఇప్పుడెలా వుంటుంది? కేంద్ర పాలిత ప్రాంతంగా వుంటూనే రాష్ట్ర హోదా పొందిన ప్రత్యేక రాజ్యాంగ నిబంధనల కింద అటు మోడీ ప్రభుత్వ చెలగాటాలకు కొట్టుమిట్టాడే ఎన్‌సిఆర్‌డి (నేషనల్ క్యాపిటల్ రీజియన్-ఢిల్లీ) ప్రతిపత్తి నిలబడుతుందా? ఈ కాలంలో సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన తీర్పుల స్ఫూర్తి నిలబడేలా ప్రజల తీర్పు రావడానికి ఏం చేయాలి? ఇవన్నీ ఈ ఎన్నికలలో కీలక ప్రశ్నలుగా వున్నాయి.

తెలకపల్లి రవి



"దేశానికి ప్రతీకగా భిన్న రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలతో కూడిన ఢిల్లీని వారి తీర్పు ప్రకారం గాక తమ రాజకీయ అవసరాల మేరకు పాలించాలనుకోవడం మోడీ సర్కారు నిరంకుశత్వానికి నిదర్శనం. లిక్కర్ స్కాం అనేది ఆధారంగా తీసుకుని ఆప్ నాయకత్వం కూడా ఒక దశలో మోడీ పట్ల మెతకదనం, కాశ్మీర్ 370 రద్దుకు మద్దతు వంటి పనులు చేసినా వీటన్నిటి తర్వాత కళ్లు తెరవక తప్పలేదు. ఇండియా వేదికలో భాగస్వామి కావడం తత్ఫలితమే గానీ ఢిల్లీ ఎన్నికల్లో మాత్రం ఆప్‌కూ కాంగ్రెస్‌కు లేక మరే భాగస్వాములకూ అవగాహన, సర్దుబాట్లు జరగలేదు. ఈ సమయంలో బిజెపిని ఓడించడం, ఢిల్లీ రాజ్యాంగ ప్రతిపత్తిని కాపాడుకోవడం ప్రధాన లక్ష్యం గనక అందుకు కారణమైన బిజెపిని ఓడించడం కీలకంగా ముందుకొచ్చింది. ఎన్నికల పోరాటం కూడా దానికి తగినట్టే జరగనుంది."

ఆప్ తొలి అడుగులు

1952లో ఏర్పడిన ఢిల్లీ అసెంబ్లీ అనేక మలుపులు చూసింది. 1956లో దాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా నేరుగా రాష్ట్రపతి ఆధ్వర్యంలోకి మార్చారు. మంత్రివర్గాన్ని, శాసనసభను రద్దు చేసి మునిసిపల్ కార్పొరేషన్‌గా చేశారు. పదేళ్ల తర్వాత 1966లో ఢిల్లీకి నిర్ణయాధికారాలు లేని మెట్రోపాలిటన్ కౌన్సిల్‌గా మార్చారు. ఆ కౌన్సిల్‌గా వున్నంత కాలం అప్పటి జనసంఘం, బిజెపి/ఆరెస్సెస్‌ల ఆధిపత్యమే నడుస్తుండేది. వాజ్‌పేయి, రాజేశ్ ఖన్నా, సిఎం స్టీఫెన్ వంటి హేమాహేమీలు పోటీ చేస్తుండేవారు. 1991లో 69వ రాజ్యాంగ సవరణ ద్వారా మళ్లీ అసెంబ్లీని తీసుకురావడమే గాక ఎన్‌సిఆర్‌డిగా ప్రకటించారు. 1993 ఎన్నికల్లో బిజెపి గెలిచాక మదన్‌లాల్ ఖురానా, తర్వాత సాహెబ్ సింగ్ వర్మ బిజెపి ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఖురానా అవినీతి ఆరోపణల్లో దిగిపోయాక వచ్చిన వర్మ కూడా విమర్శలపాలు కావడంతో ఆఖరి అస్త్రంగా సుష్మా స్వరాజ్‌ను కొద్ది వారాల ముఖ్యమంత్రిని చేశారు. కానీ కాంగ్రెస్ సీనియర్ షీలా దీక్షిత్ ముందు స్వరాజ్ తట్టుకోలేకపోయారు. 1998 నుంచి 2013 వరకూ షీలా దీక్షిత్ అప్రతిహతంగా పాలించారు. అయితే కాంగ్రెస్ యుపిఎ2 వరుస కుంభకోణాల కేసులలో చిక్కిపోయాక అంతా తలకిందులైంది. సరిగ్గా ఆ అవినీతిపై పోరాటంలో అన్నా హజారేతో కలసి పనిచేసిన అరవింద్ కేజ్రీవాల్ మరికొందరు విద్యాధిక నేతలతో, మాజీ అధికారులతో కలసి ఆప్ స్థాపించారు. పౌర సమస్యల పరిష్కారం, అవినీతి నిర్మూలన వాగ్దానాలతో ప్రజల్లోకి చొచ్చుకెళ్లారు. 2013లో 28 స్థానాలతో ఆప్ పెద్ద పార్టీగా వచ్చింది. కాంగ్రెస్ 13 స్థానాలు పొందింది. కాంగ్రెస్ ఆలస్యంగా ఆప్‌కు మద్దతు ప్రకటించినా కేజ్రీవాల్ 49 రోజుల్లోనే రాజీనామా చేశారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించినా 2015లో జరిగిన శాసనసభ ఎన్నికలకు వచ్చేసరికి ఆప్ 70లో 67 సీట్లు గెలుచుకుని విజయ దుందుభి మోగించింది. కాంగ్రెస్‌కు ఒక్క స్థానం రాకపోగా బిజెపి మూడు సీట్లకు పరిమితమైంది. ఆప్ పాలనలో కొన్ని లోపాలు, అస్పష్టతలు వున్నా బిజెపి, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయంగా ప్రజల మద్దతుతో 2020లో మళ్లీ విజయం సాధించగలిగింది. కాకపోతే ఈ సారి 62 స్థానాలకు పరిమితమవగా బిజెపి బలం పెంచుకుంది. కాంగ్రెస్ ఎంత హడావుడి చేసినా ప్రజల ఆదరణ పొందలేకపోయింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం ఆధిక్యత సాధించిన బిజెపి మరీ ముఖ్యంగా ప్రధాని మోడీ ఢిల్లీని కైవశం చేసుకోవడానికి అన్ని అస్త్రాలు ప్రయోగించారు. పైగా ఈలోగా 2022లో పంజాబ్‌లోనూ ఆప్ అధికారంలోకి రావడం వారికి మరింత కంటగింపుగా మారింది.

రాజ్యాంగ ప్రతిపత్తికే చేటు

రాజ్యాంగ రీత్యా ఢిల్లీ ప్రత్యేక పరిస్థితిని ఆసరా చేసుకుని లెఫ్టినెంట్ గవర్నర్‌ను అడ్డం పెట్టుకుని అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తూ వేధించారు. పోలీసుల పహారా నుంచి గాలింపుల దాకా, ఆర్థికాంశాలు కీలక నియామకాల దాకా ప్రతిదీ లెఫ్టినెంట్ గవర్నర్ చేస్తుంటే ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి నిస్సహాయంగా చూడవలసిన పరిస్థితి కల్పించారు. దీనిపై ఆప్ ప్రభుత్వం కేసు వేయగా సుప్రీం కోర్టు కూడా రాజ్యాంగ ప్రకారం భద్రత, పర్యావరణం వంటివి తప్ప మిగిలిన విషయాల్లో ఢిల్లీ ప్రభుత్వమే నిర్ణయాత్మకమని తీర్పు చెప్పింది. దాంతో 2023 మార్చిలో రాజ్యాంగాన్ని మార్చి ప్రభుత్వమంటే లెఫ్టినెంట్ గవర్నర్ మాత్రమేనన్నట్టు సవరించారు. దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని కేజ్రీవాల్‌తో సహా అనేక మందిని అరెస్టు చేసి కేంద్ర పెత్తనమే సాగించారు. దేశానికి ప్రతీకగా భిన్న రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలతో కూడిన ఢిల్లీని వారి తీర్పు ప్రకారం గాక తమ రాజకీయ అవసరాల మేరకు పాలించాలనుకోవడం మోడీ సర్కారు నిరంకుశత్వానికి నిదర్శనం. లిక్కర్ స్కాం అనేది ఆధారంగా తీసుకుని ఆప్ నాయకత్వం కూడా ఒక దశలో మోడీ పట్ల మెతకదనం, కాశ్మీర్ 370 రద్దుకు మద్దతు వంటి పనులు చేసినా వీటన్నిటి తర్వాత కళ్లు తెరవక తప్పలేదు. ఇండియా వేదికలో భాగస్వామి కావడం తత్ఫలితమే గానీ ఢిల్లీ ఎన్నికల్లో మాత్రం ఆప్‌కూ కాంగ్రెస్‌కు లేక మరే భాగస్వాములకూ అవగాహన, సర్దుబాట్లు జరగలేదు. ఈ సమయంలో బిజెపిని ఓడించడం, ఢిల్లీ రాజ్యాంగ ప్రతిపత్తిని కాపాడుకోవడం ప్రధాన లక్ష్యం గనక అందుకు కారణమైన బిజెపిని ఓడించడం కీలకంగా ముందుకొచ్చింది. ఎన్నికల పోరాటం కూడా దానికి తగినట్టే జరగనుంది.

"ధరల భారం, నిరుద్యోగం వంటి వాటితో పాటు దేశ రాజధానిగా మౌలిక సమస్యలు, తీవ్ర కాలుష్యంపై తక్కువగా చర్చ నడుస్తుండడం ఒక విచిత్రం. బిజెపి అయితే వీటితో బంగ్లా శరణార్థులు రోహింగ్యాల రాకను ప్రధాన సమస్యగా మతపరమైన అంశాలను ముందుకు తెస్తున్నది. ఓటర్ల జాబితాలోనూ మైనార్టీలను పెద్ద ఎత్తున తొలగించారనే ఆరోపణలున్నాయి. అందుకే ఎన్నికల సంఘం వాటిని తిరస్కరించేందుకు చాలా పెనుగులాడింది. ఈ మధ్యనే రైతుల ఆందోళన పట్ల ఎలా వ్యవహరించారో చూశాం. ఢిల్లీ రాజధాని కావడంతో అక్కడ నిరసనలు తెలిపే హక్కు వంటి వాటిని కాపాడుకోవడానికి కూడా బిజెపిని ఓడించాలని ప్రతిపక్షాలు చెబుతున్నాయి. స్వయంగా మోడీనే ప్రచార బాధ్యత మీద వేసుకోవడంతో పాటు ఎనిమిది నెలలుగా ఢిల్లీ ఎన్నికలకు సన్నాహాలు చేస్తున్నారు. ఆప్‌ను ఇక సహించం, మార్పు సాధిస్తాం అన్న ఎన్నికల నినాదం ఎత్తుకున్నారు. ఇన్నిటి మధ్యనా ప్రజల తీర్పు ఎలా వుంటుందో చూడాల్సిందే."

పోటీ ఇద్దరి మధ్యేనా?

మూడు పార్టీల మధ్య పోటీ అంటున్నా వాస్తవంలో బిజెపి, ఆప్‌లకే కీలక సమరం జరుగుతుందని పరిశీలకులు భావిస్తున్నారు. 2020 ఎన్నికల్లో ఆప్‌కు 53.57 శాతం, బిజెపికి 38.5 శాతం ఓట్లు రాగా కాంగ్రెస్‌కు కేవలం 4.26 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. బిజెపి లోక్‌సభ స్థానాలన్నీ తెచ్చుకున్నా గతంలో వలెనే శాసనసభలో అది నిలుస్తుందా అనేది ప్రశ్నగా వుంది. ఇండియా వేదిక పార్టీల మధ్య తేడాలున్నా బిజెపి ఏకపక్ష దాడి నుంచి ఢిల్లీ రాజ్యాంగ స్థానాన్ని కాపాడుకోవాలన్న దానిపై ఏకాభిప్రాయం వుంది. వామపక్షాలు, సిపిఎం గట్టిగా అదే వైఖరి ప్రకటించాయి. సిపిఎం, సిపిఐ, ఎంఎల్ పార్టీలు చెరో రెండు స్థానాల్లో పోటీ చేస్తూ మిగిలిన సీట్లలో బిజెపిని ఓడించేవారికే మద్దతునివ్వాలని ప్రకటించాయి. సమాజ్‌వాది పార్టీ టిఎంసి ఆప్‌ను బలపరుస్తున్నాయి. కాంగ్రెస్ విషయానికి వస్తే ఇటీవల హర్యానా శాసనసభ ఎన్నికల్లో ఆప్‌కు కనీస స్థానాలు కేటాయించేందుకు నిరాకరించింది. తర్వాత మహారాష్ట్రలోనూ అంతే జరిగింది. తాను బలంగా వున్న చోట్ల ఇతర పార్టీలతో సీట్ల సర్దుబాటు చేసుకోకుండా తను లేని చోట మాత్రం ఇతరులు ఇవ్వాలని కోరుకోవడం ఇండియాలో భాగస్వాములు ఆమోదించడం లేదు. ఢిల్లీ వరకైతే ఆప్, కాంగ్రెస్ రెండూ వంటరిగానే వెళతామని గతంలోనే ప్రకటించాయి. ఆప్ కూడా అదే కోరుతున్నట్టు కనిపిస్తుంది. ఎందుకంటే ఢిల్లీలో సిక్కులపై సాగిన మారణకాండ బిజెపి అమ్ముల పొదిలో నిరంతరం అస్త్రంగా వుంది. ఇప్పటికీ ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్‌పై వ్యాఖ్యలతో చర్చ దారి తప్పించే ప్రయత్నం చేస్తూనే వుంటారు. తాజాగా బిజెపి మాజీ ఎంపి రమేష్ బిధూరి ఢిల్లీ రోడ్ల మరమ్మతుల సాకుతో ప్రియాంక పట్ల అభ్యంతరకరంగా మాట్లాడ్డం, ప్రస్తుత ముఖ్యమంత్రి అతిషి పైనా చవకబారు వ్యాఖ్యలు చేయడం ఇందులో భాగమే. అతిషిని అధికార నివాసం శేష్ మహల్‌లోకి వెళ్లకుండా అడ్డుకున్న బిజెపి నేతలు దానిపైనే పెద్ద ఎన్నికల చర్చ చేసి దారి తప్పించాలని పాచికలు వేస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి తమ ముఖ్యమంత్రి అభ్యర్థులెవరో చెప్పలేదు గానీ ఆప్ మాత్రం మళ్లీ కేజ్రీవాల్‌ను తేవాలన్నదే నినాదంగా చేసుకున్నది. ఇందుకోసం పంజాబ్ ముఖ్యమంత్రి మాన్‌తో సహా 70 మంది ఆప్ ఎంఎల్‌ఎలు వచ్చి ప్రచారం చేస్తున్నారు. పొలిటికల్ స్టార్టప్ లాంటి ఆప్ పదేళ్ల తర్వాత ఎలా తన స్థానం కాపాడుకుంటుందన్నదే అందరూ ఆసక్తిగా చూస్తున్న విషయం. 2027లో పంజాబ్ ఎన్నికలు వస్తాయి గనక ఢిల్లీని పోగొట్టుకుంటే అక్కడా నష్టం జరుగుతుందనే అంచనా ఆప్‌లో వుంది. వరుస ఆరోపణల తర్వాత ఆ పార్టీ కూడా కొంత ఆత్మవిమర్శ చేసుకుంటుందా లేదా అన్నది ముఖ్యమైన విషయం. ఊగిసలాటలు, అస్పష్టతలు, తొందరపాటు ప్రకటనలు మేలు చేయవని కూడా ఈ కాలంలో తేలిపోయింది.

పథకాలు, వాగ్దానాలు

కేంద్ర నిరంకుశత్వం, అక్రమ కేసులతో వేధింపులు, తమ సంక్షేమ పథకాలు కీలకంగా ఆప్ ప్రచారం చేసుకుంటుండటమే గాక కొత్త పథకాలు కూడా ప్రకటిస్తున్నది. విద్యుత్ నీటి సరఫరా, ఆరోగ్యం విద్య, మహిళల బస్సు ప్రయాణం ఉచితమన్నది వారి వాగ్దానం. దానికి తోడు ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన కింద మహిళలకు రూ.2100 సహాయం చేస్తామంటున్నది. బిజెపి కూడా ఉచిత విద్యుత్ లాంటి వాగ్దానాలు చేయడంతో పాటు తాము వస్తే ఆప్ పథకాలను రద్దు చేస్తామన్నది ప్రచారం మాత్రమేనని ఖండిస్తున్నది. ఢిల్లీ ప్రచార భారం భుజాలపై వేసుకున్న ప్రధాని మోడీ మాట్లాడుతూ అన్నీ కొనసాగిస్తామని భరోసాతో ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్యారీ దీదీ యోజన జీవన్ రేఖ పేరిట రూ.2500 ఇస్తానంటున్నది. ఇలా మొత్తంపైన వాగ్దానాలు పథకాల పోటీగా ఎన్నికలు నడుస్తున్నాయి. వాస్తవానికి మీడియాను చూసే వారికెవరికైనా ఢిల్లీ కాలుష్యం గురించిన చర్చ, తీర్పులు కనిపిస్తాయి. ధరల భారం, నిరుద్యోగం వంటి వాటితో పాటు దేశ రాజధానిగా మౌలిక సమస్యలు, తీవ్ర కాలుష్యంపై తక్కువగా చర్చ నడుస్తుండడం ఒక విచిత్రం. బిజెపి అయితే వీటితో బంగ్లా శరణార్థులు రోహింగ్యాల రాకను ప్రధాన సమస్యగా మతపరమైన అంశాలను ముందుకు తెస్తున్నది. ఓటర్ల జాబితాలోనూ మైనార్టీలను పెద్ద ఎత్తున తొలగించారనే ఆరోపణలున్నాయి. అందుకే ఎన్నికల సంఘం వాటిని తిరస్కరించేందుకు చాలా పెనుగులాడింది. ఈ మధ్యనే రైతుల ఆందోళన పట్ల ఎలా వ్యవహరించారో చూశాం. ఢిల్లీ రాజధాని కావడంతో అక్కడ నిరసనలు తెలిపే హక్కు వంటి వాటిని కాపాడుకోవడానికి కూడా బిజెపిని ఓడించాలని ప్రతిపక్షాలు చెబుతున్నాయి. స్వయంగా మోడీనే ప్రచార బాధ్యత మీద వేసుకోవడంతో పాటు ఎనిమిది నెలలుగా ఢిల్లీ ఎన్నికలకు సన్నాహాలు చేస్తున్నారు. ఆప్‌ను ఇక సహించం, మార్పు సాధిస్తాం అన్న ఎన్నికల నినాదం ఎత్తుకున్నారు. ఇన్నిటి మధ్యనా ప్రజల తీర్పు ఎలా వుంటుందో చూడాల్సిందే.

★

మనం గుర్తించని మహా శాస్త్రవేత్త

ఎస్. వెంకట్రావు



నేడు యల్లాప్రగడ సుబ్బారావు 130వ జయంతి

"మానవాళికి ఉపయోగపడే ఇంత గొప్ప పరిశోధనలు చేసిన సుబ్బారావు అవి ప్రజలకు ఉపయోగ పడాలనుకున్నాడే గాని వాటికి పేటెంట్లు ఆశించలేదు. అలా ఆశించి ఉంటే ఆయన శతకోటీశ్వరుడై ఉండవాడు. అలాగే ఆయన ఎటువంటి గుర్తింపును కూడా ఆశించలేదు. నిజానికి గుర్తింపు కోసం తాపత్రయపడడం ఆయన నైజం కాదు. "ఈ శతాబ్దానికి చెందిన ఒక గొప్ప వైద్య ఆలోచనాపరుడు" అని సుబ్బారావు చనిపోయినప్పుడు ఆయన నుద్దేశించి హెరాల్డ్ ట్రిబ్యూన్ వ్యాఖ్యానించింది."

ఆయన మానవ శరీరంలో విటమిన్ బి నిర్వహిస్తున్న అత్యంత కీలకమైన పాత్రను కనుగొన్నాడు. దాన్ని గుర్తించడమే కాదు, వెలికితీసి కృత్రిమంగా తయారు చేయడానికి మార్గం సుగమం చేశాడు. విటమిన్ బి ని ప్రజారోగ్యం కోసం ఇప్పటికీ ప్రపంచం ఉపయోగిస్తోంది. ఆయన పరిశోధన విటమిన్-12 తయారీకి దారితీసింది. దాన్ని కూడా నేడు ప్రపంచ వ్యాపితంగా విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఆయన ఈ రోజు క్యాన్సర్ చికిత్సలో ముఖ్యంగా పిల్లల్లో వచ్చే ల్యుకేమియా చికిత్సలో కీలకమైన మెథోట్రెగ్జేట్ ఔషధాన్ని రూపొందించాడు. ఆయన ఉష్ణ మండలాల్లో దోమకాటు వల్ల వచ్చే బోదకాలు వ్యాధిని నయం చేసే మందు డిఇథైల్‌కార్బమజైన్‌ను కనుగొన్నాడు. ప్రపంచ వ్యాపితంగా బోదకాలు వ్యాధి నివారణలో ఇది అమోఘంగా పనిచేసింది. అన్నిటికీ మించి యాంటీబయాటిక్స్ తయారీలో ఆయన కృషి నేటికీ ఏనాటికీ ప్రపంచం ఆయనకు రుణపడి ఉంటుంది. విభిన్న రకాల బ్యాక్టీరియా వ్యాధులను నయం చేసే మందుల్లో ఉపయోగించే టెట్రాసైక్లిన్ అభివృద్ధిలో కీలక పాత్ర నిర్వహించాడు. ఇంత గొప్ప పరిశోధనలు చేసి మానవాళి ఆరోగ్యానికి మహోపకారం చేసిన ఆ వ్యక్తి డా॥యల్లాప్రగడ సుబ్బారావు మన ఆంధ్రుడనీ, భీమవరంలో పుట్టి ప్రాథమిక చదువులు చదివి, మద్రాసులో ఉన్నత విద్యనభ్యసించి, అమెరికా వెళ్లి గొప్ప పరిశోధనలు చేసి ప్రపంచ ప్రజలకు కలకాలం ఉపయోగపడే పరమౌషధాలు తయారీకి తోడ్పడ్డాడనీ చాలా తక్కువ మందికే తెలుసు. నిజానికి యల్లాప్రగడ సుబ్బారావు చేసిన పరిశోధనలు, ఆయన కనుగొన్న ఆవిష్కరణలకన్నా తక్కువ చేసిన వారికి నోబెల్ బహుమతులు లభించాయి. ఆయన కన్నా తక్కువ కృషి చేసిన వారికి మన దేశంలో మరణానంతర భారత రత్న బిరుదులు లభించాయి. కానీ సుబ్బారావు పరిశోధనా ఫలితాలు నేటికీ అనుభవిస్తున్న ప్రపంచం గానీ, ఆయన భారతీయుడై పుట్టినందుకు మన దేశం గానీ ఆయనకు తగిన గుర్తింపు నివ్వలేదు. కారణం ఏమై ఉండొచ్చు?

బహుశా యల్లాప్రగడ సుబ్బారావు భారతీయ సంతతికి చెందిన శాస్త్రవేత్త గనుక వందేళ్ల క్రితం పశ్చిమ దేశాల్లో నెలకొన్ని ఉన్న వివక్ష ఆయనకు నోబెల్ బహుమతిని దూరం చేసి ఉండవచ్చు, ఆయన భారత్‌లో పుట్టినా అమెరికాలో పరిశోధనలు చేశారు కాబట్టి మన దేశం ఆయనను విస్మరించి ఉండవచ్చు. కానీ ప్రపంచ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడ్డంలో చేసిన పరిశోధనలు, ఆవిష్కరణలకుగాను ఆయన సర్వ మానవాళికీ ప్రాత:స్మరణీయుడుగా నిలిచిపోతాడు.

ఈ రోజు యల్లాప్రగడ సుబ్బారావు 130వ జయంతి. ఆయన భీమవరం పట్టణంలో 1895 జనవరి 12వ తేదీన జన్మించి 1948 ఆగస్టు 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో 53వ ఏట కన్నుమూశారు. కేవలం 53 ఏళ్ల లోనే ఆయన అన్ని విజయాలు సాధించారంటే ఇంకా నిండు జీవితం గడిపి ఉంటే ఇంకా ఎన్ని గొప్ప ఆవిష్కరణలు చేసేవాడో కదా!

సుబ్బారావు తండ్రి పేరు జగన్నాథం. చిరు ఉద్యోగిగా రిటైర్ అయ్యాడు. దాంతో సుబ్బారావు తల్లి పట్టుబట్టి రాజమండ్రికి పంపించి మెట్రిక్యులేషన్ చదివించింది. ఫెయిలయ్యాడు. ఇంతలో తండ్రి మరణించాడు. తల్లి పట్టుదలతో కొడుకు చదువు కోసం పుస్తెలు అమ్మి మద్రాసుకు పంపించింది. మద్రాసు హిందూ ఉన్నత పాఠశాలలో చేరి, చదువులో ముందడుగు వేశాడు. మద్రాసు ఇండియన్ మెడికల్ కాలేజీలో ఎల్.ఐ.ఎం చేసి, కార్పొరేషన్ ఆయుర్వేద హాస్పటల్‌లో నెలకు అరవై రూపాయల జీతం మీద పని చేశాడు. విదేశాలకు వెళ్లి పరిశోధనలు చేయాలని వైద్య శాస్త్రాన్ని శోధించి, పరిశోధించి అనేక రహస్యాలను వెలికి తీయాలనే దృఢమైన కాంక్షతో అమెరికా వెళ్లి హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో చేరి పరిశోధనలు చేపట్టాడు. ఆయన భార్య పేరు శేషగిరి. మామ కస్తూరి సూర్యనారాయణ మూర్తి, సుబ్బారావు ఉన్నత చదువులకు ఆర్థికంగా సహకరించారు.

హార్వర్డ్‌లో యల్లాప్రగడ సుబ్బారావు ఆవిష్కరణల పరంపర 1925లో ప్రారంభమైంది. సైరస్ ఫిస్కే అనే శాస్త్రవేత్తతో కలిసి ఆయన మానవ శరీరంలోని ద్రవంలో భాస్వరం ఎంత ఉందో కనుగొనే పద్ధతిని కనిపెట్టాడు. దీన్ని అప్పటి నుండి ఫిస్కే-సుబ్బారావు పద్ధతిగా పేర్కొంటున్నారు. తరువాత 1927లో ఫాస్ఫోక్రియాటైన్, 1929లో అడినోసిన్ ట్రైఫాస్ఫేట్ (ఎటిపి)లను ఆయన కనుగొన్నాడు. 1930లో ఆయన హార్వర్డ్ నుండి పిహెచ్‌డి పొందాడు. 1940 వరకు హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో టీచింగ్ ఫెలోగా పనిచేశారు. తరువాత లెడెర్లె లాబరేటరీలో రిసెర్చ్ అసోసియేట్ డైరెక్టర్‌గా చేరి, 1942లో దాని డైరెక్టర్ అయ్యారు.

ఈ కాలంలో ఆయన వైద్య రంగానికి సంబంధించిన నాలుగు అతి ముఖ్యమైన పదార్థాలను కనుగొన్నాడు. వాటిలో మొదటిది, టెట్రాసైక్లిన్ యాంటీ బయోటిక్స్‌లో మొదటిదైన ఆరియోమైసిన్. తరువాత 1947లో బోదకాలు నయం చేసే హెట్రాజన్ (డైథీలెర్బామాజైన్ సిట్రేట్) కనుగొన్నాడు. 65 ఏళ్ల తరువాత ఇప్పటికీ ఈ మందును వాడుతున్నారు. తరువాత ఆయన కనుగొన్న మూడోది, విటమిన్-బి (ఫోలిక్ యాసిడ్). తరువాత ఆయన పరిశోధనలు విటమిన్-బి కనుగొనే వరకు వచ్చాయి. కానీ వాస్తవంగా ఆయన పరిశోధనలపై ఆధారపడి తరువాత దాన్ని కనుగొన్నారు. నాల్గవది, శరీర కణాల పెరుగుదలను నిలువరించి క్యాన్సర్‌ను నయం చేయగల అమినోప్టెరిన్‌ను ఆయన కనుగొన్నాడు.

యల్లాప్రగడ సుబ్బారావు కనుగొన్న ఈ మందులన్నీ దశాబ్దాలు గడిచిపోయినా నేటికీ ఉపయోగంలో ఉన్నాయంటే ఆయన ఆవిష్కరణల విశిష్టత అర్థమవుతుంది. ఇవే కాకుండా ఆయన కనుగొన్న విషయాలు చాలా ఉన్నాయి.

మానవాళికి ఉపయోగపడే ఇంత గొప్ప పరిశోధనలు చేసిన సుబ్బారావు అవి ప్రజలకు ఉపయోగ పడాలనుకున్నాడే గాని వాటికి పేటెంట్లు ఆశించలేదు. అలా ఆశించి ఉంటే ఆయన శతకోటీశ్వరుడై ఉండవాడు. అలాగే ఆయన ఎటువంటి గుర్తింపును కూడా ఆశించలేదు. నిజానికి గుర్తింపు కోసం తాపత్రయపడడం ఆయన నైజం కాదు. "ఈ శతాబ్దానికి చెందిన ఒక గొప్ప వైద్య ఆలోచనాపరుడు" అని సుబ్బారావు చనిపోయినప్పుడు ఆయన నుద్దేశించి హెరాల్డ్ ట్రిబ్యూన్ వ్యాఖ్యానించింది.

వైద్య రంగంలో యల్లాప్రగడ సుబ్బారావు స్ఫూర్తి మంతమైన కృషినీ, విజయాలనూ నేటి తరం యువతకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

★

జనవాక్యం

...వచ్చేది పుణ్యం కాదు అంటు రోగాలు

జనవరి 13 నుండి ప్రయాగలో 45 రోజుల పాటు మహా కుంభమేళా జరుగుతుంది. 40 కోట్ల మంది భక్తులు వస్తారు. 'పుష్కరాలలో మునిగి పుణ్యం సంపాదించుకోండి' అంటూ తెగ ప్రచారం జరుగుతున్నది. లక్షలాది మంది ప్రజలు నీళ్ళలో మునిగితే వచ్చేది పుణ్యం కాదు. అంటు రోగాలన్న విషయం గుర్తుంచుకోవాలి. ఎందుకంటె నీళ్లలో మునిగినపుడు, మనం స్నానం చేస్తున్నపుడు సహజంగా మూత్రం వదులుతాం. అది జీవ లక్షణం. మరి పుష్కరాలలో అన్ని లక్షల మంది మునిగినపుడు పరిస్థితి ఏంటి? అన్ని లక్షల మందికి టాయిలెట్లు కూడా ఉండవు. మరి నీళ్ళలో మునిగినపుడు ఆ నీళ్ళు తప్పని పరిస్థితుల్లో నోట్లోకి పోతాయి. అది పవిత్రమా! అలాగే అఘోరీలు కూడా లక్షలమంది మునుగుతారు. కనుక పుష్కరాలలో మునిగి అంటురోగాలు తెచుకోవద్దని మనవి. పైగా పుష్కరాలలో మునిగితే పుణ్యం వస్తుందని ప్రభుత్వాలు ప్రచారం చెయ్యటం రాజ్యాంగ విరుద్ధం.

- నార్నె వెంకట సుబ్బయ్య

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

నేడు పుస్తక మహోత్సవం ముగింపు

- ఆకట్టుకున్న స్టాళ్లు
- తగ్గని ఆదరణ



ప్రజాశక్తి -విజయవాడ

నగరంలోని మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 35వ విజయవాడ పుస్తకమహోత్సవం ఆదివారంతో ముగియనుంది. గత తొమ్మిది రోజులుగా మంచి ప్రజాదరణతో మహోత్సవం సాగింది. పలువురు యువ రచయితలు రాసిన పుస్తకాలతోపాటు వర్తమాన అంశాలపై రాసిన పుస్తకాలు, పిల్లల పుస్తకాలు బాగా అమ్ముడుపోయాయని ప్రచురణకర్తలు చెబుతున్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యాన ప్రతి ఏటా నగరంలో ఈ పుస్తక మహోత్సవం నిర్వహిస్తున్నారు. చారిత్రాత్మక విజయవాడ స్వరాజ్య మైదానం, ఆ తర్వాత ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ఈ ఏడాది ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతించడంతో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఎక్కువమంది పాఠకులు, వీక్షకులు, సాహితీ అభిమానులు, అన్ని తరగతుల వారూ పెద్దసంఖ్యలో హాజరవుతున్నారు.

ఈనెల రెండో తేదీన ప్రారంభమైన ఈ పుస్తక మహోత్సవం ఆదివారంతో ముగియనుంది. రాష్ట్రానికి చెందిన ప్రచురణకర్తలే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ప్రచురణ సంస్థలు, ప్రఖ్యాత విశ్వ విద్యాలయాలు, విదేశీ ప్రచురణ సంస్థలు సైతం ఈ పుస్తక మహోత్సవంలో తమ స్టాళ్లను ఏర్పాటు చేశాయి. సాహిత్య అకాడమీ, నేషనల్ బుక్ ట్రస్ట్ తదితర ప్రభుత్వ విభాగాలకు చెందిన స్టాళ్లు పాఠకులను ఆకట్టుకుంటున్నాయి. 1989లో నగరానికి చెందిన ప్రచురణకర్తలు నేషనల్ బుక్ ట్రస్ట్ సహకారంతో తొలిసారిగా 89 స్టాళ్లతో తొలిసారిగా పుస్తక మహోత్సవం నిర్వహించారు. ఆ తరువాత అది 370 స్టాళ్ల స్థాయికి చేరింది. 35వ పుస్తక మహోత్సవంలో మొత్తం 270 స్టాళ్లు ఏర్పాటు చేశారు. చిన్న పిల్లల పుస్తకాల నుంచి పెద్దల వరకూ అందరికీ ఉపయోగపడే అనేక రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. పుస్తక మహోత్సవంపై ప్రజాశక్తి శనివారం పలువురిని పలకరించింది. రతన్‌టాటా ప్రతిభా వేదికపై విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచే అనేక పోటీలు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహించినట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు గువ్వ మహేష్ తెలిపారు. ఇంట్లో అందుబాటులో ఉండే వస్తువులతో సైన్స్ ప్రయోగాలు ఎలా చేయాలో పిల్లలకు అవగాహన కల్పించామని, మ్యాజిక్‌లోని లాజిక్ లాంటి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ ఆలోచనలు పెంచేలా గాజు పెంకులపై నడిపించడం, మేకుల కుర్చీ, మేజిక్ కాయిన్ బాక్స్ లాంటి వినూత్న ప్రయోగాలతో పాటు టెలిస్కోప్‌తో ఖగోళంలో జరిగే అద్భుతాలను వీక్షించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సాహిత్య అకాడమీ బెంగళూరు రీజనల్ కార్యాలయం ప్రతినిధి శశ్వత్ వాజ్‌పేయి మాట్లాడుతూ హైదరాబాద్‌తోపాటు విజయవాడలో కూడా పుస్తకాలకు మంచి ఆదరణ ఉందన్నారు. అజు పబ్లికేషన్స్‌కు చెందిన మల్లికార్జున్ మాట్లాడుతూ 'అమ్మడైలో' కొన్ని 'పేజీలు' నవల ఇప్పటికైనా లక్షకు పైగా కాపీలు అమ్ముడుపోయాయన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత వేంపల్లె షరీఫ్ మాట్లాడుతూ పుస్తక మహోత్సవంలో వివిధ సబ్జెక్టు అంశాలతోపాటుగా సాహిత్య పుస్తకాలకు మంచి ఆదరణ లభిస్తోంది. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడు కె.లక్ష్మయ్య మాట్లాడుతూ పుస్తక మహోత్సవానికి ఊహించని స్థాయిలో స్పందన లభిస్తోందన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మనోహర్ నాయుడు మాట్లాడుతూ సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు వాడుతున్నా పుస్తకాల కొనుగోళ్లు తగ్గలేదన్నారు.

2 గంటల్లో ఇళ్లు వదిలి పారిపోయిన పిల్లల ఆచూకీ

- తల్లిదండ్రులకు పోలీసుల అప్పగింత

ప్రజాశక్తి-డి.హీరేహాల్ (అనంతపురం)

తల్లిదండ్రులు మందలించారన్న మనస్థాపంతో నలుగురు మైనర్లు ఇళ్లు వదిలి పారిపోయారు. రెండు గంటల్లోపు పిల్లల ఆచూకీని పోలీసులు కనుగొని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మండలంలోని జాజరకల్లు గ్రామానికి చెందిన నలుగురు మైనర్లు తల్లిదండ్రులు తిట్టారన్న కోపంతో శనివారం ఉదయం 11 గంటల సమయంలో పారిపోయారు. తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదు అందుకున్న పోలీసులు ప్రత్యేక గాలింపు బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కర్ణాటకలోని హులిగి గ్రామంలో పిల్లలు ఉన్నట్లు గుర్తించి, ఘటనా స్థలానికి చేరుకుని అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. అనంతరం తల్లిదండ్రులు, బంధువులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పిల్లలను అప్పగించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
A Government of India Undertaking
అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 6(2)/8(6) ప్రకారం)

వీరికి : ఋణగ్రహీతలు: 1. మెస్సర్స్ ముద్ర కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి తియ్యగూర వెంకటరత్నం, డి.నెం.10-2, చల్లావారిపాలెం, గుంటూరు - 522005. 2. శ్రీమతి తియ్యగూర వెంకటరత్నం, భర్త : వేమారెడ్డి, డోర్ నెం.52, చిన్న బజార్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు - 522005. హామీదారులు: 3. శ్రీ తియ్యగూర వేమారెడ్డి, తండ్రి : కృష్ణారెడ్డి, డి.నెం.52, చిన్న బజార్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు - 522005. 4. శ్రీ తియ్యగూర కృష్ణారెడ్డి, తండ్రి : వేమారెడ్డి, డి.నెం.52, చిన్న బజార్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు - 522005. 5. శ్రీ తియ్యగూర ఉదయ లక్ష్మి నరసింహారెడ్డి, తండ్రి : వేమారెడ్డి, డి.నెం.52, చిన్న బజార్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు - 522005.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకు వారికి మెస్సర్స్ ముద్ర కాటన్ ట్రేడర్స్ వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001 వారి సెక్యూర్డ్ క్రెడిటార్ మీరు బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం తేది.03.10.2019న డిమాండ్ నోటీసును జారీ చేసినారు. నిర్దేశించిన సమయంలో, నిర్ణీత వ్యవధిలో మీరు నోటీసులో పేర్కొన్న బకాయిని చెల్లించడంలో విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6/8తో చదివే చట్టంలోని సెక్షన్ 13 (4) ప్రకారం స్థిరాస్తులను తేది.08.01.2020న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనంగా స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించలేదు. కావున ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తులను విక్రయించడం కొరకు బహిరంగ ఇ-వేలం నిర్వహిస్తారు. ఇ-వేలం యొక్క తేది మరియు సమయం, ఆస్తి రిజర్వు ధర మరియు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కావున, మీరు బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటు బ్యాంక్‌కు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకంపై తదుపరి చర్యలు తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చు.

ఆస్తి షెడ్యూలు

తనఖాగా ఉంచిన స్థిరాస్తుల వివరములు దిగువ తెలుపబడినవి:
ఆస్తి-1: గుంటూరు, అంకిరెడ్డిపాలెం, టొయాటో షో రూమ్ వెనుక, అంకిరెడ్డిపాలెం యొక్క డి.నెం.లు 674, 676 వద్ద ఎ.0.83 సెంట్లు లేదా 4017.20 చ॥గ॥లు విస్తీర్ణం గల వ్యవసాయేతర ఖాళీ స్థలం. డాక్యుమెంట్ నెం.5558/2004, తేది.09.09.2004. హద్దులు : తూర్పు : డొంక, దక్షిణం : తియ్యగూర గజేంద్రరెడ్డి గారి భూమి, పడమర : దేవగిరి పిచ్చిరెడ్డి మరియు ఇతరుల భూమి, ఉత్తరం: తియ్యగూర ధనలక్ష్మి గారి భూమి.

తేది : 08-01-2025
ప్రదేశం: విజయవాడ
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం క్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏడు రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలు ఈ నెల 17వ తేదీన ముగియనున్నాయి. ఉదయం 8:45 నుంచి ఆలయ ప్రాంగణంలో ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలను ఆగమ శాస్త్రానుసారం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మల్లికార్జున స్వామికి విశేష అర్చనలు, భ్రమరాంబ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నీట మునిగి ఐదుగురు యువకుల మృతి

- ఇద్దరికి తప్పిన ప్రమాదం
- తెలంగాణ సిద్దిపేట జిల్లాలో విషాదం
- గజ ఈతగాళ్లతో మృతదేహాలు వెలికితీత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రం కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వెళ్లిన యువకులు కొండపోచమ్మ సాగర్‌లో ఈతకు దిగి ఐదుగురు యువకులు మృతి చెందారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలోని కొండ పోచమ్మ సాగర్ వద్ద శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌కు చెందిన ఏడుగురు యువకులు.. గైరా ధనుష్ (18), గైరా లోహిత్(17) అన్నదమ్ములు, దినేశ్వర్ (17), సాహేల్ దిఫక్ సుతార్ (19), ఉప్పల జతీన్ (17), కొమారి మృగాంక్ (17) ఎండీ ఇబ్రహీం(20) శనివారం ఉదయం 8:30 గంటలకు సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్నను దర్శించుకొని వస్తామని ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పి బయలు దేరారు. మార్గమధ్యలో తూంకుంట వద్ద టిఫిన్ చేసి మర్కుక్‌లోని కొండపోచమ్మ సాగర్ వద్దకు చేరుకొని ఈత కొట్టేందుకు ఏడుగురు నీటిలోకి దిగారు. ఈ క్రమంలో సెల్ఫీలు దిగుతుండగా ఐదుగురు ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతయ్యారు. వారిలో గైరా ధనుష్, గైరా లోహిత్, దినేశ్వర్, సాహేల్ దిఫక్ సుతార్, ఉప్పల జతీన్ మృతిచెందారు. ప్రమాదం నుంచి బయటపడ్డ మృగాంక్, ఎండీ ఇబ్రహీం.. సాగర్ పరిసర ప్రాంతంలో ఉన్న రైతులకు సమాచారం చేరవేశారు.

వారు వచ్చేసరికి ఐదుగురు నీట మునిగారు. దాంతో పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్లను రప్పించి యువకుల కోసం గాలింపుచర్యలు చేపట్టారు. ఏడు గంటల పాటు శ్రమించి ఐదు మృతదేహాలను బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గజ్వేల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాగా, ఘటన విషయం తెలుసుకున్న సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, గజ్వేల్ బిఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి.. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మిడ్ కార్పొరేట్ బ్రాంచి - గుంటూరు
इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD
డి.నెం.10-1-1, 2వ ఫ్లోర్, 1వ లైను, సాంబశివపేట, నాజ్ సెంటర్, గుంటూరు-522001. ఫోన్: 0863-2222612 / 2222613,
Email: MCB.GUNTUR@indianbank.co.in

స్వాధీనతా ప్రకటన [రూల్-8(1) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి ఋణగ్రహీత / డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు: 1) మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఋణగ్రహీత/తనఖాదారు), 2) శ్రీ లంకా రఘురామిరెడ్డి (మేనేజింగ్ డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 3) శ్రీమతి లంకా దుర్గాదేవి (డైరెక్టర్ / హామీదారు), 4) శ్రీ పఠాన్ జాఫర్ ఖాన్ (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 5) శ్రీమతి సంకటి శివ పార్వతీ (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 6) శ్రీమతి వజ్రాల వీరమ్మ (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 7) శ్రీ సంకటి దినేష్‌రెడ్డి (హామీదారు / తనఖాదారు), 8) శ్రీ సంకటి సుబ్బారెడ్డి (హామీదారు / తనఖాదారు), 9) శ్రీ సంకటి అమర్‌నాద్‌రెడ్డి (హామీదారు / తనఖాదారు), 10) శ్రీ లంకా ఆదినారాయణరెడ్డి (హామీదారు / తనఖాదారు) వార్ల నుండి MCB గుంటూరు బ్రాంచి వారికి 29-06-2024 తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయి రూ.60,42,27,850/- (అక్షరాల అరవై కోట్ల నలభై రెండు లక్షల ఇరవై ఏడు వేల ఎనిమిది వందల యాభై రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీతో సహా నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ ది.29.06.2024 న డిమాండ్ నోటీసు జారీ చేసినారు.

పైన పేర్కొన్న ఋణగ్రహీతలు / డైరెక్టర్లు / హామీదారులు / తనఖాదారులు నోటీసులో పేర్కొన్న బకాయిసొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతలకు / డైరెక్టర్లకు / హామీదారులకు / తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్షన్ 13(4) ననుసరించి రూల్ 8 & 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని 10 జనవరి 2025 న స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకాన్ని, ముఖ్యముగా ఋణగ్రహీతలకు / డైరెక్టర్లకు / హామీదారులకు / తనఖాదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితోఎవ్వరు ఎట్టిలావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలైనను 03-01-2025 తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయి రూ.60,31,51,717/- (అక్షరాల అరవై కోట్ల ముప్పై ఒక్క లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వ్యయాలు మొ॥నవి ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జికి లోబడి ఉంటాయి. ''సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతకు విన్నవించటమైనది''.

గమనిక: సాంకేతిక కారణాల వల్ల ది.04-11-2024, 07-11-2024 మరియు 08-11-2024 తేదీనాటి స్వాధీనం ప్రకటనలను ఉపసంహరించుకోవడమైనది. SARFAESI చట్టం కింద ప్రొసీడింగ్‌తో సహా చట్టబద్ధంగా కొనసాగే బ్యాంకుల హక్కుకు ఎటువంటి భంగం కలిగించదని దయచేసి గమనించగలరు.

స్థిరాస్తి యొక్క వివరములు

ఆస్తి వివరణ: హైదరాబాద్, పంజాగుట్ట, సర్వే నెం.116, మొత్తం ప్రెమిసెస్ నెం.8-2-87/88/89 నందు మొత్తం 506 చ॥గ॥ లేదా 423.23 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 50 చ॥గ॥ లేదా 41.82 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు మొత్తం స్థలములో Separate M.C.H. No.8-2-87 to 89/302 కలిగిన ''శ్రీనివాస ప్లాజా'' మూడవ అంతస్తులో యల్.రఘురామిరెడ్డి & యస్.శివపార్వతీ & పి జాఫర్ ఖాన్ పేరునగల 1200 చ.అ. (కామన్ ఏరియా కలుపుకొని) విస్తీర్ణములోని ఫ్లాట్ నెం.302 మరియు కార్ పార్కింగ్ ఏరియాతో సహా యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: శూన్యాకాశము; దక్షిణం: శూన్యాకాశము; పడమర: మెట్లు, లిఫ్ట్ & ఫ్లాట్ నెం.301; ఉత్తరం: శూన్యాకాశము.

తేది: 10.01.2025, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)
IDFC FIRST Bank
సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్ఎమ్ టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధం- IV (రూల్ 8(1))
స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, తేది: 31.08.2024 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. పిలువబడిన రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు 1. గొల్ల ధనూజ, 2. గొల్ల రాజు, లను నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న మొత్తం రూ.10,16,670.26/- (పది లక్షల పదహారు వేల ఆరు వందల డెభై రూపాయల ఇరవై ఆరు పైసలు మాత్రమే) 31.08.2024 నాటికి పేర్కొన్న నోటీసు రసీదు తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని 08 జనవరి, 2025న లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. [illegible]

స్థిరాస్తుల వివరణ

[illegible]

తేది : 08.01.2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
రుణ ఖాతా నం. : 95028337
సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)

కోవిడ్ సమయంలో బైడెన్ ప్రభుత్వం తీవ్ర ఒత్తిళ్లు

- మెటా సిఇఒ జుకర్‌బర్గ్

వాషింగ్టన్ : జో బైడెన్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వంపై మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ దుష్ప్రభావాల గురించి పోస్టులు తీసేయాలని ఒత్తిడి చేసిందన్నారు. 'ద జో రోగన్ ఎక్స్‌పీరియన్స్' పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన ఈ మేరకు స్పందించారు. 'బైడెన్ ప్రభుత్వం కోవిడ్ టీకాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నప్పుడు ఈ పరిస్థితి ఎక్కువగా కనిపించింది. వ్యక్తిగతంగా నేను టీకాలకు అనుకూలంగా ఉంటాను. వాటివల్ల ప్రతికూలత కంటే సానుకూల ఫలితాలే ఉంటాయి. అయితే కోవిడ్ టీకాలను తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్న వేళ.. వాటి గురించి వినిపించిన వాదనలను సెన్సార్ చేయడానికి ప్రయత్నించారని నాకు అనిపించింది. వ్యాక్సిన్‌లతో సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని చెప్పే పోస్టులన్నీ తీసేయాలని, తన సామాజిక మాధ్యమంలో అభ్యంతరకరంగా పరిగణించిన కంటెంట్‌ను సెన్సార్ చేయాలని వైట్‌హౌస్ సిబ్బంది నుంచి ఒత్తిడి వచ్చింది. అదంతా హాస్యాస్పదంగా ఉండటమే కాక, అలా చేయకూడదని నాకు అనిపించేది' అని జుకర్‌బర్గ్ తెలిపారు. టైటానిక్ నటుడు లియోనార్డో డికాప్రియోపై వచ్చిన మీమ్ కూడా వారు తీసేయమన్న పోస్టుల్లో ఒకటని పేర్కొన్నారు. వ్యాక్సిన్ దుష్ప్రభావాలతో కొన్ని సంవత్సరాల తర్వాత ప్రజలు పరిహారం పొందుతారేమో అన్నట్టుగా ఉన్న ఆ మీమ్ వైరలైంది. అలాగే నకిలీ, హానికర సమాచార వ్యాప్తి కట్టడి కోసం అనుసరిస్తోన్న సెన్సార్‌షిప్ విధానాల్లో మెటా మార్పులు చేసినట్లు ఇటీవల జుకర్‌బర్గ్ ప్రకటించారు. 'సెన్సార్‌షిప్ అధిక స్థాయిలో ఉన్న పరిస్థితికి చేరుకున్నాం. ప్రస్తుతం మేం మా తప్పులను తగ్గించుకోవడంపై దృష్టిపెడతాం. మా విధానాలను సరళీకరించి, మా ప్లాట్‌ఫాంలలో స్వేచ్ఛ, భావవ్యక్తీకరణను పునరుద్ధరించే దిశగా చర్యలు తీసుకుంటాం' అని జుకర్‌బర్గ్ ఓ వీడియో విడుదల చేశారు. జుకర్‌బర్గ్ ప్రకటన వెలువడగానే ట్రంప్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సానుకూలంగా స్పందించిన సంగతి తెలిసిందే.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
A Government of India Undertaking
అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 6(2)/8(6) ప్రకారం)

వీరికి : ఋణగ్రహీతలు: 1. మెస్సర్స్ కస్తూరి కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, [illegible]

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంకు వారికి మెస్సర్స్ కస్తూరి కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001 వారి సెక్యూర్డ్ క్రెడిటార్ మీరు బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం తేది.01.04.2021న డిమాండ్ నోటీసును జారీ చేసినారు. [illegible] సెక్షన్ 13 (4) ప్రకారం స్థిరాస్తులను తేది.15.11.2021న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

[illegible]

ఆస్తి షెడ్యూలు

తనఖాగా ఉంచిన స్థిరాస్తుల వివరములు దిగువ తెలుపబడినవి:
[illegible]

తేది : 08-01-2025
ప్రదేశం: విజయవాడ
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

'అనంత' కార్పొరేషన్‌లో పాలన గాలికి

కమిషనర్, అదనపు కమిషనర్, ఏసిపి దీర్ఘకాలిక సెలవులు

టౌన్ ప్లానింగ్‌లో కీచులాటలు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం కార్పొరేషన్‌లో అధికారులు ఒకరి తర్వాత ఒకరు బదిలీపై వెళ్తుండడంతో మినిస్టీరియల్ విభాగం దిక్కుతోచని స్థితిని ఎదుర్కొంటోంది. అత్యవసరమైన ఫైళ్లపై సంతకాలు చేసేవారు లేకపోవటంతో కాంట్రాక్టర్లు గందరగోళ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి వర్క్ ఆర్డర్లు, అగ్రిమెంటు పనులు స్తంభించిపోతున్నాయి. ఇటీవల మేనేజర్ సతీష్ కుమార్ సైతం పెనుగొండ నగర పంచాయతీ ఎఫ్‌ఎసి కమిషనర్‌గా నియమించారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్పొరేషన్ పరిపాలన విభాగాన్ని నడిపించే సారథి కరువయ్యారు. మున్సిపల్ ఆర్‌డి సూచనలతో డిప్యూటీ కమిషనర్‌గా వెంకటేశ్వర్లు, ఇన్‌ఛార్జి మేనేజర్‌గా రెవెన్యూ ఆఫీసర్ లక్ష్మీదేవికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు సైతం హిందూపురం కమిషనర్‌గా బదిలీపై వెళ్తారని ఉద్యోగ వర్గాలు చర్చ నడుస్తోంది.

కార్పొరేషన్‌లో ముఖ్య అధికారులందరూ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో నగరాభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతోంది. కార్పొరేషన్‌కు ప్రధాన ఆదాయ వనరైనా టౌన్ ప్లానింగ్ విభాగంలో ముగ్గురు మహిళా అధికారులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. వీరి ముగ్గురి మధ్యన కూడా సయోధ్య నామమాత్రంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలే ఉద్యోగోన్నతిపై ధర్మవరం మున్సిపాల్టీకి బదిలీపై వెళ్లిన టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ దుర్గాంజలి పది రోజులు గడవకనే రెండు నెలల ఆన్ డ్యూటీపై కార్పొరేషన్‌కు వచ్చేశారు. ఇన్‌ఛార్జి అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా బాధ్యతలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శిరీషా ఆరోగ్యం సరిగాలేకపోవడం కూడా విధులపై ప్రభావం చూపుతోంది. టౌన్ ప్లానింగ్ విభాగంకు సంబంధించి దుర్గాంజలి గర్భిణి కావడంతో కార్యాలయం విధులకే పరిమితం కావాలని కమిషనర్ రామలింగేశ్వర్ సూచించారు. దీనిపై ఇన్‌ఛార్జి అసిస్టెంట్ సిటీ ప్లానర్ శిరీష డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్‌కు లేఖ రాసి టిపిఎస్ దుర్గాంజలి ఒక్కరే ఉన్నందున లాగిన్ పంపాలని కోరడం వివాదాన్ని రాజేసినట్లు తెలుస్తోంది. కాగా ఈ విభాగంలో జరిగే ప్రతి వ్యవహారాన్ని ఒకరు నియోజకవర్గం ముఖ్య నేత దృష్టికి తీసుకెళ్తు వివాదాలకు కారణం అవుతున్నారనే ప్రచారం నడుస్తోంది. ఈ విభాగంలో ఉన్న ముగ్గురిలో ఇద్దరు ఒక జట్టుగా, మరొకరు ఒంటరిగా మారినట్లు తెలుస్తోంది. ఇంజినీరింగ్ విభాగంలో సైతం సిఎఫ్ఎంఎస్‌కు వెళ్లే ఫైళ్లపై ఇద్దరు కమిషనర్లు తమ లాగిన్‌లోనే ఉంచుకుని ఆమోదం తెలపకపోవడంతో గుట్టలుగా ఫైళ్లు పేరుకు పోతున్నాయి. గడచిన 10 నెలల కాలంగా బిల్లులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్లు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

కనీసం కమిషన్ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిన ఎఫ్ఎసి కమిషనర్ రామలింగేశ్వర క్లియర్ చేయలేదు. పాత ఫైళ్లు ముందుకు కదలకుండా ఆగిన నేపథ్యంలో కొత్తగా అభివద్ధి పనులు చేస్తే ఇరుక్కుపోతామన్న భయంతో కాంట్రాక్టర్లు వెనుకంజ వేస్తున్నారు. వారికి ఎలా నచ్చజెప్పి పనులు చేయించాలో తెలియక ఇంజినీరింగ్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. కార్పొరేషన్‌లో బిల్లుల చెల్లింపునకు సంబంధించి టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్, మేనేజర్ వంటి కీలకమైన పోస్టులు వారి బదిలీ తర్వాత ఖాళీగా ఉన్నాయి. తాజాగా డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు సైతం బదిలీపై వెళ్తారన్న ప్రచారం నడుస్తోంది. కార్పొరేషన్‌లో ఉన్నతాధికారులు ఒక్కొక్కరుగా దీర్ఘకాలిక సెలవులు, బదిలీపై వెళ్తుండడం అనంత కార్పొరేషన్ అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పరిపాలన నిర్ణయాలు తీసుకునే వారు కరువైన పరిస్థితి ఉంది. ఈ పరిస్థితిని చక్కదిద్దాలంటే సమర్థుడైన కమిషనర్‌తో పాటు అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్, మేనేజర్ వంటి కీలక పోస్టులను భర్తీ చేసే దిశగా ప్రభుత్వం, అర్బన్ ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)
IDFC FIRST Bank
సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్ఎమ్ టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031. టెలి:+91 44 4564 4000. ఫ్యాక్స్:+91 44 4564 4022.

అనుబంధం - IV (రూల్ 8(1))
స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది) యొక్క అధీకృత అధికారిగా, [illegible] తేది: 23.10.2024 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. [illegible] మొత్తం రూ.1,53,67,216.00/- [illegible]

స్థిరాస్తుల వివరణ

[illegible]

తేది : 08.01.2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
రుణ ఖాతా నం. : 10083908001
సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)

APCRDA

సిఆర్‌డిఎ భవన పనులపై సమీక్ష

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

రాయపూడి దగ్గర్లో నిర్మిస్తున్న సిఆర్‌డిఎ ప్రధాన భవనాల పనులపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రధానంగా ఇంటీరియర్ పైనే చర్చించారు. అంతర్జాతీయ స్థాయిలో అధికారులు, ప్రముఖుల రాకపోకలకు కేంద్రం కావడంతో ప్రపంచ స్థాయిలో ఇంటీరియర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనికోసమే సుమారు రూ.250 కోట్ల వరకూ ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈ ఏడాది జూన్ నాటికి ఈ భవనం పూర్తవుతుందని భావిస్తున్నారు. మరోవైపు రాజధానిలో కీలకమైన అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ (ఎజిసి) పరిధిలో నిర్మించనున్న సెక్రటేరియట్ భవనాలు, హైకోర్టు, అసెంబ్లీకి సంబంధించిన పునాదులు ఇప్పటికే నిర్మించిన సంగతి తెలిసిందే. వీటిల్లో నీరు పెద్దయెత్తున నిలిచిపోయింది. వాటిని తోడిపోసే పనులు ప్రారంభమయ్యాయి, నీటి తొలగింపు పూర్తయిన తరువాత వాటిపై పేరుకున్న మట్టిని తొలగించేందుకు మరో వారం పడుతుందని అధికారులు తెలిపారు.

'బరి' తెగింపు

- కోడి పందేలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు
- వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం

ప్రజాశక్తి- యంత్రాంగం

సంక్రాంతి నేపథ్యంలో కోడి పందేల నిర్వహణకు పెద్ద ఎత్తున ఏర్పాటు జరుగుతున్నాయి. పలు ప్రాంతాల్లో ఇప్పటికే భారీగా బరులు ఏర్పాటు చేశారు. మరికొన్ని ప్రాంతాల్లో బరుల ఏర్పాటుకు సదును చేశారు. కోడి పందేలను అడ్డుకోవడానికి ఒక పక్క పోలీసులు ప్రయత్నిస్తున్నా, మరోవైపు నిర్వాహకులు బరితెగించి వ్యవహరిస్తున్నారు. కోడి పందేలపై వాట్సాప్ గ్రూపుల్లోనూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. వీరికి కొందరి ప్రజాప్రతినిధుల మద్దతు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏలూరు జిల్లా ముసునూరు మండలం చెక్కపల్లి, రమణక్కపేట, బలివే, వేల్పుచర్ల, గోపవరం, కాట్రేనిపాడు, ముసునూరు గ్రామాల్లో పెద్ద ఎత్తున బరులను ఏర్పాట్లు చేస్తున్నారు. గత కొన్ని రోజుల నుంచి కోడి పందేల నిర్వాహకులు అదే పనిలో ఉన్నారు. కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నా, కొన్ని ప్రాంతాల్లో బరులను ధ్వంసం చేసినా వెనక్కి తగ్గడం లేదు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం దువ్వ, తేతలి, తేతలి వైజంక్షన్ సమీపంలో బరుల ఏర్పాటుకు భూములను చదును చేసి పందిళ్లు వేస్తున్నారు. పెద్ద ఎత్తున కోడి పందేలకు సిద్ధం అవుతుండడంతో తణుకు పట్టణ పరిధిలోని లాడ్జీలను ఇతర ప్రాంతాల నుంచే రానున్న పందెంరాయుళ్లు విడిది కోసం ముందుగానే గదులు బుక్ చేసుకున్నారు. కాళ్ల మండలంలో కొందరు టిడిపి నేతలు, వారి అనుచరులు పెద్ద ఎత్తున బరులు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా పెదఅమిరం, సీసలి, కాళ్ల తదితర ప్రాంతాల్లో భూమిని చదును చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలో కోడి పందేలు, గుండాట, పేకాటకు జాతీయ రహదారి పక్కన అన్నవరప్పాడు సెంటర్‌లో బరి సిద్ధం చేశారు. షామియానా, టెంట్ ఏర్పాటు చేశారు. బాపట్ల జిల్లాలో రేపల్లె, వేమూరు, బాపట్ల నియోజక వర్గాల పరిధిలో రైతుల నుంచి తాత్కాలిక పద్ధతిపై భూములను లీజుకు తీసుకొని కోడిపందేల కోసం బరులను సిద్ధం చేశారు. రేపల్లె నియోజకవర్గంలో చెరుకుపల్లినగరం మధ్య రహదారి పక్కన తూర్పుపాలెం పంచాయతీ పరిధిలో దాదాపు 35 ఎకరాల్లో నాలుగు కోడి పందేల బరులు సిద్ధం చేశారు. ఇందులో ఒకటి విఐపి బరిగా ఉంది. ఇందుకోసం నిర్వాహకులు లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. పందెంరాయుళ్లను రప్పించేందుకు వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం చేశారు. బరుల వద్ద మద్యం విక్రయాలు, పలు రకాల జూదాలు, బిర్యానీ, ఇతర తినుబండారాల అమ్మకాలకు స్టాల్స్ ఏర్పాటుకు వేలం నిర్వహించారు.

బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం తూర్పుపాలెం వద్ద కోడిపందేలకు సిద్ధమైన భారీ బరులు

సామ్‌సంగ్ ఎసిల్లో 'గుడ్ స్లీప్' టెక్నాలజీ

గూర్‌గావ్ : సామ్‌సంగ్ కొత్తగా విండ్‌ఫ్రీ ఎసిలను ఆవిష్కరించినట్లు తెలిపింది. వీటిల్లో నిద్ర దశల ప్రకారం ఉష్ణోగ్రతను సర్దుబాటు చేయడం ద్వారా రాత్రంతా ఆహ్లాదకరమైన నిద్రను పొందవచ్చని పేర్కొంది. ఇందుకోసం సామ్‌సంగ్ 'గుడ్ స్లీప్' మోడ్‌ను ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది. వినియోగదారులు తమ ఎయిర్ కండిషనర్‌లను వారి గెలాక్సీ వాచ్ సిరీస్‌తో కనెక్ట్ చేయడానికి, వారు నిద్రలోకి జారుకున్నప్పుడు 'గుడ్ స్లీప్' ఆటోమెటిక్‌గా పనిచేయటానికి వీలు కల్పిస్తుందని తెలిపింది. వినియోగదారులు ఎంపిక చేసిన సామ్‌సంగ్ విండ్‌ఫ్రీ ఎయిర్ కండిషనర్‌లను కొనుగోలు చేయడంపై 42 శాతం వరకు తగ్గింపు పొందవచ్చని పేర్కొంది.

JM FINANCIAL
జెఎమ్ ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఐడెంటిఫై నంబర్ : U67190MH2007PLC74287
నమోదిత కార్యాలయం : 7వ అంతస్తు, సినెర్జీ, అప్పా సాహెబ్ మారత్ మార్గ్, ప్రభాదేవి, ముంబై-400025
Website - www.jmfinancialarc.com
సంప్రదించాల్సిన వ్యక్తి : 1. దుర్గ విజయప్రసాద్ వనచర్ల-9493330003, 2. రోహన్ సావంత్-9833143013 3. సింధూజ పిల్లై-022-6224 1676.

ఇ-వేలం విక్రయ నోటీసు- తాజా అమ్మకం

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002తో ("SARFAESI యాక్ట్")లోని సెక్షన్ 5 (1) (బి) ప్రకారం పిరామల్ క్యాపిటల్ అండ్‌హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు రుణం యొక్క పూలింగ్‌ను కేటాయిస్తూ దీనితో పాటుగా (దిగువ పేర్కొన్న రుణాలతోకలిపి) సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను సృష్టించి అన్ని రకాల హక్కులు, టైటిల్ మరియు ఇంటరెస్ట్‌తో పాటుగా కలుపుకొని JMFARC(JM) వారితో 29 మార్చి, 2023 తేదీన ('ది అసైన్‌మెంట్ అగ్రిమెంట్") ఒప్పందం కుదుర్చుకున్నారు (ఇకమీదట వీరిని అసైనీగా పేర్కొనబడును) JMFARC-అరణ్య-ట్రస్ట్ వారు ట్రస్టీ సామర్థ్యంలో కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పిసిహెచ్‌ఎఫ్‌ఎల్ వారు అధీకృతులు సర్వీస్ ప్రొవైడర్/కలెక్షన్ ఏజెంట్‌గా వ్యవహరిస్తూ అసైన్‌మెంట్/సర్వీస్ అగ్రిమెంట్ రూపంలో సదుపాయాలను కల్పిస్తూ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.
దిగువ పేర్కొన్న విధంగా సెక్యూర్డ్ ఆస్తిని అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న తర్వాత ఇందుమూలంగా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి SARFAESI చట్టం, 2002 ప్రకారం రుణగ్రహీత(లు) నుంచి బకాయిల మొత్తాన్ని తిరిగిరాబట్టేందుకు వీలుగా దిగువ పేర్కొన్న సంతకందారు ద్వారా సిరాస్తి కొనుగోలుకు సంబంధించి ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు, దిగువ పేర్కొన్న విధంగా, భౌతికంగా స్వాధీనం చేసుకున్న సదరు ఆస్తిని "ఎక్కడ ఎలా ఉందో అలాగే" & "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఏదైతో ఎలా ఉందో అలాగే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించనున్నారు.

లోన్ కోడ్/శాఖ/ రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి చిరునామా- ఫైనల్	రిజర్వు ధర	బయానా మొత్తం (ఇఎమ్‌డి) (10 శాతం ఆర్‌పి)	బకాయి మొత్తం (23.12.2024)
లోన్ కోడ్ నెంబరు: 10600001291, గుంటూరు (బ్రాంచ్), శ్రీధర్ కుమార్ మోదుగపరపు(రుణగ్రహీత), మాధవి మోదుగపరపు (సహ- రుణగ్రహీత 1)	తేది:14.06.2021 రూ.15,50,742/- (రూపాయలు పదిహేను లక్షల యాభైవేల ఏడువందల నలభై రెండు మాత్రమే)	ఆస్తి విస్తీర్ణం కలిగియున్న మొత్తం భాగం:గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, నల్లపాడు గ్రామం, డి.నెం.117/బి, రోహిణి కృష్ణ అపార్ట్‌మెంట్, డోర్ నెం.26-39-135/5/సి, గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.4 (నార్త్-ఈస్ట్ కార్నర్)తో పాటు 55.6/9 చ.గ.ల యుడిఎస్ స్థల వాటా, ప్లింత్ ఏరియా 485 చ.అ.లు. మరియు సరిహద్దులు: తూర్పు: వి.ఆర్.శేషారావు యొక్క ఫ్లాట్ నెం.5, దక్షిణం: కామన్ పాసేజ్, పడమర: ఓపెన్ ఏరియా, ఉత్తరం: ఓపెన్ ఏరియా. సరిహద్దులు: ఉత్తరం:ఓపెన్ ఏరియా, దక్షిణం:కామన్ పాసేజ్, తూర్పు:ఫ్లాట్ నెం.5, ఆర్.వి.శేషారావు, పడమర: ఓపెన్ ఏరియా	రూ. 11,80,000/- (రూపాయలు పదకొండు లక్షల ఎనభైవేలు మాత్రమే)	రూ. 1,18,000/- (రూపాయలు ఒకలక్షా పద్దెనిమిది వేలు మాత్రమే)	రూ. 24,41,919/- (రూపాయలు ఇరవైనాలుగు లక్షల నలభై ఒక వేల తొమ్మిది వందల పందొమ్మిది మాత్రమే)

ఇ-వేలం తేది: 20-02-2025, ఉ.11-00గం.ల నుంచి మ.01-00 గం.ల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో), బిడ్ సమర్పణకు చివరి తేది: 19-02-2025, సా.4-00 గంటల లోపు
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నియమ నిబంధనలకు కోసం దయచేసి https://www.jmfinancialarc.com/Home/Assetsforsale లో లేదా https://www.bankauctions.in లో కల్పించిన లింక్‌ను రిఫర్ చేయండి
రుణగ్రహీత/ హామీదారుడు/ తాకట్టుదారుకు SARFAESI చట్టం క్రింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు ప్రకటన
పైన పేర్కొన్న రుణగ్రహీత/హామీదారుడికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన సెక్షన్ 13(2)ప్రకారం బకాయివున్నమొత్తాన్ని వడ్డీతో పాటుగా వేలం తేదీ కంటే ముందుగా తిరిగిచెల్లించాలి, విఫలం చెందినట్టయితే ఆస్తి మొత్తం వేలం నిర్వహించబడును/విక్రయించబడును మరియు మిగతాబకాయి ఏదేనీ ఉన్నచో రుణగ్రహీత/హామీదారుడి నుంచి బకాయిున్నమొత్తాన్ని వడ్డీ మరియు ఖర్చులతో పాటుగా రాబట్టబడును.
తేది: 12.01.2025, ప్రదేశం: గుంటూరు, ఆం.ప్ర సం/- (అధీకృత అధికారి) (అరణ్య- ట్రస్ట్)

బడుగులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం

- మంత్రి సవిత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఓబన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సవిత

రాష్ట్రంలో బలహీన వర్గాల వారిని కూడా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయటంతోపాటు బడుగులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న జయంతోత్సవంలో ఆమె పాల్గొన్నారు. తొలుత వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరంలో వడ్డెర కులస్తుల పాత్రను ప్రజలందరికి తెలియజేయాలన్న లక్ష్యంతోనే ఒడ్డె ఓబన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. 2024-25 బడ్జెట్‌లో బిసిలకు రూ.39,007 కోట్లు కేటాయించామని చెప్పారు. మెగా డిఎస్‌సిలో పాల్గొనే బిసి అభ్యర్థులకు బిసి స్టడీ సర్కిల్స్ ద్వారా 26 జిల్లాల్లో ఉచితంగా కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధి పథకాల కోసం బిసి కార్పొరేషన్ ద్వారా 1,33,849 లబ్ధిదారులకు రూ.1977.53 కోట్లు, మినీ డెయిరీ యూనిట్లకు 12,278 లబ్ధిదారులకు రూ.605.47 కోట్లు, గొర్రెలు, మేకల యూనిట్లకు 2,772 లబ్ధిదారులకు రూ.52.81 కోట్లు, జనరిక్ మెడికల్ షాపులకు 792 లబ్ధిదారులకు రూ.61.72 కోట్లు బ్యాంకు లింకేజీతో రాయితీతో ఆర్థిక సహాయం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ కమిషనర్ ఎ.మల్లికార్జునరావు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రికెట్‌కు తమీమ్ గుడ్‌బై

ఢాకా: బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్, తమీమ్ ఇక్బాల్ మరోసారి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇంతకు ముందు గతేడాది జులైలో తొలత రిటైర్మెంట్ ప్రకటించిన ఆ తర్వాత మళ్లీ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని బంగ్లాదేశ్ జట్టు తరఫున ఆడాడు. 2007లో అరంగేట్రం చేసిన తమీమ్.. 70 టెస్టులు, 243 వన్డేలు, 78 టి20లు ఆడాడు. రాబోయే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జాతీయ జట్టులో తిరిగి చేరాలని గాజీ అష్రఫ్ హొస్సేన్ నేతృత్వంలోని ప్యానెల్ కోరగా.. తమీమ్ రిటైర్మెంట్‌పై పట్టువీడలేదు. బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ సహా కొంతమంది ఆటగాళ్లు పునః పరిశీలించాలని సూచించారు. తాను చాలాకాలంగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాను.. ఆ దూరం అలాగే ఉండనివ్వండి అని తమీమ్ పేర్కొన్నాడు. నజ్ముల్ హుస్సేన్ తనను తిరిగి జట్టులో తిరిగి రావాలని కోరాడు. ఇప్పటికీ తనను జట్టులో చేర్చుకోవాలని కోరినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.. బంగ్లాదేశ్ క్రికెట్‌బోర్డు(బిసిబి) కాంట్రాక్ట్ జాబితాలోనూ తమీమ్‌కు చోటు లేదు. రిటైర్మెంట్, క్రికెట్‌లో కొనసాగడం ఒక క్రికెటర్, ప్రొఫెషనల్ ఆటగాడి వాక్కు అని.. తనకు తాను సమయం ఇచ్చుకున్నానని.. ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైందని భావిస్తున్నట్లు తెలిపాడు.

JM FINANCIAL
జెఎమ్ ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఐడెంటిఫై నంబర్ : U67190MH2007PLC74287
నమోదిత కార్యాలయం : 7వ అంతస్తు, సినెర్జీ, అప్పా సాహెబ్ మారత్ మార్గ్, ప్రభాదేవి, ముంబై-400025
Website - www.jmfinancialarc.com
సంప్రదించాల్సిన వ్యక్తి : 1. దుర్గ విజయప్రసాద్ వనచర్ల-9493330003, 2. రోహన్ సావంత్-9833143013 3. సింధూజ పిల్లై-022-6224 1676.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన-తదుపరి అమ్మకం

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002తో ("SARFAESI యాక్ట్")లోని సెక్షన్ 5 (1) (బి) ప్రకారం పిరామల్ క్యాపిటల్ అండ్‌హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు రుణం యొక్క పూలింగ్‌ను కేటాయిస్తూ దీనితో పాటుగా (దిగువ పేర్కొన్న రుణాలతోకలిపి) సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను సృష్టించి అన్ని రకాల హక్కులు, టైటిల్ మరియు ఇంటరెస్ట్‌తో పాటుగా కలుపుకొని JMFARC(JM) వారితో 29 మార్చి, 2023 తేదీన ('ది అసైన్‌మెంట్ అగ్రిమెంట్") ఒప్పందం కుదుర్చుకున్నారు (ఇకమీదట వీరిని అసైనీగా పేర్కొనబడును) JMFARC-అరణ్య-ట్రస్ట్ వారు ట్రస్టీ సామర్థ్యంలో కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పిసిహెచ్‌ఎఫ్‌ఎల్ వారు అధీకృతులు సర్వీస్ ప్రొవైడర్/కలెక్షన్ ఏజెంట్‌గా వ్యవహరిస్తూ అసైన్‌మెంట్/సర్వీస్ అగ్రిమెంట్ రూపంలో సదుపాయాలను కల్పిస్తూ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.
దిగువ పేర్కొన్న విధంగా సెక్యూర్డ్ ఆస్తిని అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న తర్వాత ఇందుమూలంగా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి SARFAESI చట్టం, 2002 ప్రకారం రుణగ్రహీత(లు) నుంచి బకాయిల మొత్తాన్ని తిరిగిరాబట్టేందుకు వీలుగా దిగువ పేర్కొన్న సంతకందారు ద్వారా సిరాస్తి కొనుగోలుకు సంబంధించి ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు, దిగువ పేర్కొన్న విధంగా, భౌతికంగా స్వాధీనం చేసుకున్న సదరు ఆస్తిని "ఎక్కడ ఎలా ఉందో అలాగే" & "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఏదైతో ఎలా ఉందో అలాగే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించనున్నారు.

లోన్ కోడ్ / బ్రాంచ్ / రుణగ్రహీత(లు) సహ-రుణగ్రహీత(లు) / హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం	ఆస్తి చిరునామా - ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు (ఇఎండి) (ఆర్‌పిలో 10%)	బకాయివున్న మొత్తం (08-01-2025)
లోన్ కోడ్ నంబర్ : 02400005204 & 02400005231, విజయవాడ (బ్రాంచ్), రాజేష్ బాబు బొల్లెద్దు (రుణగ్రహీత), ప్రేమ్ కుమారి బొల్లెద్దు (సహ-రుణగ్రహీత 1)	తేది : 22.11.2021, రూ.7,93,654/- (రూపాయలు ఏడులక్షల తొంభైమూడువేల ఆరువందల యాభైనాలుగు మాత్రమే) & తేది: 22.11.2021 రూ.7,60,763/- (రూపాయలు ఏడులక్షల అరవైవేల ఏడువందల అరవైమూడు మాత్రమే)	ఆస్తి విస్తీర్ణం కలిగియున్న మొత్తం భాగం: 'డి.నెం.3-106/1-25బి, ఫ్లాట్ నెం.305, 2వ అంతస్తు, సాయి రెసిడెన్సీ, మెయిన్ రోడ్, నందమూరి నగర్, అజిత్ సింగ్ నగర్ కర్వ్ దగ్గర, క్రిష్ణా, ఆంధ్రప్రదేశ్, ఇండియా-520015. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.304, దక్షిణం: ఫ్లాట్ నెం.306, తూర్పు: ఉమ్మడి కారిడార్, పడమర: ఒపెన్ టు స్కై.	రూ. 15,00,000/- (రూపాయలు పదిహేను లక్షలు మాత్రమే)	రూ. 1,50,000/- (రూపాయలు ఒకలక్షా యాభైవేలు మాత్రమే)	రూ.12,60,044/- (రూపాయలు పన్నెండు లక్షల అరవైవేల నలభై నాలుగు మాత్రమే) & రూ.13,42,239/- (రూపాయలు పదమూడు లక్షల నలభైరెండువేల రెండువందల ముప్పై తొమ్మిది మాత్రమే)

ఇ-వేలం తేది : 30-01-2025, ఉ.11-00 గం.ల నుంచి మ.01-00 గం.ల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో), బిడ్ సమర్పణకు చివరి తేది : 29-01-2025, సా. 4-00 గంటల లోపు
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నియమ నిబంధనలకు కోసం దయచేసి https://www.jmfinancialarc.com/Home/Assetsforsale లో లేదా https://www.bankauctions.in లో కల్పించిన లింక్‌ను రిఫర్ చేయండి.
రుణగ్రహీత/ హామీదారుడు/ తాకట్టుదారుకు SARFAESI చట్టం క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన
పైన పేర్కొన్న రుణగ్రహీత/హామీదారుడికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన సెక్షన్ 13(2)ప్రకారం బకాయివున్నమొత్తాన్ని వడ్డీతో పాటుగా వేలం తేదీ కంటే ముందుగా తిరిగిచెల్లించాలి, విఫలం చెందినట్టయితే ఆస్తి మొత్తం వేలం నిర్వహించబడును/విక్రయించబడును మరియు మిగతాబకాయి ఏదేనీ ఉన్నచో రుణగ్రహీత/హామీదారుడి నుంచి బకాయిున్నమొత్తాన్ని వడ్డీ మరియు ఖర్చులతో పాటుగా రాబట్టబడును.
తేది : 12.01.2025, ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ సం/- (అధీకృత అధికారి), (అరణ్య- ట్రస్ట్)

వచ్చే వారమూ మార్కెట్లలో అప్రమత్తత..!

ముంబయి : వచ్చే వారమూ మార్కెట్లలో ఒడిదుడుకులు ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గడిచిన వారంలో ఐదు సెషన్లలోనూ మార్కెట్లు బలహీనంగా నమోదయ్యాయి. భారీ నష్టాలతో మదుపర్లు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అంతర్జాతీయంగా కొనసాగుతున్న బలహీన పరిణామాలకు తోడు భారత మార్కెట్ల నుంచి కొనసాగుతున్న విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడంతో గత కొన్ని సెషన్లుగా సూచీలు నష్టాలు చవి చూస్తున్నాయి. మరోవైపు దేశ ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న బలహీనతలు మదుపర్లను విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. గత వారం చివరి మూడు సెషన్లలో భారీ నష్టాలతో మదుపర్లు రూ.12 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. చమురు ధరలు పెరగడం, డాలర్‌కు డిమాండ్ పెరగడం, రూపాయి పతనం మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. వరుస నష్టాల నేపథ్యంలో వచ్చే వారం మార్కెట్ల పట్ల రిటైల్ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

మీరే అసెట్ ఎంఎఫ్ నుంచి స్మాల్‌క్యాప్ ఫండ్

న్యూఢిల్లీ : మీరే అసెట్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా మీరే అసెట్ స్మాల్ క్యాప్ ఫండ్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఈ ఒపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్‌లోని నిధులను స్మాల్ క్యాప్, మిడ్‌క్యాప్ స్టాక్స్‌ల్లో పెట్టుబడిగా పెట్టనుంది. నిఫ్టీ స్మాల్ క్యాప్ 250 ఇండెక్స్‌పై ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు.. దీనికి తమ ఈక్విటీ సీనియర్ ఫండ్ మేనేజర్ వరుణ్ గోయల్ నేతృత్వం వహించనున్నారని తెలిపింది. జనవరి 10న సబ్‌స్క్రిప్షన్‌కు తెరువబడిందని.. 24న మూసివేయబడుతుందని పేర్కొంది. తిరిగి ఫిబ్రవరి 3న క్రయ, విక్రయాల కోసం తెరుబడుతుందని తెలిపింది. కనీస పెట్టుబడిని రూ.5000గా నిర్ణయించింది.

అమెరికాతో ప్రపంచంలో అనిశ్చితి

- ట్రంప్ పన్నులతో ప్రతికూలత
- భారత వృద్ధి బలహీనం
- ఐఎంఎఫ్ చీఫ్ క్రిస్టాలినా జార్జివా అంచనా

జెనివా : అమెరికా వాణిజ్య విధానం వల్ల ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి నెలకొనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా అన్నారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ ప్రతిపాదిత సుంకాలు, పన్నుల పెంపు, నియంత్రణ నిబంధనలను అమల్లోకి వస్తే ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం ఉంటుం దన్నారు. శనివారం ఆమె ఓ రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ.. అంతర్జాతీయం గా స్థిరంగా అభివృద్ధి కొనసాగుతున్నప్పటికీ 2024-25లో భారత వృద్ధిరేటు స్వల్పంగా బలహీన పడవచ్చునని అన్నారు. జిడిపి బలహీన పడటానికి కారణాలేమీ జార్జివా వివరించలేదు. దీనిపై మరిన్ని వివరాలను ప్రపంచ ఆర్థిక పరిస్థితిపై రాబోయే నివేదికలో పొందుపర్చుతామన్నారు. ప్రాంతీయంగా విభేదాలు ఉన్నా, గ్లోబల్ వృద్ధి రేటు నికరంగా ఉంటుదన్నారు. ఐఎంఎఫ్ వరల్డ్ ఎకానమీ ఔట్‌లుక్ ప్రకారం అమెరికా వద్ధిరేటు అంచనాలకన్నా మెరుగ్గా ఉంటుందని చెప్పారు.

యూరోపియన్ యూనియన్ అభివృద్ధి నిలిచిపోవచ్చన్నారు. బ్రెజిల్ ఆర్థిక వ్యవస్థపై అధిక ద్రవ్యోల్బణం ప్రభావం చూపుతుందన్నారు. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద రెండో ఆర్థిక వ్యవస్థ చైనాలో ప్రతికూల ద్రవ్యోల్బణం నెలకొందన్నారు. దేశీయంగా డిమాండ్లకు సవాళ్లు ఎదురవుతాయన్నారు. అన్ని రకాల చర్యలు తీసుకున్నా తక్కువ ఆదాయ దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ట్రంప్ ప్రభుత్వం అమలు చేసే సుంకాలు, పన్నులు, నియంత్రణ నిబంధనలను అమల్లోకి తెస్తే మరింత ప్రతికూల ప్రభావం ఉంటుందన్నారు. చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలపై అదనపు సుంకాలను విధించే ప్రణాళికలను డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు. జనవరి 20న ఆయన అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సుంకాలను పెంచాలనేది ఆయన ప్రధాన ఉద్దేశ్యంగా బహిరంగంగా ప్రకటించారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను మరింత పెంచుతుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ సరఫరా వ్యవస్థపై ఆధార పడిన ఆర్థిక వ్యవస్థలు అనిశ్చితికి గురవుతాయన్నారు.

ప్రస్తుత ఏడాది 2025లో భారత జిడిపి 6.6 శాతానికి మందగించే అవకాశాలున్నాయని ఇంతక్రితం రోజు ఐక్యరాజ్య సమితి పేర్కొన్న విషయం తెలిసిందే. 2024లో 6.9 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. వచ్చే 2026లోనూ 6.7 శాతానికే పరిమితం కావొచ్చని పేర్కొంది. ప్రపంచ వృద్ధి రేటులోనూ స్తబ్దత చోటు చేసుకోవచ్చని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. ప్రస్తుత ఏడాది 2025లో ప్రపంచ వృద్ధి రేటు 2.8 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. ఇప్పటికీ అనిశ్చితి పెద్ద ఎత్తున ఉందని తెలిపింది. ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో భౌగోళిక రాజకీయ సంఘర్షణలు, పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు, పెరిగిన రుణ వ్యయాల నుండి వచ్చే ప్రమాదాలు పొంచి ఉన్నాయని విశ్లేషించింది. ఈ సవాళ్లు ముఖ్యంగా తక్కువ ఆదాయం, దుర్బల దేశాలపై తీవ్ర ప్రతికూలతను చూపనున్నాయని విశ్లేషించింది. ఈ పరిణామాలు ప్రపంచ అభివృద్ధి పురోగతిని దెబ్బతీయనున్నాయని హెచ్చరించింది.

ఆపిల్ సిఇఒ వేతనం రూ.643 కోట్లకు పెంపు..!

శాన్‌ఫ్రాన్సిస్కో : ప్రముఖ టెక్ కంపెనీ ఆపిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) టిమ్ కుక్ వార్షిక వేతనం 18 శాతం పెరగనుంది. దీంతో ఆర్థిక సంవత్సరం 2024-25గానూ టిమ్‌కు 74.6 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.643 కోట్లు) వేతనం చెల్లించనుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 25న జరగబోయే కంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశానికి ముందు ఆపిల్ ఈ నిర్ణయం తీసుకోనుందని రిపోర్టులు వస్తున్నాయి. ఈ సమావేశంలో కుక్ జీతంతో సహా పలు ప్రతిపాదనల్ని వాటాదారుల ముందుంచి ఆమోదించనున్నారని సమాచారం.

इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD
మిడ్ కార్పొరేట్ బ్రాంచి - గుంటూరు
డి.నెం.10-1-1, 2వ ఫ్లోర్, 1వ లెను, సాంబశివపేట, నాజ్ సెంటర్, గుంటూరు-522001. ఫోన్: 0863-2222612 / 2222613, Email: MCB.GUNTUR@indianbank.co.in

స్వాధీనతా ప్రకటన [రూల్-8(1) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి ఋణగ్రహీత / డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు: 1) మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఋణగ్రహీత/తనఖాదారు), 2) శ్రీ లంకా రఘురామిరెడ్డి (మేనేజింగ్ డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 3) శ్రీమతి లంకా దుర్గాదేవి (డైరెక్టర్ / హామీదారు), 4) శ్రీ పఠాన్ జాఫర్ ఖాన్ (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 5) శ్రీమతి సంకటి శివ పార్వతీ (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 6) శ్రీమతి వజ్రాల వీరమ్మ (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 7) శ్రీ సంకటి దినేష్‌రెడ్డి (హామీదారు / తనఖాదారు), 8) శ్రీ సంకటి సుబ్బారెడ్డి (హామీదారు / తనఖాదారు), 9) శ్రీ సంకటి అమర్‌నాద్‌రెడ్డి (హామీదారు / తనఖాదారు), 10) శ్రీ లంకా ఆదినారాయణరెడ్డి (హామీదారు / తనఖాదారు) వార్ల నుండి MCB గుంటూరు బ్రాంచి వారికి 29-06-2024 తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయి రూ.60,42,27,850/- (అక్షరాల అరవై కోట్ల నలభై రెండు లక్షల ఇరవై ఏడు వేల ఎనిమిది వందల యాభై రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీతో సహా నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ ది.29.06.2024 న డిమాండ్ నోటీసు జారీ చేసినారు.
పైన పేర్కొన్న ఋణగ్రహీతలు / డైరెక్టర్లు / హామీదారులు / తనఖాదారులు నోటీసులో పేర్కొన్న బకాయిసొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతలకు / డైరెక్టర్లకు / హామీదారులకు / తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్షన్ 13(4) ననుసరించి రూల్ 8 & 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని 09 జనవరి 2025 న స్వాధీనం చేసుకున్నారు.
సాధారణ ప్రజానీకాన్ని, ముఖ్యముగా ఋణగ్రహీతలకు / డైరెక్టర్లకు / హామీదారులకు / తనఖాదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితోఎవ్వరు ఎట్టిలావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలైనను 03-01-2025 తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయి రూ.60,31,51,717/- (అక్షరాల అరవై కోట్ల ముప్పై ఒక్క లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వ్యయాలు మొ॥నవి ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జికి లోబడి ఉంటాయి. "సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతకు విన్నవించటమైనది".
గమనిక: సాంకేతిక కారణాల వల్ల ది.04-11-2024, 07-11-2024 మరియు 08-11-2024 తేదీనాటి స్వాధీనం ప్రకటనలను ఉపసంహరించుకోవడమైనది. SARFAESI చట్టం కింద ప్రొసీడింగ్‌తో సహా చట్టబద్ధంగా కొనసాగే బ్యాంకుల హక్కుకు ఎటువంటి భంగం కలిగించదని దయచేసి గమనించగలరు.

స్థిరాస్తి యొక్క వివరములు

ఆస్తి వివరణ: అనంతపురం జిల్లా, ఉరవకొండ సబ్-జిల్లా, చిన్నహోతూరు రెవెన్యూ గ్రామము, సర్వే నెం.13-5 నందు య॥ 4.50 సెంట్లలో మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరునగల య॥ 2.50 సెంట్లు స్థలము లేదా 12100 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు విండ్ మిల్, ప్లాంట్ మరియు మెషినరీ ఆస్తికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: సర్వే నెం.13-5 లోని మిగిలిన స్థలము; దక్షిణం: సర్వే నెం.13 లోని స్థలము; పడమర: చాబల గ్రామము యొక్క సర్వే నెం.453 లోని స్థలము; ఉత్తరం: సర్వే నెం.13-5 లోని మిగిలిన స్థలము.
తేది: 09.01.2025, ప్రదేశం: అనంతపురం సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

ఐఎఎస్ అధికారి శివశంకర్‌కు పితృ వియోగం

ప్రజాశక్తి-శృంగవరపుకోట(విజయనగరం జిల్లా)

ఆరోగ్యశ్రీ తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యనిర్వాహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఐఎఎస్ అధికారి లోతేటి శివశంకర్‌కు పితృ వియోగం కలిగింది. ఆయన తండ్రి ఎస్.కోట మండలం ధర్మవరం గ్రామానికి చెందిన లోతేటి సన్యాసప్పడు (78) శనివారం సాయంత్రం ధర్మవరంలో కన్నుమూశారు. సన్యాసప్పడు వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ సూపర్ వైజర్‌గా ఉద్యోగం చేశారు. ఆయన కుమారుడు శివశంకర్... శ్రీకాకుళం జిల్లా సీతంపేట ఐటిడిఎ పిఒగా, విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా, కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. జిల్లాల విభజన తర్వాత పల్నాడు జిల్లాకు తొలి కలెక్టర్‌గా, తరువాత కడప జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ తెలంగాణ రాష్ట్రం ముఖ్య కార్యనిర్వాహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. సన్యాసప్పడు అంత్యక్రియలు ఆదివారం ఉదయం 11 గంటలకు ధర్మవరంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రీ ప్రొడక్షన్స్‌లో 'ఓ చెలియా..'

ఎస్‌ఆర్‌ఎస్ మూవీస్ పతాకంపై ప్రొడక్షన్ నం.1గా నిర్మితమవుతున్న సినిమా 'ఓ చెలియా..'. నటుడు నాగ ప్రవణ్, కావేరీ, ఆద్య, అజయ్‌ఘోష్ తదితరులు ప్రధాన తారాగణం. కోపూరు రూపశ్రీ నిర్మాత, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం ఎం.నాగరాజశేఖర్‌రెడ్డి వహిస్తున్నారు. సంగీతం ఎంఎం కుమార్. డిఒపి సురేష్‌బాల, ఎడిటర్ ఉపేంద్ర, రచన ఆలీ, చంద్రమౌళి కోపూరు. తుది షెడ్యూల్ ను పూర్తిచేస్తూనే మరో పక్క పోస్ట్ ప్రొడక్షన్స్ పనులు చేస్తున్నారు. ప్యాచ్‌వర్క్‌ను కూడా పూర్తిచేస్తున్నారు. సినిమా విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాత రూపశ్రీ, దర్శకుడు నాగరాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

జాతీయ పురస్కారానికి దేవానంద్ ఎంపిక

ప్రజాశక్తి-గుమ్మలక్ష్మీపురం(పార్వతీపురం మన్యం జిల్లా)

పార్వతీపురం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రానికి చెందిన కవి, రచయిత, గాయకుడు, మండ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాలక దేవానంద్‌కు అరుదైన ఘనత దక్కింది. ప్రపంచంలోనే అతి పెద్ద ఐఎస్ఒ గుర్తింపు పొందిన సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళావేదిక, వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమి, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమి బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో తెలుగు భాష, సంస్కృతి, తెలుగు సాహిత్యం, కళా రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి తెలుగు కీర్తి జాతీయ పురస్కారానికి ఎంపిక చేశారు.

ఈ పురస్కారాన్ని ఈ నెల 21న విజయవాడలో శ్రీకళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తి మండ ప్రతాప్ నుంచి అందుకోనున్నారు. ఈ పురస్కారానికి ఎంపికావడం పట్ల దేవానంద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారానికి ఎంపిక చేసిన శ్రీశ్రీ కళా వేదిక జాతీయ కన్వీనర్ శ్రీ కొల్లి రామావతి, సభ్యులు ఈశ్వరీ భూషణం, పార్థసారథిలకు దేవానంద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ పురస్కారం రావడం పట్ల గ్రామ ప్రజలు, మిత్రులు, బంధువులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
भारत सरकार का उपक्रम A Government of India Undertaking
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్/ కార్పోరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడకు బదలాయించబడినది.
అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము, కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే ఇ-వేలం" ద్వారా ది.29-01-2025 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది, రిజర్వుధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

ఇ-వేలం తేది మరియు సమయం : 29-01-2025 ఉ॥12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ లు

ఋణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ చుక్కా యేసురత్నం, తండ్రి: జాకొబ్ (అభ్యర్థి), డి.నెం. 4-16-564, 18/3, అరండల్‌పేట, గుంటూరు, 2) శ్రీమతి చుక్కా రాచేల్ దేవరరామ్ (సహ అభ్యర్థి), భర్త: చుక్కా యేసురత్నం, డి.నెం.4-16-564, 18/3, అరండల్‌పేట, గుంటూరు. 3) శ్రీ చుక్కా మన్మోహన్, తండ్రి: యేసురత్నం (హామీదారు), డి.నెం.4-16-564, 18/3, అరండల్‌పేట, గుంటూరు, 2) మెస్సర్స్ రాజధాని ఎడ్యుకేషనల్ అకాడమీ (ఋణగ్రహీత), శ్రీ చుక్కా యేసురత్నం, తండ్రి: జాకొబ్ (పార్టనర్), డి.నెం.4-16-564, 18/3, అరండల్‌పేట, గుంటూరు, శ్రీ చుక్కా రాచేల్ దేవరరామ్, భర్త: చుక్కా యేసురత్నం (పార్టనర్), డి.నెం.4-16-564, 18/3, అరండల్‌పేట, గుంటూరు. శ్రీ చుక్కా మన్మోహన్, తండ్రి: యేసురత్నం (హామీదారు), డి.నెం.4-16-564, 18/3, అరండల్‌పేట, గుంటూరు.

బకాయి మొత్తం : 1) మెస్సర్స్ రాజధాని ఎడ్యుకేషనల్ అకాడమీ వారి బకాయి తేది.28.02.2019 నాటికి రూ.64,06,581.92 పై॥ (అక్షరాల అరవై నాలుగు లక్షల ఆరు వేల ఐదు వందల ఎనభై ఒక్క రూపాయలు మరియు తొంభై రెండు పైసలు మాత్రమే) మరియు 2) శ్రీ చుక్కా యేసురత్నం వారి బకాయి తేది. 31.03.2019 నాటికి రూ.49,10,936/- (అక్షరాల నలభై తొమ్మిది లక్షల పది వేల తొమ్మిది వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : గుంటూరు, పి.యస్. నగర్, 18/3 అరండల్‌పేట, బ్లాక్ నెం.8, యస్.నెం.229, వార్డు నెం.15, డి.నెం.523, డోరు నెం.4-16-564 నందు చుక్కా రాచేల్ దేవరరామ్‌కు చెందిన ప్లాట్ నెం.231 లోని 150 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము అందులోని ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ (గ్రౌండ్ ఫ్లోర్ ప్లస్ ఫస్ట్ ఫ్లోర్ ప్లస్ సెకండ్ ఫ్లోర్)కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: టి.సరోజిని మరియు హసాన్ బీ యొక్క ఆస్తి, దక్షిణం: టి. పిచ్చమ్మ, నాగం మరియు బాలయ్య యొక్క ఆస్తి, పడమర: మునిసిపల్ రోడ్డు, ఉత్తరం: యమ్. సీతారామయ్య యొక్క ఆస్తి.
మరియు గుంటూరు, పి.యస్.నగర్, 18/3 అరండల్‌పేట, బ్లాక్ నెం.8, వార్డు నెం. 15, డి.నెం.229, డోరు నెం.4-16-154 నందు చుక్కా యేసురత్నంకు చెందిన ప్లాట్ నెం.231 లోని 53.1/3 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము అందులోని ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ (గ్రౌండ్ ఫ్లోర్ ప్లస్ ఫస్ట్ ఫ్లోర్ ప్లస్ సెకండ్ ఫ్లోర్)కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: టి. పిచ్చమ్మ యొక్క ఆస్తి, దక్షిణం: మునిసిపల్ రోడ్డు, పడమర: మునిసిపల్ రోడ్డు, ఉత్తరం: చుక్కా రాచేల్ దేవరరామ్ యొక్క ఆస్తి.

రిజర్వు ధర: రూ.95,29,000/- ధరావత్తు: రూ.9,52,900/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.95,290/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం Mail ID : arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.
ప్రదేశం : విజయవాడ, తేది : 09-01-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ.

90 గంటల పనితో ఆరోగ్యానికి చేటు

- వారానికి 90 గంటల పనితో కష్టమే
- గుండె జబ్బులు, మధుమేహం పెరిగే ప్రమాదం
- ఎల్ అండ్ టీ చైర్మన్ వ్యాఖ్యల కథనాలపై వైద్యులు



న్యూఢిల్లీ : భారత్‌లోని ఉద్యోగులు వారానికి 90 గంటలు పని చేయాలని కోరుకుంటున్నట్టు ఎల్ అండ్ టీ చైర్మన్ ఎస్.ఎన్ సుబ్రమణియన్ వ్యాఖ్యలు చేసినట్టు కొన్ని కథనాలు వస్తున్నాయి. ఇప్పటికే ఇవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఆ వ్యాఖ్యలకు సంబంధించిన కథనాలపై ఉద్యోగులు, కార్మికులతో ఇప్పటికే చర్చ నడుస్తున్నది. 'వారానికి 90 గంటల పని'పై తీవ్ర వ్యతిరేకతను వారు వ్యక్తం చేస్తున్నారు. ఇటు వైద్య, ఆరోగ్య నిపుణులు సైతం ప్రతికూలంగానే స్పందిస్తున్నారు. ఈ పని విధానం మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని అంటున్నారు.

వారానికి 90 గంటలు అంటే, రోజుకు సగటున 13 గంటలు పనిచేయటం. దీనితో శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన పరిణామాలుంటాయని వైద్య నిపుణులు చెప్తున్నారు. మిగిలిన 11 గంటలలో నిద్ర, ఇతర పనులు, ప్రయాణం, సంబంధాల బాధ్యతలను చూసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి, ఈ తీవ్రమైన పనిభారం అన్ని సమయాల్లో ఒత్తిడి స్థాయిలు, పేలవమైన నిద్ర, విశ్రాంతి లేకపోవటం, అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లతో ముడి పడి ఉంటుందని వారు హెచ్చరిస్తున్నారు. గుండెజబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల భారంతో ఇప్పటికే పోరాడుతున్న భారతీయులకు ఈ పని ఒత్తిడి భారం మరింత నష్టాన్ని చేకూరుస్తుందని చెప్తున్నారు.

వారానికి 55 లేదా అంతకంటే ఎక్కువ గంటలు పని చేయటం వల్ల స్ట్రోక్ వచ్చే ప్రమాదం 35 శాతం, గుండె జబ్బులతో మరణించే ప్రమాదం 17 శాతం పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అధ్యయనం సమాచారం. "ఎక్కువ పని గంటలతో దీర్ఘకాలిక ఒత్తిడి వస్తుంది. ఇది కార్టిసాల్, అడ్రినలిన్ వంటి ఒత్తిడి హార్మోన్ల విడుదలను ప్రేరేపిస్తుంది. ఫలితంగా గుండె జబ్బుల ప్రమాదాలు పెరుగుతాయి. దీర్ఘకాలిక అధిక రక్తపోటు, గుండెపోటులు, స్ట్రోక్‌లు గుండె వైఫల్యానికి కారకాలు" అని ప్రముఖ వైద్యులు, గుండె, ఊపిరితిత్తుల మార్పిడి సర్జన్ డాక్టర్ ముకేశ్ గోయెల్ అన్నారు.

ఎక్కువ పని గంటల కారణంగా డయాబెటిస్ ప్రమాదాలు పెరిగే అవకాశమున్నదని వైద్యులు అంటున్నారు. పనిలో ఎక్కువ గంటలు ఉన్న సమయంలో భోజనంపై శ్రద్ధ ఉండకపోవచ్చునీ, దీంతో రక్తంలో చక్కెర హెచ్చుతగ్గులకు కారణమవుతుందని ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ వైద్యులు సప్తర్షి భట్టాచార్య చెప్తున్నారు. వారానికి 45 గంటలు లేదా అంతకంటే ఎక్కువగా పని చేసిన మహిళలకు వారానికి 35-40 గంటలు పని చేసినవారి కంటే మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉన్నదని ఒక అధ్యయనం వెల్లడించింది. ఒత్తిడితో పాటు నిద్రలేమి, శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిద్ర చాలా అవసరమనీ, ఆ సమయంలో శరీరం రోజంతా కణాలలో పేరుకుపోయే చెడును తొలగిస్తుందని డాక్టర్ గోయెల్ అన్నారు. నిద్రలేమితో రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుందనీ,బరువు పెరగటం, హార్మోన్ల అసమతుల్యత, కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగటం వంటికి దారి తీస్తుందని చెప్పారు. సంతానోత్పత్తి పైనా ప్రభావితం చేస్తుందన్నారు. పని భారం కారణంగా మానసిక ఆరోగ్యం కూడా ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొంటుందని డాక్టర్ గోయెల్ చెప్పారు.

ఎల్ అండ్ టి చైర్మన్ వ్యాఖ్యలకు సిఐటియు ఖండన

వారానికి 90 గంటలు పని చేయాలన్న నిబంధనను ప్రవేశపెట్టడంపై ఎల్ అండ్ టి చైర్మన్ చేసిన వ్యాఖ్యలను సిఐటియు తీవ్రంగా ఖండించింది. ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య (డబ్ల్యుఎఫ్‌టియు) డిమాండ్ ప్రకారం రోజుకు 7గంటలు చొప్పున పనిగంటలు, వారానికి ఐదు రోజులు చొప్పున పనిదినాలు వుండాలని సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. తద్వారా కార్పొరేట్ రంగ యజమానులు చేసే దాడులను సమర్ధవంతంగా ఎదుర్కొనాలన్నారు. చైనా, యూరప్, అమెరికా వంటి దేశాలతో పోల్చుకుంటే భారతీయ కార్మికులు ఇప్పటికే ఎక్కువ పనిగంటలు చేస్తున్నారని అన్నారు. సుదీర్ఘంగా పనిచేయడం వల్ల అది కార్మికుల మానసిక ఆరోగ్యాన్ని, సామాజిక జీవనాన్ని తీవ్రంగా దెబ్బ తీస్తుందన్నారు. ఇటువంటి దారుణమైన ప్రతిపాదనలు, సూచనలు చేయడం ద్వారా ఉపాధిని, అలాగే లేబర్ వ్యయాన్ని మరింత తగ్గించడానికి కార్పొరేట్ యాజమాన్యాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. తమ లాభాలు పెంచుకోవడానికి, ఖర్చులు తగ్గించుకోవడానికి వారు సమర్ధత, ఉత్పాదకత వంటి పదాల ముసుగులో కార్మికులను మరింత దారుణంగా దోపిడీ చేయడానికి ప్రయత్నిస్తున్నారని తపన్‌సేన్ విమర్శించారు. ఇటువంటి శ్రమ దోపిడీ కారణంగానే 2022లో క్రైమ్ బ్యూరో రికార్డుల ప్రకారం 11,486మంది ఆత్మహత్యలు చేసుకోవడానికి దారి తీసిందన్నారు. నికర విలువ జోడింపులో వేతనాల వాటా 1990-91లో 27.64శాతంగా వుండగా, 2022-23నాటికి దారుణంగా 15.94శాతానికి పడిపోయిందని, దీన్ని బట్టి అమానవీయమైన రీతిలో కార్మిక దోపిడీ ఏ మేరకు వుందో తెలుస్తోందన్నారు. ఇదే కాలంలో వార్షిక పారిశ్రామిక సర్వే నివేదిక ప్రకారం లాభాల వాటా మాత్రం 19.06శాతం నుండి 51.92శాతానికి ఎగిసిందన్నారు. దీనికి తోడు నిరుద్యోగం కూడా పెరిగిందన్నారు. పెట్టుబడిదారీ వర్గం చేసే ఇటువంటి అనారోగ్యకరమైన పోటీలను అన్ని వర్గాలకు చెందిన కార్మికులు ముక్త కంఠంతో ఖండించాలని సిఐటియు కోరింది. మౌలిక కార్మిక హక్కులపై వారి సామాజిక జీవితాలపై జరిగే కుట్రపూరిత దాడులకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా పని ప్రదేశాల్లో సమైక్య ప్రతిఘటనకు సిద్ధం కావాలని పిలుపిచ్చింది.

అభివృద్ధిని జీర్ణించుకోలేని గవర్నర్

- తమిళనాడు సిఎం స్టాలిన్ విమర్శ

చెన్నయ్ : తమిళనాడు అభివృద్ధిని చూసి గవర్నర్ రవి జీర్ణించుకోలేకపోతున్నారని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, డిఎంకె అధినేత ఎంకె స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలను, ప్రభుత్వాన్ని ఎప్పుడూ అవమానిస్తూనేవున్నారని స్టాలిన్ ఆక్షేపించారు. 'గవర్నర్ అసెంబ్లీకి వచ్చినా ప్రసంగించకుండానే మధ్యలో వెళ్లిపోయారు. ఆయన తీరు చిన్న పిల్లల చేష్టల మాదిరిగా ఉంది. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ బాధ్యతను నిర్వర్తించలేకపోయారు. తమిళనాడు అభివృద్ధి చూసి ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు' అని స్టాలిన్ విమర్శించారు.

యుజిసి ముసాయిదాను ఉపసంహరించుకోవాలి

- తమిళనాడు శాసనసభ తీర్మానం

చెన్నయ్ : యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ముసాయిదా నిబంధనలపై తమిళనాడు శాసనసభ మండిపడింది. దానిని ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ యుజిసి ముసాయిదా నిబంధనలు సమాఖ్యకు వ్యతిరేకమని, రాష్ట్ర ఉన్నత విద్యా ప్రయోజనాలకు భంగకరమని విమర్శించారు. ఇప్పటికీ ముసాయిదా రూపంలోనే ఉన్న నిబంధనలను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ప్రజా నిరసన తప్పదని తీర్మానంలో తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని కూడా తమిళనాడు ప్రభుత్వం స్పష్టం చేసింది.

మైనారిటీలపై హింసలో మతోన్మాద కోణం లేదు, కేవలం రాజకీయాలే

- బంగ్లాదేశ్ పోలీసుల నివేదిక

ఢాకా : గతేడాది ఆగస్టులో ప్రధాని షేక్‌హసీనా వైదొలగిన తర్వాత మొత్తంగా 1769 మతోన్మాద దాడులు చోటు చేసుకున్నాయని బంగ్లాదేశ్ హిందూ బుద్ధిస్ట్ యూనిటీ కౌన్సిల్ ఫిర్యాదు చేసింది. దానిపై విచారణ జరిపిన బంగ్లాదేశ్ పోలీసులు ఒక నివేదికను ప్రభుత్వానికి అందచేశారు. వీటిల్లో మెజారిటీ కేసుల్లో మతోన్మాదం కోణం లేదని, కేవలం రాజకీయ స్వభావంతో కూడినవేనని పేర్కొన్నారు. 1234 సంఘటనలు పూర్తిగా రాజకీయ కోణంతో కూడినవేనని, కేవలం 20 సంఘటనలు మాత్రమే మతోన్మాదంతో కూడినవని పోలీసుల నివేదిక పేర్కొంది. మరో 161 ఫిర్యాదులు తప్పుడివగా తేలిందని నివేదిక తెలిపింది. హింసకు లక్ష్యాలుగా మారిన వారితో పోలీసులు మాట్లాడారని, కౌన్సిల్ తన నివేదికలో ప్రస్తావించిన ప్రతి ప్రదేశం, వ్యక్తి, సంస్థలను పోలీసులు సందర్శించారని, పోలీసులకు ఫిర్యాదులు చేయాల్సిందిగా అందరినీ కోరినట్లు చెప్పారు. అటువంటి వారందరికీ తగు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు పోలీసులు తమ నివేదికలో పేర్కొన్నారు. దర్యాప్తులో వెల్లడైన నిర్ధారణలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకున్నామని తెలిపారు. మెజారిటీ కేసుల్లో దాడుల వెనుక ఎలాంటి మతోన్మాద కుట్ర కోణాలు లేవని, కేవలం రాజకీయ స్వభావంతో కూడినవేనని పోలీసులు తేల్చారు. మొత్తంగా 35మందిని అరెస్టు చేశారు. 1769 ఆరోపణలు రాగా ఫిర్యాదులను బట్టి పోలీసులు 62కేసులు నమోదు చేశారు. బంగ్లాదేశ్‌లో మతోన్మాద హింస చెలరేగితే సహించేది లేదని ప్రొఫెసర్ మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం శనివారం స్పష్టం చేసింది. హసీనా ప్రభుత్వం కూలిపోయిన నేపథ్యంలో పోలీసు పాలనా వ్యవస్థ కూడా కుప్పకూలింది. దీంతో హిందూ బౌద్ధిస్ట్ యూనిటీ కౌన్సిల్ చొరవ తీసుకుని తమ దృష్టికి వచ్చిన సంఘటనలను, ఆరోపణలను నమోదు చేసింది.

రూపాయి పతనంపై మౌనం వీడండి

- ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ : అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ భారీగా తగ్గిపోవడంపై కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. రూపాయి పతనంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. శుక్రవారం రూపాయి విలువ ఒక్కసారిగా 16 పైసలు క్షీణించి చరిత్రలోనే తొలిసారిగా 86.04కి చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో డాలరుతో రూపాయి మారకం విలువ 58-59 గా ఉండేదని, అప్పట్లో నరేంద్ర మోడీ రూపాయి విలువను ప్రభుత్వ ప్రతిష్ఠతో ముడిపెట్టేవారని ఆమె గుర్తు చేశారు. మరి ఇప్పుడేమైందని ఆమె నిలదీశారు.

ఉక్కులో విఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగ విరమణ చేశారని తెలిపారు. సుమారు 7000 ఉద్యోగాలు ఖాళీ ఉన్న సమయంలో ఈ విఆర్ఎస్ ప్రకటన అత్యంత దుర్మార్గమని అన్నారు. ఇదే సమయంలో 4000 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తానని పేర్కొంటూ యాజమాన్యం చర్యలు చేపడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ విధంగా ఉద్యోగుల సంఖ్యను తగ్గించి ఉత్పత్తి జరగటం లేదని చెప్పి దీనిని మిట్టల్, అదానీ, జిందాల్, పోస్కో వంటి వారికి కట్టబెట్టడానికి చూస్తున్నారన్నారు. సమావేశంలో పోరాట కమిటీ ప్రతినిధులు డి.ఆదినారాయణ, కెఎస్ఎన్.రావు, యు.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

జోక్యం చేసుకోలేం

- శాసన, కార్యనిర్వాహక శాఖలదే బాధ్యత
- ఎస్సీ, ఎస్టీ ఉపవర్గీకరణ, క్రీమిలేయర్ తీర్పు అమలుపై సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ఎస్సీ, ఎస్టీ ఉపవర్గీకరణ, క్రిమిలేయర్ విషయంలో గతేడాది ఆగస్టులో వెలువర్చిన చారిత్రాత్మక తీర్పు అమలుపై ప్రభుత్వాలను ఆదేశించే విషయంలో సుప్రీంకోర్టు తన అభ్యంతరాలను పునరుద్ఘాటించింది. దీనిపై చర్య తీసుకోవాల్సిన బాధ్యత శాసనసభ, కార్యనిర్వాహక శాఖపై ఉన్నదని సర్వోన్నత న్యాయస్థానం నొక్కి చెప్పింది. విధానపరమైన నిర్ణయాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ కేటగిరీలలోని 'క్రిమిలేయర్' అభ్యర్థులు రిజర్వేషన్ ప్రయోజనాలు పొందకుండా నిరోధించటం, ఎస్సీ, ఎస్టీ సమూహాలలో ఉపవర్గీకరణ ద్వారా ఈ ప్రయోజనాలను అత్యంత వెనుకబడిన వర్గాలకు విస్తరించటానికి అనుమతించటమే సుప్రీంకోర్టు తీర్పు లక్ష్యం.

సుప్రీంకోర్టు మార్గదర్శకత్వం ఉన్నప్పటికీ.. భారత్‌లో పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వివాదాస్పద సమస్య పరిష్కారంలో ముందుకు రావటంలేదు. ముఖ్యంగా, దళిత వర్గాలలోని కొన్ని అమలును సమర్థించటం, మరికొన్ని వ్యతిరేకిస్తుండటమే దీనికి కారణమని విశ్లేషకులు చెప్తున్నారు. దీంతో సుప్రీంకోర్టు తీర్పు అమలు క్లిష్టమైందని అంటున్నారు. ఈ పరిస్థితుల నడుమ మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక వ్యక్తి సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. రాష్ట్రస్థాయి నియామక ప్రక్రియల్లో సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేలా ఆదేశాలివ్వాలంటూ తన పిటిషన్‌లో పేర్కొన్నాడు.

పిటిషనర్ తరపున అడ్వొకేట్ సిద్ధార్థ గుప్తా వాదనలు వినిపించారు. అన్ని ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థ(పీఎస్‌యూ)లు ఎస్సీ, ఎస్టీ సమూహాల్లోని క్రిమిలేయర్ వ్యక్తులకు రిజర్వేషన్ ప్రయోజనాలను తక్షణమే ఆపాలంటూ వాదించారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.ఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం స్పందించింది. విధాన మార్పుల అమలులో న్యాయవ్యవస్థ పరిమితులను ధర్మాసనం స్పష్టం చేసింది. గత 75 ఏండ్ల అనుభవంతో తాము తమ అభిప్రాయాన్ని తెలిపామనీ, నిర్ణయం తీసుకోవాల్సింది శాసన, కార్యనిర్వాహక శాఖలదేనని వివరించింది. విధానపరమైన నిర్ణయాల్లో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోకూడదన్న అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమనీ వాదనను సుప్రీంకోర్టు ధర్మాసనం హైలెట్ చేసింది. ఈ సమస్య పరిష్కారంలో చట్టాలను రూపొందించే అధికారం శాసనసభ్యులకు ఉన్నదని జస్టిస్ గవాయ్ నొక్కి చెప్పారు. అవసరమైన చర్యలు తీసుకోవటం ఎన్నికైన ప్రతినిధుల బాధ్యత అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపవర్గీకరణపై సంచలన తీర్పు వెలువరించిన ఏడుగురు న్యాయమూర్తుల సుప్రీంకోర్టు ధర్మాసనంలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్న విషయం విదితమే.

హజ్‌కు తెలంగాణ నుంచి 656 మంది

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఈ ఏడాది హజ్ యాత్రకు తెలంగాణ నుంచి వెయిటింగ్ లో ఉన్న 656 మందికి అవకాశం దక్కింది. ఈ మేరకు భారత హజ్ కమిటీ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. రెండో విడత వెయిటింగ్ లిస్టులో 9 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 3,676 మంది హజ్ వెళ్లేందుకు తాత్కాలిక సీట్ల కేటాయించినట్లు కమిటీ పేర్కొంది. తెలంగాణతో పాటు ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడుకు చెందినవారు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు.

వీరంతా ఈ నెల 23లోగా రూ.2,72,300 మొత్తాన్ని సంబంధిత హజ్ కమిటీలకు చెల్లించాలని, రెండు విడతల్లో చెల్లింపులు చేయవచ్చుని తెలిపింది. హజ్ యాత్రకు అసరమైన పత్రాలు అందజేసేందుకు ఈ నెల 25వ తేదీ వరకు గడువు ఇచ్చారు. రెండో విడతలో ఎంపికైన 3,676 మందిలో అత్యధికంగా మహారాష్ట్ర నుంచి 1,092 మంది హజ్‌కు వెళ్లనున్నారు. అయితే మరిన్ని వివరాలకు భారత హజ్ కమిటీ సిఇఒ (ఆపరేషన్స్) మహ్మద్ నియాజ్ అహ్మద్‌ను 96504 26727 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపింది.

రైల్వే స్టేషన్‌లో కూలిన పైకప్పు

- శిథిలాల్లో 23 మంది నిర్మాణ కార్మికులు

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో దారుణం చోటుచేసుకుంది. కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న శ్లాబు శనివారం మధ్యాహ్నం కుప్పకూలింది. ఈ ఘటనలో అక్కడ పనిచేస్తున్న కార్మికుల్లో 23 మంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. శిథిలాల కింద చిక్కుకున్నవారిని కాపాడేందుకు పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనుల్లో భాగంగా పలు నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఓ భవనంలో నిర్మాణ పనులు సాగుతుండగానే.. శనివారం మధ్యాహ్నం రెండో అంతస్తులో శ్లాబు (పైకప్పు) ఒక్కసారిగా కూలిపోయింది. భారీ శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. శిథిలాల కింద చిక్కుకున్నవారిలో ఆరుగురు కార్మికులను సహాయక సిబ్బంది వెలికితీశారు. తీవ్ర గాయాలవ్వడంతో వీరిని ఆసుపత్రికి తరలించారు. మిగిలినవారిని వెలికి తీసేందుకు పెద్ద ఎత్తున సహాయక ఆపరేషన్ చేపట్టారు. అయితే ఈ ప్రమాదానికి దారితీసిన కారణాలను అధికారులు వెల్లడించలేదు.

క్రైస్తవులపై 834 దాడులు

- యేటికేడు పెరుగుతున్న దాడులు

న్యూఢిల్లీ : దేశంలో క్రైస్తవ మైనార్టీలకు రక్షణ కరువైంది. యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం (యుసిఎఫ్) విడుదల చేసిన సమాచారం ప్రకారం..2024లో క్రైస్తవులపై 834 దాడులు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. 2023లో ఈ సంఖ్య 734గా ఉన్నది. ఏడాది వ్యవధిలోనే ఈ దాడి ఘటనల సంఖ్య వంద పెరిగి 834గా నమోదైంది. సగటున ప్రతి రోజూ ఇద్దరి కంటే ఎక్కువ మంది క్రైస్తవులు దాడులకు గురవుతున్నారని యుసిఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. 'దాడులు వివిధ రూపాల్లో ఉంటున్నాయి. చర్చిలు, ప్రార్థనా సమావేశాలపై దాడులకు పాల్పడటమే కాకుండా క్రైస్తవ విశ్వాసాలను పాటించే వారిపైనా వేధింపులు, సామాజిక బహిష్కరణ వంటి చర్యలకు పాల్పడుతున్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది' అని యుసిఎఫ్ తెలిపింది.

ఉత్తరప్రదేశ్‌లో అధికం

బిజెపి పాలిత రాష్ట్రమైన యూపీలో ఇలాంటి ఘటనలు ఎక్కువగా నమోదవుతున్నాయి. 2024లో యుపిలోనే 209 ఘటనలు జరిగాయి. ఆ తర్వాతి స్థానంలో ఛత్తీస్‌గఢ్ (165) ఉన్నది. గతేడాది నుంచి బిజెపి ఇక్కడ అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. ఇలాంటి చాలా కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదు కావటం లేదని, మరికొన్ని కేసుల్లో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయటానికే భయపడుతున్నారని, చాలా సందర్భాల్లో, హింసలో బాధితులైనవారి పైనే ఎఫ్ఐఆర్‌లు నమోదవుతున్నాయని, దాడులకు పాల్పడిన దుండగలు మాత్రం స్వేచ్ఛగా తిరుగుతున్నారని యుసిఎఫ్ జాతీయ కన్వీనరల్ ఎసి మైఖేల్ ఆందోళన వ్యక్తం చేశారు.

తిరుపతి ఘటనలో రూ.కోటి పరిహారం ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆ మాత్రం నైతిక విలువలు లేవా? అని ప్రశ్నించారు. సంక్రాంతికి ప్రజలు సంతోషంగా లేరని తెలిపారు. ఏటా ప్రభుత్వాలు ప్రజలకు పండగల సందర్భంగా ఇచ్చే కానుకలు ఈ ఏడాది అందజేయకపోవడం శోచనీయమన్నారు. తల్లికి వందనం, మహిళలకు ఇస్తామన్న నగదు తదితర పథకాలు అమలు కావడం లేదని తెలిపారు. ప్రభుత్వ రంగం రీసెర్చి సంస్థ ఇటీవల నిర్వహించిన సర్వేలో ఉత్పత్తి తగ్గిపోవడానికి ప్రజల కొనుగోలు శక్తి క్షీణించడమే కారణమని నివేదిక విడుదల చేసిందని తెలిపారు.

ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వాలు

రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందని, లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని, లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తున్నాయని ప్రజలను ప్రభుత్వాలు మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని వి.శ్రీనివాసరావు విమర్శించారు. రానున్న ఐదేళ్లలో ప్రజలకు ఏమి చేస్తారో చెప్పకుండా, ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయకుండా విజన్ 2047 పేరుతో ఆర్భాటంగా హామీలు కురిపిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయన్నారు. ప్రధాన మంత్రి విశాఖ వచ్చి 2 లక్షలా 8 వేల కోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యులు ఒకరినొకరు పొగుడుకుంటూ ఉబ్బితబ్బిబై పోతున్నారన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ గురించి మాట్లాడకపోవడం దారుణమని తెలిపారు.

సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలి

సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని తాము డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా మొండిగా వ్యవహరిస్తోందని వి.శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచి ఈ ఏడాది పెంచలేదని ప్రకటించడం దారుణమన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించరాదని, ట్రూ అప్ ఛార్జీల వసూళ్లు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ ఉచితంగా గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయకుండా నగదు కట్టించుకొని, తిరిగి వారి బ్యాంకు ఖాతాలో జమచేస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు. ఇప్పటికీ కొంతమంది లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ల నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాల్గొన్నారు.

'మత్తు'లో మోడీ సర్కార్!

(మొదటి పేజీ తరువాయి)

భారతంలోని పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ముఖ్యమంత్రులు, గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు, సీనియర్ అధికారులు ఇతర ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థల సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. కేవలం డ్రగ్స్ మాత్రమే కాదని, వివిధ రాష్ట్రాల్లో తీవ్రవాద నెట్‌వర్క్‌లను కూడా భగ్నం చేశామన్నారు. జమ్మూ కాశ్మీర్, గుజరాత్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ మాదకద్రవ్యాల రవాణాతో ముడిపడి అనేక టెర్రర్ నెట్‌వర్క్‌లు పనిచేస్తున్నాయన్నారు. జనవరి 11 నుండి 25 వరకు డ్రగ్ డిస్పోజల్ ఫోర్ట్‌నైట్ (మాదకద్రవ్యాల నిర్వీర్య పక్షోత్సవాలు)ను నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.8,600కోట్ల విలువైన లక్ష కిలోల డ్రగ్స్‌ను ఈ పక్షం రోజుల్లో నిర్వీర్యం చేయనున్నారు. 2047కల్లా మాదకద్రవ్యాల రహిత భారతదేశాన్ని రూపొందించడం లక్ష్యమని హోం మంత్రి పేర్కొన్నారు. ఇందుకోసం మూడంచెల వ్యూహాన్ని అమలు చేస్తున్నామన్నారు. సంస్థాగతమైన యంత్రాంగాలను బలోపేతం చేయడం, నార్కొటిక్స్ సంస్థల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం, ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం తీసుకువచ్చే కార్యక్రమాలు చేపట్టడం ఈ వ్యూహంలో భాగంగా వున్నాయన్నారు. రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం, సాంకేతిక నిపుణుల సమిష్టి కృషి ద్వారా ఈ సమస్యలకు ఒక సాంకేతిక పరిష్కారం కనుగొనాలన్నారు.

మదురో ప్రమాణస్వీకారం

కారకాస్ : వెనిజులా అధ్యక్షునిగా నికొలస్ మదురో శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. దేశాధ్యక్షునిగా మదురో బాధ్యతలు స్వీకరించడం ఇది మూడోసారి. ఆయన ఆరు సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో మదురో ప్రసంగిస్తూ 'శాంతి, సౌభాగ్యం, సమానత్వం, నూతన ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలని ఆకాంక్షిస్తున్నాను' అని తెలిపారు. దేశ చట్టాలను గౌరవిస్తానని ఆయన పునరుద్ఘాటించారు. 'నేను చరిత్ర మీద, నా జీవితం మీద ప్రమాణం చేస్తున్నాను. ప్రజలిచ్చిన తీర్పును నిలబెట్టుకుంటాను. వారి సమస్యలు పరిష్కరిస్తాను' అని అన్నారు.

పదవీ స్వీకార ప్రమాణం సందర్భంగా జాతీయ పతాకంతో మదురో

వామపక్ష దిగ్గజ నేత హ్యూగో ఛావెజ్ 2013లో మరణించడంతో మదురో వెనిజులా పగ్గాలు స్వీకరించారు. మదురోను దేశ ప్రజలు ఎన్నుకుంటున్నప్పటికీ ఆయనను వెనిజులా అధ్యక్షునిగా గుర్తించేందుకు అమెరికా, దాని మిత్ర దేశాలు నిరాకరిస్తున్నాయి. ఇటీవల కన్నుమూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ వంటివారు వెనిజులా ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరిగాయని సర్టిఫికెట్ ఇచ్చిన తరువాత కూడా అమెరికా పాత పాటే పాడుతోంది. ఎన్నికల్లో రిగ్గింగ్, అక్రమాలు చోటు చేసుకున్నాయని నానా యాగీ చేస్తోంది. ఓడిపోయిన ప్రతిపక్ష అభ్యర్థి గొంజాలెజ్‌ను అధ్యక్షునిగా గుర్తిస్తామని చెబుతోంది. ఇంతకుముందు కూడా అది ఇటువంటి కుటిల ఎత్తుగడలే వేసి అభాసుపాలైంది. 2018 ఎన్నికల్లో మదురో విజయం సాధించినా ఆయన ప్రత్యర్థి, ప్రతిపక్ష నాయకుడు జువాన్ గెయిడోను పశ్చిమ దేశాలు అధ్యక్షునిగా గుర్తించాయి. మదురో ప్రభుత్వంపై కత్తిగట్టాయి. అనేక ఆంక్షలు విధించాయి. గత జూలైలో జరిగిన ఎన్నికల్లో మదురోను ఓడిస్తామని ప్రతిపక్షాలు బీరాలు పలికాయి. అయితే 51 శాతం ఓట్లతో మదురో విజయకేతనం ఎగరేశారు. ప్రతిపక్ష నేత గొంజాలెజ్‌పై అరెస్ట్ వారంట్ జారీ చేయడంతో ఆయన స్పెయిన్‌కు పారిపోయారు. గొంజాలెజ్ ఈ వారం ప్రారంభంలో అమెరికాలో పర్యటించి అధ్యక్షులు జో బైడెన్‌తో సమావేశమయ్యారు. మదురో అరెస్టు సమాచారం అందిస్తే ఇస్తానన్న రివార్డు మొత్తాన్ని అమెరికా ప్రభుత్వం 15 మిలియన్ డాలర్ల నుండి 25 మిలియన్ డాలర్లకు పెంచింది. అంతేకాక మదురోకు మద్దతు ఇస్తున్న వ్యక్తులపై అమెరికా ఆర్థిక శాఖ ఆంక్షలు విధించింది. ఆంక్షలు ఎదుర్కొంటున్న వాటిలో ప్రభుత్వ రంగ చమురు కంపెనీ పెట్రోలియస్ డీ వెనెజులియా చైర్మన్ హెక్టర్ ఆండ్రస్ ఓబ్రెగాన్ ఉన్నారు.

సియోల్‌లో నిరసనల హోరు

- యూన్ అరెస్టుకు రంగం సిద్ధం

సియోల్ : దేశంలో సైనిక పాలన విధించారన్న ఆరోపణలపై అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను అరెస్టు చేసేందుకు దర్యాప్తు అధికారులు మరోసారి సిద్ధమవుతున్నారు. కాగా మరోవైపు యూన్‌కు అనుకూలంగా, ప్రతికూలంగా దేశ రాజధానిలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. శనివారం మధ్యాహ్నం వేలాదిమంది కొరియన్లు గడ్డ కట్టించే చలిని కూడా లెక్క చేయకుండా సియోల్ సెంటర్‌లోని ప్రధాన రహదారులపైకి వచ్చి ప్రదర్శన నిర్వహించారు. ఆయనను తక్షణమే అరెస్టు చేయాలని ముక్త కంఠంతో నినదించారు. అధ్యక్షుడిని జవాబుదారీ చేయడానికి ఎంతగా చర్యలు తీసుకుంటున్నా ఆయన వాటిని ఎగ్గొడుతున్నారని ఆందోళనకారులు విమర్శించారు. పోలీసులు, అవినీతి నిరోధక శాఖ అధికారులు నిర్ణయాత్మకంగా వ్యవహరించడంలో ఘోరంగా విఫలమయ్యారని నిరసనకారుడు, విద్యార్థి కిమ్ విమర్శించారు. అధ్యక్షుడు పదవి నుండి వైదొలగేవరకు ఆందోళన కొనసాగించడం, తమ వాణిని వినిపించడం చాలా కీలకమని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, మరోవైపు అధ్యక్షుడి అభిశంసనను చెల్లనిదిగా ప్రకటించాలని కోరుతూ శనివారం తెల్లవారు జామున యూన్ మద్దతుదారులు ఆయన నివాసం వెలుపల ప్రదర్శన నిర్వహించారు. దేశంలో సైనిక పాలన విధించడానికి చెల్లుబాటయ్యే కారణాలు వున్నాయని యూన్ మద్దతుదారుడు ఒకరు వ్యాఖ్యానించారు.

బెయిలు కోసం లాహోర్ హైకోర్టుకు ఇమ్రాన్

ఇస్లామాబాద్: పాకిస్తాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ (పిటిఐ) వ్యవస్థాపకుడు, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ బెయిలు కోసం శనివారం లాహోర్ హైకోర్టునాశ్రయించారు. మే9 నాటి హింసకు సంబంధించి తనపై అనేక కేసులు పెట్టి గత రెండేళ్లుగా జైలులోనే నిర్బంధించారని, ఇది రాజకీయ కక్ష సాధింపు తప మరొకటి కాదని ఆయన తన బెయిలు దరఖాస్తులో పేర్కొన్నారు. ఆ రోజు (మే9) హింసతో తనకెలాంటి సంబంధమూ లేదని ఇమ్రాన్ స్పష్టం చేశారు. తప్పుడు కేసులు బనాయించి అన్యాయంగా తనను జైలులో పెట్టారని, తనకు అరెస్టు అనంతర బెయిలు మంజూరు చేయాలని ఇమ్రాన్ కోరారు. ఆయన బెయిలు పిటిషన్‌ను యాంటీ టెర్రరిజం కోర్టు (ఎటిసి) తిరస్కరించడంతో ఇమ్రాన్ లాహోర్ హైకోర్టునాశ్రయించారు. ఇమ్రమాన్ ఖాన్‌ను విడుదల జేయాలని కోరుతూ ఇటీవల పాకిస్తాన్‌లో ప్రదర్శనలు వెల్లువెత్తాయి. సైన్యం , ప్రభుత్వం కూడబలుక్కుని ఇమ్రాన్ ఖాన్‌ను వేధిస్తున్నాయని పిటిఐ మద్దతుదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను దేశం వీడి వెళ్లిపోతానంటే అవకాశమిస్తామని సైన్యం ఆఫర్ ఇవ్వగా, దానిని తిరస్కరించానని ఇమ్రాన్‌ఖాన్ ఇటీవల జైలు నుంచి ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

మయన్మార్ సైనిక దాడుల్లో 40 మంది మృతి

నెపిడా : మయన్మార్ సైనిక ప్రభుత్వం పశ్చిమ రాఖినె రాష్ట్రంలోని గ్రామంలో ఈ వారంలో జరిపిన వైమానిక దాడుల్లో 40 మంది పైగా మరణించారని ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. మయన్మార్‌లో దాదాపు నాలుగేళ్ళుగా అంతర్యుద్ధం కొనసాగుతోంది. రాఖినె ప్రాంత స్వయం ప్రతిపత్తి కోసం అక్కడి మిలీషియా అరకన్ ఆర్మీ, ప్రభుత్వంతో పోరాడుతోంది. కియూక్ ని మావ్ గ్రామంపై బుధవారం మధ్యాహ్నం జుంటా జరిపిన దాడిలో 500కి పైగా ఇళ్ళు ధ్వంసమయ్యాయని, 40 మంది పైగా మృతి చెందారని ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ఐక్యరాజ్య సమితి కూడా శుక్రవారం ఒక ప్రకటన జారీ చేసింది. కాగా పౌరులపై తామెలాంటి దాడులకు దిగలేదని జుంటా పేర్కొంది. తీవ్రవాదులతోనే తమ పోరాటమని వ్యాఖ్యానించింది.

ఇదిలావుండగా, ఈ దాడిలో మరణించిన 26మంది ముస్లింల పేర్లను అరకన్ ఆర్మీ వెల్లడించింది. మరో 12 మంది గాయపడ్డారని తెలిపింది. అంతర్జాతీయ మానవతా చట్ట నిబంధనలకు అందరూ కట్టుబడి వుండాలని ఐక్యరాజ్య సమితి అన్ని పక్షాలకు పిలుపిచ్చింది.

మీకోసం

గారెలు వండేటప్పుడు నూనె పేలకుండా ఉండాలంటే కాగిన నూనెలో ఒక చెంచా నెయ్యి వేయాలి.

జీవన సౌరభం

ఓటమి నేర్పిన పాఠాలు గుర్తుపెట్టుకుని గెలవడం నేర్చుకోవాలి.

గాలిపటం

రామాపురంలో రామ్‌, లక్ష్మణ్‌ అనే ఇద్దరు మిత్రులు ఉన్నారు. బడికి సంక్రాంతి సెలవులు ఇచ్చారు. ఇంటికి వెళ్లేటప్పుడు రఘురంజన్‌ మాస్టారు సెలవుల్లో శ్రద్ధగా చదువుకోవాలని, ఎత్తైన ప్రదేశాలు, ఇళ్ళపై గాలి పటాలు ఎగురవేయకూడదని, మైదాన ప్రాంతాల్లో మాత్రమే ఎగురవేయాలని జాగ్రత్తలు చెప్పారు. పిల్లలందరూ సంతోషంతో ఇంటికి వెళ్లారు.

సెలవుల్లో పిల్లలు గాలిపటాలు తయారు చేస్తూ ఎగరేస్తున్నారు. లక్ష్మణ్‌ మేడ మీద గాలిపటం ఎగురవేస్తున్నాడు. అప్పుడు రామ్‌కి మాస్టారు చెప్పింది గుర్తొచ్చింది. లక్ష్మణ్‌కి ప్రమాదం వస్తుందని గ్రహించి 'అరే లక్ష్మణ్‌, మేడపై గాలిపటం ఎగరవేయొద్దు. అలా చేస్తే గాయపడతాము' అని మాస్టారు చెప్పారు కదా! వెంటనే పైనుండి దిగు' అని జాగ్రత్త చెప్పాడు. రామ్‌ మాటలు లక్ష్మణ్‌ పట్టించుకోలేదు. 'గాలిపటం ఇక్కడి నుండి ఎగరేస్తేనే బాగా పైకి ఎగురుతుంది. నీకు తెలియదు. ఒకసారి పైకి వచ్చి నువ్వే చూడు' అంటూ రామ్‌నే పైకి రమ్మన్నాడు.

'నేను రాను. మా ఇంటి దగ్గర మైదానంలో గాలి పటం ఎగరవేసుకుంటాను' అని రామ్‌ ఇంటికి వెళ్లిపోయాడు. లక్ష్మణ్‌ గాలి పటం ఎగరవేస్తూ మెల్లమెల్లగా వెనక్కి నడుస్తూ మేడ పైనుంచి జారి పడ్డాడు. పెద్ద ప్రమాదం జరగకపోయినా ఆస్పత్రిలో చేరాల్సివచ్చింది. కొన్ని రోజుల తర్వాత కోలుకున్నాడు. అప్పుడు రామ్‌ 'చూసావా లక్ష్మణ్‌ నేనెంత చెప్పినా నువ్వు వినలేదు. మాస్టారు చెప్పినట్లు వినుంటే నువ్వు ఆసుపత్రిలో ఉండేవాడివి కాదు కదా!' అన్నాడు. ఆ మాటలను అంగీకరిస్తూ లక్ష్మణ్‌, 'నిజమేరా, మాస్టార్లు మన మేలు కోసమే చెబుతారు. ఇంకెప్పుడూ నేను పెద్దల మాటలు పెడచెవిన పెట్టను' అన్నాడు.

– బి.విశ్వ తేజ,
6వ తరగతి,
జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల,
అనంత సాగర్‌, సిద్దిపేట జిల్లా.

పండగ ప్రశ్నావళి

పిల్లలూ, కింద కొన్ని ప్రశ్నలు ఉన్నాయి. వాటికి తెలుగులో సమాధానాలు రాయండి చూద్దాం.

సంక్రాంతి వచ్చే నెల -----
సంక్రాంతి ఎన్ని రోజుల పండగ ----
సంక్రాంతి ముందు రోజు ---
సంక్రాంతి తరువాత రోజు ---
కనుమ రోజు వేటిని అలంకరిస్తారు -----

నేను గీసిన బొమ్మ

– పి.సృజన,
8వ తరగతి,
జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల,
రాంపూర్‌, నిజాం పేట,
మెదక్‌ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్‌ ఐడీ: chinnaarips@gmail.com

మరో జలుబు వైరస్‌ 'హెచ్‌ఎంపివి'

ఆందోళన వద్దు.. అప్రమత్తత చాలు!

వాతావరణంలో అనేక రకాలైన సూక్ష్మ క్రిముల మధ్య మనం జీవిస్తున్నాం. ఈ బ్యాక్టీరియా, వైరస్‌, ఫంగై, పారసైట్‌ క్రిముల్లో కొన్ని మాత్రమే మనకు జబ్బులు కలుగజేస్తుంటాయి. ఫ్లూ, జలుబు తరహా అస్వస్థతని కలుగజేసే వైరస్‌లు అనేకం ఉన్నాయి. చాలా సందర్భాల్లో వివిధ రకాల ఇన్ఫెక్షన్లు ఏ విధమైన లక్షణాలు చూపకుండానే మన శరీరం అదుపు చేస్తుంది. దాదాపు అన్ని సాంక్రమిక వ్యాధులు, ఇన్ఫెక్షన్స్‌, వివిధ అనారోగ్యాలు, దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉన్నవారిలోనూ, వృద్ధుల్లోనూ, ఇంకా కొన్నయితే పిల్లల్లోనూ తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తాయి. జలుబు లేదా ఫ్లూ కూడా దీనికి మినహాయింపు కాదు. మిగతా అన్ని ఫ్లూలకు తీసుకునే జాగ్రత్తలనే 'హ్యూమన్‌ మెటాన్యూమో' వైరస్‌ విషయంలో కూడా తీసుకోవాలి.

రోగనిరోధక శక్తిలేనివారిపై తీవ్ర ప్రభావం

'హ్యూమన్‌ మెటాన్యూమోవైరస్‌ (హెచ్‌ఎంపివి)ను 2001లో నెదర్లాండ్స్‌లో గుర్తించారు. ప్రస్తుతం ఇది చైనాలో వ్యాపిస్తోందని చర్చ జరుగుతోంది. ఇది కొత్తగా గుర్తించిన వైరసైనా వేర్వేరు జబ్బులు అధ్యయనం కోసం భద్రపర్చిన 50 ఏళ్లనాటి రక్త నమూనాల్లో దీనికి సంబంధించిన యాంటీ బాడీస్‌ ఆనవాళ్లను గుర్తించారు. తర్వాత కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఈ వైరస్‌ ఇన్ఫెక్షన్లను గుర్తిస్తూనే ఉన్నారు. టర్కీ కోళ్లల్లో ఇన్‌ఫెక్షన్‌ కలగజేసే ఎవిఎన్‌ మెటాన్యూమోవైరస్‌ (ఎఎంపివి)తో దగ్గరి పరిణామ సంబంధాన్ని కలిగివుంది. హెచ్‌ఎంపివి అనారోగ్యం మాత్రం రెస్పిరేటరీ సిన్సిషియల్‌ వైరస్‌ (ఆర్‌ఎస్‌వి) ఫ్లూని పోలివుంటుంది.

హెచ్‌ఎంపివి తీవ్ర ప్రభావం

హెచ్‌ఎంపివి ప్రపంచవ్యాప్తంగా అన్ని వయసుల వారికి సోకుతుంది. చిన్నపిల్లలు, వద్ధులు, రోగనిరోధక శక్తి లేని వ్యక్తుల్లో మాత్రం తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. హెచ్‌ఎంపివి ఇన్ఫెక్షన్లు ప్రపంచవ్యాప్తంగా ప్రబలంగా ఉన్నాయి. ఇవి శ్వాసకోశ వ్యాధులకు గణనీయంగా దోహదం చేస్తాయి. పిల్లలు ఐదు సంవత్సరాల వయస్సులోపు హెచ్‌ఎంపివి బారిన పడ్డారని అధ్యయనాలు అంచనా వేస్తున్నాయి.

వైరస్‌లతో అతివ్యాప్తి

హెచ్‌ఎంపివి ఇన్ఫెక్షన్‌ క్లినికల్‌ ప్రెజెంటేషన్‌ తరచుగా ఇతర శ్వాసకోశ వైరస్‌లతో అతివ్యాప్తి చెందుతుంది. రోగ నిర్ధారణ కేవలం లక్షణాల ఆధారంగా మాత్రమే సవాల్‌గా మారుతుంది. పాలిమరేస్‌ చైన్‌ రియాక్షన్‌ (పిసిఆర్‌), సెరోలాజికల్‌ అస్సేస్‌ వంటి ప్రయోగశాల పరీక్షలు హెచ్‌ఎంపివి ఇన్ఫెక్షన్‌ను నిర్ధారించడానికి చాలా ముఖ్యమైనవి. ఈ పరీక్షలు హెచ్‌ఎంపివి, 'ఇన్ఫ్లుయెంజా, ఆర్‌ఎస్‌వి, రైనోవైరస్‌ల వంటి ఇతర సాధారణ శ్వాసకోశ వైరస్‌ల నుండి వేరు చేయడానికి సహాయపడతాయి. తగిన నిర్వహణ, సంక్రమణ నియంత్రణ చర్యలను అనుమతిస్తుంది.

ప్రస్తుతం హెచ్‌ఎంపివికి నిర్దిష్ట యాంటీవైరల్‌ చికిత్సలు లేదా టీకాలు అందుబాటులో లేవు. నిర్వహణ ప్రధానంగా హైడ్రేషన్‌, జ్వరం నియంత్రణ, అవసరమైతే ఆక్సిజన్‌ థెరపీతో సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభావవంతమైన యాంటీవైరల్‌ చికిత్సలు, టీకాలను అభివృద్ధి చేయడానికి పరిశోధనలు కొనసాగుతున్నాయి. అనేక ఆశాజనక వ్యాక్సిన్లు పరిశోధనల్లో ఉన్నాయి. లైవ్‌ అటెన్యూయేటెడ్‌ వైరస్‌లు, సబ్యూనిట్‌ టీకాలు, ఎంఆర్‌ఎన్‌ఎ టెక్నాలజీ వంటి వివిధ వ్యూహాలను ఉపయోగిస్తున్నారు.

ఇవీ, లక్షణాలు

- దగ్గు, ముక్కు కారటం, గొంతు నొప్పి, జ్వరం
- తేలికపాటి నుంచి మితమైన శ్వాసకోశ లక్షణాలు
- చిన్నపిల్లలు, వృద్ధులపై ప్రభావం
- డయాబెటీస్‌, ఆస్మా, హెచ్‌ఐవీ, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి ఇబ్బందులు
- రోగనిరోధక వ్యవస్థ తగిన స్థాయిలో పనిచేయని వారు
- ముక్కు, గొంతుకే పరిమితం కాకుండా కిందికి ఊపిరితిత్తుల్లోకి వ్యాప్తి
- ఇలాంటి వారికి బ్రోంకియోలైటిస్‌, న్యుమోనియా, శ్వాసకోశ వైఫల్యం వంటి తీవ్రమైన సమస్యలు
- ఫ్లూ సిండ్రోమ్‌లలో హెచ్‌ఎంపివి ప్రాబల్యం సీజన్‌, భౌగోళిక స్థానం, అధ్యయనం చేయబడిన జనాభాను బట్టి మారుతుంది. ఆసుపత్రిలో చేరిన పిల్లల్లో 5 నుంచి 10 శాతం శ్వాసకోశ వ్యాధులకు ప్రారంభంలో ఇన్‌ఫ్లుయెంజాగా నిర్ధారణైన కేసుల్లో గణనీయమైన నిష్పత్తికి హెచ్‌ఎంపివి కారణమవుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

శ్వాసకోశ వైరస్‌

హెచ్‌ఎంపివి ప్రపంచవ్యాప్తంగా ప్రబలంగా ఉన్న శ్వాసకోశ వైరస్‌. ఇది ఒక ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యగా ఉద్భవించింది. ఇటీవల కనుగొనబడినప్పటికీ, సెరోలాజికల్‌ ఆధారాలు ఇది దశాబ్దాలుగా మానవుల్లో వ్యాపిస్తోంది. ఈ వైరస్‌ తేలికపాటి జలుబు నుండి తీవ్రమైన న్యుమోనియా వరకు ప్రపంచవ్యాప్తంగా విస్తృత శ్రేణి శ్వాసకోశ వ్యాధులకు కారణమవుతోంది. ప్రస్తుతం, నిర్దిష్ట చికిత్సలు లేదా టీకాలు అందుబాటులో లేవు. అయినా పరిశోధనలు కొనసాగుతున్నాయి.

వ్యాక్సిన్‌ అందుబాటులో లేదు

ప్రస్తుతానికి ఈ హ్యూమన్‌ మెటాన్యూమో వైరస్‌కి నిర్దిష్టమైన యాంటీ వైరల్‌ మందులు లేవు. ఇంకా వ్యాక్సిన్‌ కూడా రూపొందించాల్సి ఉంది. కాగా ఈ క్రిమి, వైరస్‌ సోకిన వారికి ఎదురయ్యే ఇతర ఇబ్బందులను సమర్థవంతంగా చికిత్స చేయడం ద్వారా మిగతా అన్ని జలుబుల నుండి బయటపడినట్లుగానే దీని నుంచి కూడా బయటపడొచ్చు. ప్రస్తుతం ఈ వైరస్‌ జనంలోకి చొచ్చుకుపోయి ప్రపంచ పీడగా మారగల జన్యుపరమైన మార్పులేవీ చోటు చేసుకోలేదు. దీని మీద జరుగుతున్న చర్చ అత్యుత్సాహం తప్ప మరోటి కాదు.

– డాక్టర్‌ యనమదల మురళీకృష్ణ, ఎండి,
సాంక్రమిక వ్యాధుల నిపుణులు,
కాకినాడ. సెల్‌ : 9440677734

రంగవల్లి

మన్నవ శారద,
హైద్రాబాద్‌.

మా చిరునామా
మెయిల్‌ ఐడి : jeevana-pageps@gmail.com
వాట్సాప్‌ : 83329 25496

సుమేధ దామోదర,
9వ తరగతి, కాలిఫోర్నియా,
అమెరికా.

21 చుక్కలు 11 వచ్చేవరకు(మధ్య చుక్క)



షమీకి చోటు

14 నెలల తర్వాత రీ ఎంట్రీ ● ఇంగ్లండ్‌తో టి20 సిరీస్‌కు జట్టును ప్రకటించిన బిసిసిఐ

ముంబయి: ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరిగే టి20 సిరీస్‌కు భారత క్రికెట్‌ కంట్రోల్‌బోర్డు (బిసిసిఐ) జట్టును ప్రకటించింది. బిసిసిఐ శనివారం ప్రకటించిన 15మంది ఆటగాళ్ల జాబితాలో టీమిండియా సీనియర్‌ పేసర్‌ మహ్మద్‌ షమీకి చోటు దక్కింది. ఈ సిరీస్‌కు కెప్టెన్‌గా సూర్యకుమార్‌ యాదవ్‌, వైస్‌ కెప్టెన్‌గా అక్షర్‌ పటేల్‌ ఎంపికయ్యారు. ఇంగ్లండ్‌తో ఈనెల 22న ఐదు టి20ల సిరీస్‌ జరుగనుంది. బిసిసిఐ ప్రకటించిన జట్టులో పేసర్‌ షమీ 14 నెలల తర్వాత మళ్లీ జాతీయ జట్టులోకి చేరాడు. నవంబర్‌లో మధ్యప్రదేశ్‌తో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో బెంగాల్‌ తరఫున బరిలోకి దిగాడు. దాదాపు 43 ఓవర్లు బౌలింగ్‌ చేశాడు. సయ్యద్‌ ముష్తాక్‌ అలీ ట్రోఫీలో షమీ తొమ్మిది టీ20 మ్యాచ్‌లు ఆడాడు. క్వార్టర్‌ ఫైనల్‌లో బరోడాపై రెండు వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం జరుగుతున్న విజయ్‌ హజారే ట్రోఫీలో మూడు మ్యాచులు ఆడి.. ఐదు వికెట్లు తీసుకున్నాడు. దేశవాళీ క్రికెట్‌ ఆడుతున్న షమీని ఆస్ట్రేలియా పర్యటనకు తొలుత ఎంపిక చేస్తారని భావించినా చోటు దక్కలేదు. తాజాగా సెలెక్టర్లు వైద్య బృందంతో చర్చించి తిరిగి జాతీయ జట్టులోకి తీసుకున్నారు. మహ్మద్‌ షమీ చీలమండ గాయం కారణంగా నవంబర్‌ 2023 నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమయ్యాడు. టి20 ప్రపంచకప్‌ తర్వాత ప్రపంచకప్‌ షమీ.. గాయంతో జట్టుకు దూరంగా ఉంటున్నాడు. 23 టి20ల్లో 24 వికెట్లు పడగొట్టాడు.

వైడ్‌ బంతుల నిబంధనల్లో మార్పులు: ఐసిసి

క్రికెట్‌లో వైడ్‌ నిబంధనల్లో మార్పులకు అంతర్జాతీయ క్రికెట్‌ కమిటీ(ఐసిసి) శ్రీకారం చుట్టనుంది. బౌలర్లకూ అనుకూలంగా వైడ్‌ నిబంధనల్లో మార్పులు చేయాలని ఐసిసి భావిస్తోందని మాజీ క్రికెటర్‌, ఐసిసి క్రికెట్‌ కమిటీ సభ్యుడు షాన్‌ పొలాక్‌ వెల్లడించాడు. ప్రస్తుతం ఉన్న రూల్స్‌ వల్ల బౌలర్లకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వ్యాఖ్యానించాడు. వన్డేలు, టీ20ల్లో బౌలర్ల ఏకాగ్రతను దెబ్బకొట్టేలా బ్యాటర్లు క్రీజ్‌లో మూమెంట్స్‌ ఇస్తుంటారు. అలాంటప్పుడు బౌలర్‌ బంతిని స్టంప్స్‌కు కాస్త దూరంగా వేస్తాడు. ఇకనుంచి అలాంటి వాటిపైనా అంపైర్లు దష్టి పెట్టనున్నట్లు పొలాక్‌ తెలిపాడు. "ఐసిసి క్రికెట్‌ కమిటీ సభ్యుడిగా నేను ఇదే అంశంపై పని చేస్తున్నా. బ్యాటర్లతోపాటు బౌలర్లకూ ప్రయోజనం కలిగేలా మారుస్తాం. ఇప్పుడున్నవి చాలా కఠినంగా ఉన్నాయి. ఒకవేళ బ్యాటర్‌ చివరి నిమిషంలో క్రీజ్‌లో నుంచి బయటకు వెళ్తే బౌలర్‌ సరైన ప్రదేశంలో బంతిని విసరలేడు. బౌలింగ్‌ చేసేటప్పుడు రన్నప్‌ నుంచే అతడు ఎక్కడ బంతిని వేయాలని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవేళ బ్యాటర్‌ కదిలినప్పుడు.. బంతి దూరంగా వెళ్లిందనుకుందాం. అప్పుడు ఆ బ్యాటర్‌ ఎక్కడైతే ఉన్నాడో.. అక్కడి నుంచి బంతి దూరాన్ని పరిశీలనలోకి తీసుకోవాలి. అప్పుడే వైడ్‌పై ఓ నిర్ణయానికి రావాలి. నేను చూడాలనుకుంటున్న మార్పు ఇదే. ఇది ప్రస్తుతం చర్చల్లో ఉంది. బౌలర్లకు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని ఈమేరకు ఆలోచన చేశాం" అని పొలాక్‌ వెల్లడించాడు.

జట్టు: సూర్యకుమార్‌(కెప్టెన్‌), సంజు, జురెల్‌(వికెట్‌ కీపర్లు), అభిషేక్‌, తిలక్‌ వర్మ, హార్దిక్‌, రింకు సింగ్‌, నితీశ్‌ రెడ్డి, అక్షర్‌(వైస్‌ కెప్టెన్‌), హర్షిత్‌ రాణా, అర్ష్‌దీప్‌, షమీ, వరుణ్‌ చక్రవర్తి, బిష్ణోయ్‌, సుందర్‌.

బాలకృష్ణ ఇమేజ్‌కి తగ్గట్టుగా ...

బాలకృష్ణ ఈ సంక్రాంతికి 'డాకు మహారాజ్‌' చిత్రంతో అలరించనున్నారు. బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్‌ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌, ఫార్చ్యూన్‌ ఫోర్‌ సినిమాస్‌ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్‌ తో నిర్మించారు. తమన్‌ సంగీతం అందించిన ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్‌, శ్రద్ధా శ్రీనాథ్‌ కథానాయికలు. బాబీ డియోల్‌, ఊర్వశి రౌతేలా, చాందిని చౌదరి కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మీడియాతో ముచ్చటించిన దర్శకుడు బాబీ కొల్లి, సినిమాకి సంబంధించిన పలు విషయాలను పంచుకున్నారు. 'బాలకృష్ణ ఇమేజ్‌ని, ప్రేక్షకుల్లో ఆయన సినిమాపై ఉండే అంచనాలను దృష్టిలో ఉంచుకొని ఈ సినిమా చేశాం. బాలకృష్ణ గారి గత చిత్రాలకు భిన్నంగా కొత్తగా చూపించడానికి ప్రయత్నించాం. 'నరసింహానాయుడు', 'సమరసింహారెడ్డి' తర్వాత 'సింహా' ఎలా అయితే గుర్తుండే సినిమా అయిందో.. ఈ సినిమా కూడా అలాంటి పేరు తెచ్చుకుంటుందనే నమ్మకం ఉంది. ఈ చిత్ర విజువల్స్‌ అద్భుతంగా వచ్చాయి. రాజస్థాన్‌ ఎడారిలో షూటింగ్‌ చేశాం. చిరంజీవి గారు, బాలకృష్ణ నిర్మాతలకు అసలు నష్టం రానివ్వకూడదనే ఉద్దేశంతో పని చేస్తూ ఉంటారు. సినిమా కోసం ఎంతయినా కష్టపడతారు. ఈ సినిమాలో ప్రగ్యా జైస్వాల్‌, శ్రద్ధా శ్రీనాథ్‌ మంచి ప్రాధాన్యమున్న పాత్రలు పోషించారు. బాబీ డియోల్‌ గారి పాత్ర కొత్తగా ఉంటుంది' అని తెలిపారు.

1940 బ్యాక్‌ డ్రాప్‌లో ...

ప్రభాస్‌ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ' చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. పాన్‌ ఇండియా లెవల్లో ఈ సినిమాపై భారీ అంచనాలే ఉన్నాయి. సీతారామం వంటి బ్లాక్‌ బస్టర్‌ హిట్‌ తర్వాత హను రాఘవపూడి టేకప్‌ చేస్తున్న ప్రాజెక్ట్‌ ఇది. తాజాగా ఈ సినిమా గురించి రచయిత కృష్ణకాంత్‌ కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 'కథ, కథనాల పరంగా ఈ సినిమా హాలీవుడ్‌ రేంజ్‌ చిత్రం. అందులో ఎలాంటి సందేహం లేదు. ఊహించని విధంగా సినిమా ఉంటుంది. ఈ కథ పూర్తిగా 1940 బ్యాక్‌ డ్రాప్‌లో కొనసాగుతుంది. హను మార్క్‌ లవ్‌ స్టోరీతో పాటు, డ్రామా, భారీ యాక్షన్‌ సన్నివేశాలూ ఉంటాయి. ఇదంతా దేశ భక్తి అంశాలతో మిళితమై ఉంటుంది' అన్నారు.

14న టైటిల్‌ ప్రకటన



శర్వానంద్‌ ప్రస్తుతం 'సామజవరగమన' ఫేం రామ్‌ అబ్బరాజు దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. సాక్షి వైద్య, సంయుక్త మీనన్‌ హీరోయిన్లుగా నటిస్తున్నారు. 'శర్వా 37' వర్కింగ్‌ టైటిల్‌తో తయారవుతున్న ఈ చిత్ర షూటింగ్‌ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రానికి విశాల్‌ చంద్రశేఖర్‌ సంగీతం అందిస్తున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిల్‌ సుంకర నిర్మాత. ఈ చిత్రం టైటిల్‌, ఫస్ట్‌లుక్‌ పోస్టర్‌ను జనవరి 14న రిలీజ్‌ చేయబోతున్నట్లు చిత్ర యూనిట్‌ తెలిపింది.

సిరీస్‌పై అమ్మాయిలు గురి

- **నేడు ఐర్లాండ్‌తో రెండో వన్డే**
- **ఉదయం 11.00గం॥ల నుంచి**

రాజ్‌కోట్‌: ఐర్లాండ్‌ మహిళలలో జరిగిన తొలి వన్డేలో ఘన విజయం సాధించిన టీమిండియా.. ఇక సిరీస్‌పై గురిపెట్టింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి వన్డేలో నెగ్గి 1–0 ఆధిక్యతలో ఉన్న మంధాన సేన.. ఈ వన్డేలోనూ గెలిస్తే మరో మ్యాచ్‌ మిగిలి ఉండగానే సిరీస్‌ను చేజిక్కించుకోనుంది. శుక్రవారం జరిగిన వన్డేలో ఓపెనర్‌ ప్రతిక రావల్‌(89), తేజల్‌(53) అర్ధసెంచరీలతో రాణించడంతో టీమిండియా ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. రెగ్యులర్‌ కెప్టెన్‌ హర్మన్‌ప్రీత్‌ కౌర్‌ గైర్హాజరీలో ఐర్లాండ్‌తో వన్డే సిరీస్‌కు స్మృతి మంధాన నాయకత్వ పగ్గాలు అందుకుంది.

జట్లు(అంచనా)...

ఇండియా: మంధాన(కెప్టెన్‌), రావల్‌, హర్లీన్‌, రోడ్రిగ్స్‌, తేజల్‌, రీచా ఘోష్‌(వికెట్‌ కీపర్‌), దీప్తి శర్మ, సాయల్‌, సైమా ఠాకూర్‌, ప్రియా మిశ్రా, టిటాస్‌ సద్ధు

ఐర్లాండ్‌: ఫోర్బ్స్‌, లెవీస్‌(కెప్టెన్‌), రేమండ్‌, ప్రెడెంగెస్ట్‌, డెలానీ, పాల్‌, రీలె(వికెట్‌ కీపర్‌), అరైనా కెల్లీ, డెంసే, ఫ్రెయా సర్గెట్‌, అమీ మగ్యూర్‌.

సెమీస్‌లో ఓడిన సాత్విక్‌-చిరాగ్‌

మలేషియా ఓపెన్‌

కౌలాలంపూర్‌: మలేషియా ఓపెన్‌ బ్యాడ్మింటన్‌ టోర్నీలో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. పురుషుల డబుల్స్‌లో సెమీస్‌కు చేరిన సాత్విక్‌–చిరాగ్‌ జంట వరుససెట్లలో కొరియా షట్లర్ల చేతిలో ఓటమిపాలయ్యారు. ఏకపక్షంగా ముగిసిన ఈ మ్యాచ్‌లో సాత్విక్‌–చిరాగ్‌ 10–21, 15–21తో పరాజయాన్ని చవిచూశారు. ఇక పురుషుల సింగిల్స్‌ సెమీఫైనల్లోకి చైనా షట్లర్లు షీ–యు–క్యూ, ఎస్‌.ఎఫ్‌. లీతోపాటు నర్రోకా(జపాన్‌), ఆంటోన్సెన్‌(డెన్మార్క్‌) ప్రవేశించారు. ఇక మహిళల సింగిల్స్‌ ఫైనల్లోకి ఎస్‌.ఎఫ్‌ అన్‌(కొరియా), జంగ్‌(చైనా) ప్రవేశించారు. సెమీస్‌లో జంగ్‌ 10–21, 12–21తో ఛో–కీవాంగ్‌(థాయ్‌లాండ్‌), రెండో సెమీస్‌లో సన్‌–అన్‌ 21–14, 21–18తో ఇంటనాన్‌ (థాయ్‌లాండ్‌)ను ఓడించారు.

మూడో వన్డేలో లంక గెలుపు

సిరీస్‌ 2–1తో న్యూజిలాండ్‌ కైవసం

ఆక్లాండ్‌: మూడో వన్డేలో శ్రీలంకకు ఊరట లభించింది. తొలి రెండు వన్డేల్లో ఓడి సిరీస్‌ను ఇప్పటికే కోల్పోయిన లంక జట్టు.. మూడో వన్డేలో ఆతిథ్య జట్టుపై ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 290పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. ఛేదనలో న్యూజిలాండ్‌ జట్టు 29.4ఓవర్లలో 150పరుగులకే కుప్పకూలింది. లంక జట్టులో నిస్సంక(66), కుశాల్‌ మెండీస్‌(54), లియనాగే(53) అర్ధసెంచరీలతో రాణించారు. న్యూజిలాండ్‌ బౌలర్లు హెన్రీకి నాలుగు, సాంట్నర్‌కు రెండు, బ్రాస్‌వెల్‌కు ఒక వికెట్‌ దక్కాయి. అనంతరం లంక బౌలర్లు ఫెర్నాండో(3/26), ఈషన్‌ మలింగ(3/25), తీక్షణ(3/35) దెబ్బకు కివీస్‌ జట్టు 150పరుగులకు ఆలౌటైంది. న్యూజిలాండ్‌ జట్టులో చాప్మన్‌(81)టాప్‌ స్కోరర్‌. ప్లేయర్‌ ఆఫ్‌ ది మ్యాచ్‌ ఫెర్నాండోకు, సిరీస్‌ హెన్రీకి దక్కాయి. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను ఆతిథ్య న్యూజిలాండ్‌ జట్టు 2–1తో చేజిక్కించుకొని ట్రోఫీని కైవసం చేసుకుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68